


# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు



**పారిశుద్ధ్య సమస్యలు పరిష్కరిస్తా: లోకేష్**

6





# కళ్యాణం.. కమనీయం!

- కన్నుల పండువగా సాగిన వైకుంఠవాసుడి కళ్యాణం
- పట్టువస్త్రాలు సమర్పించిన సీఎం చంద్రబాబు దంపతులు
- స్వామి కళ్యాణాన్ని చూసి తరించిన వేలాది భక్తులు
- తితిదే ఏర్పాట్లకు మురిసిన అశేష భక్తజనం

2

రాజధాని అమరావతిలోని వెంకటపాలెంలో శ్రీ వేంకటేశ్వర కళ్యాణ మహోత్సవం వైభవోపేతంగా సాగింది. వైకుంఠవాసుడి కళ్యాణం కోసం నవ్యనగరి అమరావతి ఆధ్యాత్మిక సొబగులద్దుకుంది. వేలాదిగా తరలివచ్చిన భక్తులతో ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. కళ్యాణోత్సవం సందర్భంగా శనివారం సాయంత్రం శ్రీవారి కళ్యాణ వేదిక వద్దకు చేరుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు పుణ్యదంపతులు శ్రీదేవి భూదేవి సమేత వేంకటేశ్వర స్వామికి పట్టువస్త్రాలు సమర్పించారు.

## శ్రీనివాసుడి కరుణతో స్వర్ణాంధ్ర సాధిద్దాం



రాజధాని అమరావతిలోని వెంకటపాలెం శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో తిరుమల తిరుపతి దేవస్థానం నిర్వహించిన శ్రీనివాస కళ్యాణోత్సవంలో పాల్గొనడం ఎంతో సంతోషాన్ని, సంతృప్తినిచ్చింది. అత్యంత వైభవంగా, కన్నుల పండువగా జరిగిన శ్రీవారి కళ్యాణంతో రాజధాని ప్రాంతంలో ఆధ్యాత్మిక శోభ వెల్లివిరిసింది. ఆ ఏడుకొండలవాడి దయతో అమరావతి... ప్రజలు గర్వించే రాజధానిగా ఆవిష్కృతం కావాలని కోరుకుంటున్నాను. ప్రజలకు మంచి జరిగేలా.... స్వర్ణాంధ్ర లక్ష్య సాధనకు మేంచేస్తున్న కృషి ఫలించేలా శ్రీనివాసుడు కరుణించాలని ప్రార్థించాను.

-ఎక్స్ పోస్టులో
సీఎం చంద్రబాబు నాయుడు







# స్వచ్ఛాంధ్ర.. మన సంకల్పం

3

- లక్ష్య సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి
- అభివృద్ధి, సంక్షేమం, సుపరిపాలనతో ముందుకెళ్తున్నాం
- గత పాలకులు రాష్ట్రాన్ని విధ్వంసం చేశారు
- పరదాల మాటున తప్ప.. ప్రజల్లోకి ఎప్పుడైనా వచ్చారా?
- సుస్థిరమైన ప్రభుత్వంతోనే వేగవంతమైన అభివృద్ధి సాధ్యం
- కేంద్రం సాయంతో రాష్ట్రంలో అభివృద్ధి పరుగులు
- తణుకు 'స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర'లో ఏపీ సీఎం చంద్రబాబు
- ఎన్టీఆర్ పార్కులో చెత్తను శుభ్రం చేసిన ముఖ్యమంత్రి
- మున్సిపల్ కార్మికులతో చంద్రబాబు ముఖాముఖి



స్వచ్ఛాంధ్ర లక్ష్య సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని సీఎం చంద్రబాబు రాష్ట్ర ప్రజలకు పిలుపునిచ్చారు. శనివారం తణుకులో నిర్వహించిన స్వర్ణాంధ్ర -స్వచ్ఛాంధ్రకు సీఎం హాజరయ్యారు.



5

# పరిశుభ్రత.. మన బాధ్యత

- పారిశుద్ధ్యం, స్వచ్ఛతపట్ల ప్రజల్లో మార్పు రావాలి
- స్వచ్ఛతలో మంగళగిరిని ఆదర్శ కార్పొరేషన్ చేస్తా
- ఎకో పార్క్‌లో స్వచ్ఛాంధ్రకు హాజరైన మంత్రి లోకేష్
- పారిశుద్ధ్య కార్మికుడితో ముఖాముఖి, సత్కారం

## స్వచ్ఛ ధర్మవరం లక్ష్యంగా ముందుకు..





## అభివృద్ధి సంక్షేమం మాకు రెండు కళ్ళు

11

చైతన్యరథం





# కళ్యాణం.. కమనీయం!

- కన్నుల పండువగా సాగిన వైకుంఠవాసుడి కళ్యాణం
- పట్టువస్త్రాల సమర్పించిన సీఎం చంద్రబాబు దంపతులు
- స్వామి కళ్యాణాన్ని చూసి తరించిన వేలాది భక్తులు
- తితిదే ఏర్పాట్లకు మురిసిన అశేష భక్తజనం

తుళ్లూరు (చైతన్య రథం): రాజధాని అమరావతిలోని వెంకటపాలెంలో శ్రీ వేంకటేశ్వర కల్యాణ మహోత్సవం వైభవోపేతంగా సాగింది. వైకుంఠవాసుడి కల్యాణం కోసం నవ్యనగరి అమరావతి ఆధ్యాత్మిక సొబగులద్దుకుంది. వేలాదిగా తరలివచ్చిన భక్తులతో ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. ఆలయ ప్రాంగణం వద్ద తిరుమల ఆలయ నమూనా గోపురాలతో విశాలమైన వేదిక ఏర్పాటు చేశారు. విద్యుద్దీపాలు, పుష్పాలు, పచ్చటి తోరణాలు, దశావతారాల కటౌట్లతో ప్రాంగణాన్ని సుందరంగా అలంకరించారు. రాజధాని పరిధిలోని 24 గ్రామాల్లో ప్రతి ఇంటికీ ఆహ్వాన పత్రిక అందజేసి.. స్వామివారి కల్యాణానికి ఆహ్వానించారు. ఆయా గ్రామాలనుంచి వచ్చిన వారికోసం అధికారులు 300 బస్సులు ఏర్పాటు చేశారు. కల్యాణ మహోత్సవానికి ముఖ్యమంత్రి చంద్రబాబు, గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, న్యాయమూర్తులు, కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, తితిదే బోర్డు సభ్యులు, పలువురు ప్రజాప్రతినిధులు హాజరయ్యారు.

## శ్రీవారికి పట్టువస్త్రాలు సమర్పించిన చంద్రబాబు దంపతులు

వెంకటపాలెం శ్రీ వేంకటేశ్వరస్వామి కల్యాణోత్సవం సందర్భంగా శనివారం సాయంత్రం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించారు. ముందుగా ఆలయం వద్దకు చేరుకొని స్వామివారిని దర్శించుకున్నారు. అక్కడినుంచి మంగళవాయిద్యాల నడుమ ఊరేగింపుగా శ్రీవారి కళ్యాణ వేదిక వద్దకు చేరుకుని శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వరస్వామికి చంద్రబాబు పుణ్యదంపతులు పట్టు వస్త్రాలు బహూకరించారు. కార్యక్రమంలో దేవాదాయ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో జే శ్యామలరావు, అదనపు ఈవో సీహెచ్ వెంకయ్యచౌదరి, బోర్డు సభ్యులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## అనుక్షణం... ఆనందకరం

రాజధాని అమరావతి పరిధిలోని వెంకటపాలెంలో శనివారం నిర్వహించిన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి కల్యాణోత్సవం వైభవోపేతంగా, కన్నుల పండువలా సాగింది. 27 వేలమంది భక్తులు శ్రీనివాస కల్యాణం వీక్షించేలా ఏర్పాట్లతో ఎలాంటి ఇబ్బందీ లేకుండా భక్తులు తనివితీరా స్వామి కల్యాణోత్సవాన్ని తిలకించారు. తిరుమల శ్రీవారి ఆలయ ప్రధాన అర్చకులు వేణుగోపాల దీక్షితులు ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీనివాస కల్యాణానికి తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్ద జీయర్ స్వామి, శ్రీ చినజీయర్ స్వామి, అహోబిల మఠాధిపతి రామానుజ జీయర్ స్వామి, శివ స్వామి హాజరయ్యారు. పంచ సహస్రావధాని మేడసాని మోహన్, భగవద్గీత ఉపన్యాసకులు గంగాధరశాస్త్రిలు స్వామి కల్యాణాన్ని కళ్లకు కట్టినట్టు.. వీనులవిందుగా వ్యాఖ్యానంతో అలరించారు. చెన్నైకు చెందిన ప్రముఖ గాయకురాలు నిత్యశ్రీ మహదేవన్, ప్రియా సిస్టర్స్ సంకీర్తనా గానంతో భక్తజనంతో తన్మయత్వంలో మునిగితేలారు. 4 టన్నుల పుష్పాలు, 30 వేల కట్ ఫ్లవర్స్, వివిధ రకాల ఫలాలు, చెరుకులు, కొబ్బరిపూత, అరటి ఆకులు, మామిడికాయలు, ఆఫ్రికన్ ఆరంజ్, గ్రీన్ ఆపిల్, రెడ్ ఆపిల్, నలుపు, ఆకుపచ్చ ద్రాక్ష, దోస, మొక్కజొన్న తదితర ఫలాలు, నీలం ఆర్కిడ్, రెడ్ ఆంథూరియం తదితర విదేశీ జాతి పుష్పాలతో కల్యాణ వేదికను సర్వాంగ సుందరంగా అలంకరించడం ఆకట్టుకుంది. మరోపక్క విద్యుత్ కాంతులతో కల్యాణ వేదిక శోభాయమానమైంది. ప్రాంగణం పరిధిలో 17 దేవతామూర్తుల విద్యుత్ దీపాల కటౌట్లు ఆకట్టుకున్నాయి. దశావతారమూర్తి, ఆభరణాల వేంకటేశ్వరుడు, మహావిష్ణువు, లక్ష్మీ వేంకటేశ్వర స్వామి, స్వామివారి పాదాలు, శంఖుచక్ర నామాలు, పద్మావతి వేంకటేశ్వరుడు, లక్ష్మీదేవి, గోపాల కృష్ణుడు, ఆది శేషుడు, పద్మావతి ఆనంద నిలయం రూపాలతో కటౌట్లు ఏర్పాటు చేశారు. ప్రవేశ ద్వారాల వద్ద స్వాగత ఆర్చీలు, రోడ్డుకు ఇరువైపులా 60 ఎల్ఈడీ తోరణాలు అలంకరణ, నమూనా ఆలయ గోపురం, ఆనంద నిలయం, ప్రాకార మండపాన్ని 5 వేల ఫ్లడ్ లైట్లు, ఎల్ఈడీ లైట్లతో అలంకరించారు. ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షించేందుకు వీలుగా 18 పెద్ద ఎల్ఈడీ స్క్రీన్లు ఏర్పాటు చేయడం ఆకట్టుకుంది. టీటీడీ అన్న ప్రసాద విభాగం ఆధ్వర్యంలో అమరావతి అక్షయ ఫౌండేషన్ 40వేల పులిహోర, 40వేల పెరుగన్నం, 40వేల రవ్వ కేసరి, 40వేల స్వీటు ప్యాకెట్లు భక్తులకు పంపిణీ చేశారు. తిరుమల శ్రీవారి ఆలయం నుండి తీసుకు వచ్చిన 50వేల చిన్న లడ్డూలను కల్యాణానికి విచ్చేసిన భక్తులకు పంపిణీ చేశారు. అన్న ప్రసాదం, ఆరోగ్య శాఖ, విజిలెన్స్ విభాగాలకు సంబంధించి భక్తి శ్రద్ధలతో, క్రమశిక్షణతో 1500మంది శ్రీవారి సేవకులు సేవలు అందించడం కనిపించింది. భక్తులకు శ్రీవారి లడ్డూ, పసుపు, కుంకుమ ప్యాకెట్, పసుపు దారం, కంకణాలు, శ్రీవారి పుస్తక ప్రసాదం, కల్యాణోత్సవం అక్షింతలు కలిపి ఉన్న బ్యాగులను శ్రీవారి సేవకులు క్రమశిక్షణగా పంపిణీ చేశారు. భక్తులకు తిరునామ ధారణ చేసిన 150 మందికిపైగా శ్రీవారి సేవకులు, శనివారం సాయంత్రం నుండి గ్యాలరీల్లో ఉన్న భక్తులకు తాగునీరు, మజ్జిగ, అన్న ప్రసాదాలు పంపిణీ చేశారు. టీటీడీ అన్నమాచార్య ప్రాజెక్టు ద్వారా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయ భాస్కర్, కవిత, తేజోవతి, ఇతర కళాకారులచే నిర్వహించిన భక్తిపూర్వక సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.







చైతన్యరథం





# స్వచ్ఛాంధ్ర.. మన సంకల్పం

తణుకు (చైతన్య రథం): స్వచ్ఛాంధ్ర లక్ష్య సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి. పర్యావరణ పరిరక్షణకు అందరూ కృషి చేయాలి. ఇళ్లతోపాటు మనచుట్టూ ఉన్న పరిసరాలు, స్కూళ్లు, కాలేజీలు, ప్రభుత్వ కార్యాలయాలు, బహిరంగ ప్రదేశాలు, ప్రార్థనా మందిరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. గత పాలకులు రాష్ట్రాన్ని విధ్వంసం చేశారు. రూ.10 లక్షల కోట్ల అప్పుభారం ప్రజలపై మోపారు. రాష్ట్రాన్ని గాడిలో పెడుతున్నామని, ప్రజల సహకారంతో ఏపీని అభివృద్ధి పథంలో నడిపిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. పశ్చిమగోదావరి జిల్లా తణుకులో శనివారం నిర్వహించిన 'స్వర్ణాంధ్ర–స్వచ్ఛాంధ్ర' కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు.

1978, మార్చి 15వ తేదీ... 47 ఏళ్ల క్రితం ఇదే రోజు నేను మొదటిసారి అసెంబ్లీలో అడుగు పెట్టాను. రాష్ట్రంలో ఎవరికీ దక్కని అసాధారణ గౌరవం నాకు దక్కింది.తెలుగు ప్రజలకు సేవ చేయా లన్నదే నా లక్ష్యం. పాలనలో సంస్కరణలు తెస్తున్నాం. టీడీపీ, బీజేపీ, జనసేన కలయికను ప్రజలు ఆశీర్వ దించారు. కేంద్ర సహకారంతో రాష్ట్రం అభివృద్ధి బాట పట్టింది. స్వర్ణాంధ్ర 2047 పేరుతో ఒక స్పష్టమైన విధానం తీసుకొచ్చాం. గత పాలకులు ఏనాడైనా ప్రజ ల్లో తిరిగారా? పరదాలు కట్టుకుని తిరిగారు. గాల్లో వస్తుంటే నేలపై చెట్లు నరికించారు. ప్రజలు స్వేచ్ఛగా మాట్లాడే పరిస్థితులు లేకుండా చేశారు.ఐదేళ్లు రాష్ట్రాన్ని లూటీచేసి రూ.10లక్షల కోట్ల అప్పులు ప్రజలపై మోపారు. అసలు, వడ్డీ కడుతున్నాం. గత పాలకులు చెత్తపైనా పన్ను వేశారు. మీ పట్టాదారు పుస్తకాలపై వారి బొమ్మలు వేశారని చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం రాజముద్రతో పట్టాదారు పుస్తకాలు ఇచ్చే బాధ్యత తీసుకుందని వివరించారు. 'ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తెచ్చి లక్షల భూములు కబ్జా చేసేందుకు సిద్ధమయ్యారు. రికార్డులు తారుమారు చేశారు. ప్రైవేటు భూములు 22ఏ కింద పెట్టేశారు. తప్పులుచేసి కప్పిపుచ్చుకునేందుకు రాజకీయ ముసుగులో ఎదురుదాడి చేస్తున్నారని' దుయ్యబట్టారు. స్థిరమైన ప్రభుత్వంతోనే సుస్థిరమైన అభివృద్ధి సాధ్యమవుతుందని అంటూ.. మన దేశంలో ఒక్క పెన్షన్ల కిందే ప్రతినెలా 64 లక్షల మందికి ఏడాదికి రూ.33 వేల కోట్లు వెచ్చిస్తోంది ఏపీ ప్రభుత్వమేనని చంద్రబాబు అన్నారు. గత ప్రభుత్వంలో ముక్కుతూ మూలుగుతూ పింఛన్లు ఇచ్చారు. రూ.200పింఛన్ని రూ.2 వేలు చేసింది నేనే. ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీ మేరకు రూ.3,000 పింఛను రూ.4000వేలు చేశాను. డయాలసిస్ రోగులకు రూ.10వేలు ఇస్తున్నాం. మంచానికే పరిమితమైన వారికి రూ.15 వేలు పింఛను ఇస్తూ మానవత్వాన్ని నిరూపించుకున్నామని చంద్రబాబు అన్నారు. ఎన్నికల్లో చెప్పిన విధంగా సూపర్ సిక్స్ హామీలు అమలు చేస్తున్నామని, మే నుంచి ఇంట్లో ఎంతమంది పిల్లలుంటే అందరికీ తల్లికి వందనం అందించనున్నా మన్నారు. ప్రజలు

- లక్ష్య సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి
- అభివృద్ధి, సంక్షేమం, సుపరిపాలనతో ముందుకెళ్తున్నాం
- గత పాలకులు రాష్ట్రాన్ని విధ్వంసం చేశారు
- పరదాల మాటున తప్ప.. ప్రజల్లోకి ఎప్పుడైనా వచ్చారా?
- సుస్థిరమైన ప్రభుత్వంతోనే వేగవంతమైన అభివృద్ధి సాధ్యం
- కేంద్రం సాయంతో రాష్ట్రంలో అభివృద్ధి పరుగులు
- తణుకు 'స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర' లో ఏపీ సీఎం చంద్రబాబు
- ఎన్టీఆర్ పార్కులో చెత్తను శుభ్రం చేసిన ముఖ్యమంత్రి
- మున్సిపల్ కార్మికులతో చంద్రబాబు ముఖాముఖి

పనుల కోసం ప్రభుత్వ కార్యాల యాలచుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా వాట్సాప్ గవర్నెన్స్ తెచ్చామని, దేశంలో ఎక్కడాలేని విధంగా మధ్య తరగతి కుటుంబాలకు బీమా కల్పిస్తున్నా మన్నారు. రైతు భరోసా కింద రూ.20 వేలు ఇచ్చే బాధ్యత తీసుకుంటామని, ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లో రైతుల ఖాతాల్లో డబ్బు జమ చేస్తున్నా మన్నారు. గత ఐదేళ్లలో ఎక్కడ చూసినా గుంతలే. నూటికి 85శాతం రోడ్లలో గుంతలు లేకుండా చేసిన ఘనత ఎన్డీఏ ప్రభుత్వానిదే. గతంలో 9ఏళ్లు ముఖ్య మంత్రిగా నేను చేసిన పనులవల్ల దేశంలో అత్యధిక తలసరి ఆదాయం తెలంగాణ నుంచి వస్తోంది. గత ఐదేళ్లూ అభివృద్ధి అన్న మాట లేకపోవడంతో దక్షిణ భారతదేశంలో తక్కువ తలసరి ఆదాయం వచ్చే రాష్ట్రంగా ఏపీ నిలిచిందని ఆందోళన వ్యక్తం చేశారు.

## స్వచ్ఛాంధ్ర కోసం ప్రతి ఒక్కరూ కంకణం కట్టుకోవాలి

గత పాలకుడు ఐదేళ్లలో కనీసం మట్టి కూడా తీయలేదు. 85 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను మనకు వారసత్వంగా ఇచ్చారు. స్వచ్ఛత, పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ కోసం ఉద్యమం చేయాలి. తణుకులో కూరగాయల మార్కెట్ చూశాను. మిగిలిపోయిన కూరగాయలు అక్కడే వదిలేయడంతో కుళ్లిపోయి పరిసరాలు కలుషితమవుతున్నాయి. వేస్ట్ టూ ఎనర్జీ కింద కంపోస్ట్ తయారు చేసే టెక్నాలజీ వచ్చింది. రోజుకు ఒక టన్ను చెత్త వేస్తే కంపోస్టు తయారవుతుంది. నేను ప్రతి నెలా మూడో శనివారం స్వచ్ఛాంధ్ర కార్యక్రమం పెట్టాను. సమాజం కోసం పనిచేయండి. మన ఆరోగ్యం కాపాడే మున్సిపల్ కార్మికులను నా పక్కన కూర్చోబెట్టుకున్నాను. వారిని ప్రతి ఒక్కరూ గౌరవించాలి. మన్సిపల్ కార్మికులను ఆదుకునే బాధ్యత మేము తీసుకుంటాము. ఇంట్లో చెత్త బయట వేసి పరిసరాలు కలుషితం చేయొద్దు. పొడి చెత్త, తడి చెత్త రెంటినీ వేరు చేస్తే ఎంతో ఉపయోగపడతాయి. గుర్రపు డెక్క నుంచి కూడా బ్యాగులు, ఎరువులు తయారు చేసే పరిస్థితికి వచ్చాం. బ్యాగులు కూడా తయారు చేస్తున్నారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగం నిషేధం కార్యక్రమంపై ప్రజల్లో మరింత చైతన్యం కలిగించేం దుకు ముందుకొచ్చిన వారిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. ప్లాస్టిక్ పెనుభూతం. ప్రకృతిని నాశనం చేస్తోంది. ప్లాస్టిక్ తినడంతో శ్వాసకోశ వ్యాధులు, క్యాన్సర్లు వస్తున్నాయి. ఒకప్పుడు పంజాబ్ రాష్ట్రం దేశానికి అన్నం పెట్టింది. కానీ వారు పండించే పంటకు రసాయన ఎరువులు కొట్టడంతో అవి తింటున్న ప్రజలు క్యాన్సర్ బారిన పడుతున్నారు. నేడు ప్రతి రోజూ పంజాబ్ నుంచి ఢిల్లీకి క్యాన్సర్ రోగులతో ఒక ట్రైన్ వస్తోందంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు.మా అత్తగారు క్యాన్సర్‌తో చనిపోయారు. ఆవిడ పేరుతో బసవ తారకం క్యాన్సర్ ఆస్పత్రిని నెలకొల్పి వైద్య సేవలు అందిస్తున్నాము. క్యాన్సర్ నివారణపై ప్రభుత్వానికి సలహాలు ఇచ్చేందుకు ప్రముఖ క్యాన్సర్ వైద్య నిపుణుడు నోరి దత్తాత్రేయుణ్ణి సలహాదారుగా నియమించామని చంద్రబాబు వివరించారు.

## అక్టోబర్ 2 తర్వాత ఆకస్మిక తనిఖీలు చేస్తా

మళ్లీ 95నాటి ముఖ్యమంత్రిని చూస్తారు. అక్టోబర్ 2 తర్వాత రాష్ట్రమంతటా ఆకస్మిక తనిఖీలు చేస్తాను. మీ ఊరికి వచ్చే విషయం కేవలం రెండు, మూడు గంటల ముందే తెలుస్తుంది. ఎమ్మెల్యేలు పరుగెత్తాల్సి వస్తుంది. సమైక్యాంధ్రలో పచ్చదనం, పరిశుభ్రత కార్యక్రమం దేశంలోనే మొదటిసారిగా నేను ప్రారంభించాను. ప్రధాని మోదీ ఆదేశాల ప్రకారం స్వచ్ఛ భారత్ నివేదిక ఇచ్చాను. నా ఆశయం ఒకటే, స్వచ్ఛమైన ఏపీ తయారుచేయాలి. స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్ర మా లక్ష్యం. విశాఖ, గుంటూరులో 30 మెగావాట్ల రెండు వేస్ట్ టూ ఎనర్జీ ప్లాంట్లు నెల్లూరు, రాజమండ్రిలో రూ.700 కోట్లతో 22 మెగావాట్ల విద్యుత్ తయారుచేసే ప్లాంట్లు పెడుతున్నాం. రాష్ట్రంలో 85 లక్షల మెట్రిక్ టన్నుల చెత్త రోడ్లపై ఉంది. అందులో 51 లక్షల చెత్త తొలగింపు పూర్తయింది. అక్టోబర్ 2నాటికి ఎక్కడా చెత్త లేకుండా చేసేందుకు మంత్రి నారాయణ పనిచేస్తున్నారు. 2027నాటికి 100 శాతం మురుగునీటిని శుద్ధిచేసి వ్యవసాయానికి వాడుతాం. ఒకప్పుడు మరుగుదొడ్లు ఉండేవి కాదు. మహిళల ఆత్మగౌరవం పేరుతో కొత్తవి నిర్మించాం. ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 4 లక్షల 60 వేల మరుగుదొడ్లు మంజూరు చేశాం. అందులో 72వేల మరుగుదొడ్ల నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. పట్టణాలు, మండల హెడ్‌క్వార్టర్స్‌లో కమ్యూనిటీ టాయిలెట్స్ నిర్మిస్తామని చంద్రబాబు పేర్కొన్నారు.

## ఇండికేటర్స్ ఆధారంగా జిల్లాలకు ర్యాంకులు

స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రతి విభాగానికి పెర్మామెన్స్ ఇండికేటర్ ర్యాంకింగ్స్ తయారుచేశాం. మున్సిపల్ శాఖకు 20 పాయింట్లు, పంచాయతీ రాజ్‌కు 28 పాయింట్లు, ఎడ్యుకేషన్‌కు 14 పాయింట్లు, టూరిజంకు 11 పాయింట్లు, ఇండస్ట్రీస్‌కి 13పాయింట్లు,హాస్టల్స్‌కు 11 పాయింట్లు, ఎండోమెంట్‌కు 11పాయింట్లు, ఆస్పత్రులకు 9 పాయింట్లు, ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్‌కు 5 పాయింట్లు, బస్టాండ్లు, రైల్వే స్టేషన్లకు 7 పాయింట్లు, మార్కెట్స్‌కు 9 పాయింట్లు, హైవేస్‌కు 3 పాయింట్లు, పొల్యూషన్ కంట్రోల్ బోర్డుకు7 పాయింట్లు చొప్పున ఇచ్చాం. మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్‌లో జిల్లాల ప్రోగ్రస్ గమనిస్తే.... ఎన్టీఆర్ జిల్లా 134 పాయింట్లు, అనాకపల్లి జిల్లా 131 పాయింట్లు, తిరుపతి 128 పాయింట్లు, విశాఖ 127 పాయింట్లు, అనంతపురం 123 పాయింట్లు, కాకినాడ 121 పాయింట్లు, గుంటూరు 119 పాయింట్లు, ఈస్ట్ గోదావరి 118 పాయింట్లు, పల్నాడు 117 పాయింట్లు, అన్నమయ్య 115 పాయింట్లు, అంబేద్కర్ కోనసీమ 115 పాయింట్లు, శ్రీకాకుళం 113 పాయింట్లు, వైఎస్సాఆర్ 113 పాయింట్లు, బాపట్ల 111 పాయింట్లు, ఏలూరు 108 పాయింట్లు, కర్నూలు 104 పాయింట్లు, నంద్యాల 102 పాయింట్లు, సత్యసాయి 102 పాయింట్లు, పార్వతీపురం 100 పాయింట్లు, పొట్టి శ్రీరాములు 100 పాయింట్లు, విజయనగరం 100 పాయింట్లు, కృష్ణా 99 పాయింట్లు, ప్రకాశం 99 పాయింట్లు, వెస్ట్ గోదావరి 97 పాయింట్లు, చిత్తూరు 91 పాయింట్లు, అల్లూరు సీతారామరాజు 68 పాయింట్లు వచ్చాయి. ఐవీఆర్ఎస్ ద్వారా అందరి పనితనాన్ని ఎప్పటికప్పుడు తెలుసుకుంటాను. జపాన్‌వంటి దేశాల్లో రోడ్డుపై చెత్త వేయరు. మనకూ అలాంటి అలవాట్లు రావాలి. మున్సిపల్ శాఖలో వివిధ పనుల నిమిత్తం... పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ద్వారా రూ.150 కోట్లు గ్రాంట్‌గా అందబోతున్నాయి.

## తణుకులో పలు అభివృద్ధి కార్యక్రమాలు

తణుకు ఎమ్మెల్యే రాధాకృష్ణ డైనమిక్ లీడర్. తణుకులో పలు అభివృద్ధి పనులకు నిధులు కావాలని అడిగారు. తప్పకుండా మంజూరు చేస్తాం. ఇక తణుకు అనగానే ప్రముఖ పారిశ్రామికవేత్త ముళ్లపూడి హరిశ్చంద్రప్రసాద్‌ను మనం గుర్తుచేసుకోవాలి. ఆయన తణుకు మున్సిపాలిటీకి ఎన్నో సేవలు చేశారు. నియోజకవర్గ ప్రజలు టీడీపీకి ఎక్కువసార్లు పట్టం కట్టారు. అయితే.... తణుకు అనగానే టీడీఆర్ బాండ్లు గుర్తొస్తాయని సీఎం చంద్రబాబు అన్నారు. అంతకుముందు తణుకు కూరగాయల హోల్‌సేల్ మార్కెట్‌ను సీఎం చంద్రబాబు పరిశీలించారు. వ్యాపారం జరుగుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. పారిశుద్ధ్య కార్మికులతో కలిసి ఎన్టీఆర్ పార్కులో చెత్తను ఊడ్చారు.. స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రజల చేత ప్రతిజ్ఞ చేయించారు.

చైతన్యరథం





















చైతన్యరథం

# పరిశుభ్రత.. మన బాధ్యత



- పారిశుద్ధ్యం, స్వచ్ఛతపట్ల ప్రజల్లో మార్పు రావాలి
- ప్రజా చైతన్యం కోసం డోర్ టు డోర్ ప్రచారం
- స్వచ్ఛతలో మంగళగిరిని ఆదర్శ కార్పొరేషన్ చేస్తా
- ఎకోపార్క్‌లో స్వచ్ఛాంధ్రకు హాజరైన మంత్రి లోకేష్
- పార్క్‌లో చెత్తను శుభ్రం చేసిన మంత్రి
- పారిశుద్ధ్య కార్మికుడితో ముఖాముఖి, సత్కారం






మంగళగిరి(చైతన్య రథం): పారిశుద్ధ్యం,పరిసరాల పరిశుభ్రతపట్ల ప్రజల్లో మార్పు రావాల్సిన అవసరముందని, ప్రజల్లో చైతన్యం కల్పించేందుకే మంగళగిరి నియోజకవర్గంలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తామని విద్య, ఐటీ మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా మంగళగిరి ఎయిమ్స్ సమీపంలోని ఎకో పార్క్‌లో నిర్వహించిన కార్యక్రమానికి మంత్రి హాజరయ్యారు.పార్క్‌లో చెత్తను శుభ్రంచేసి స్వయంగా చెత్తకుండీలో వేశారు.

### పారిశుద్ధ్య కార్మికుడితో మంత్రి ముఖాముఖి

స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా పారిశుద్ధ్య కార్మికుడు ఎమ్ నాగార్జునతో మంత్రి లోకేష్ ముఖాముఖి నిర్వహించారు. అతని యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఏ ఊరు, ఎక్కడ పనిచేస్తున్నారని మంత్రి ప్రశ్నించగా..తాను మంగళగిరి 16వ వార్డులో నివాసం ఉంటున్నానని, 15 ఏళ్లనుంచి పారిశుద్ధ్య కార్మికుడిగా పని చేస్తున్నట్టు చెప్పాడు. ఎంతమంది పిల్లలు, ఎక్కడ చదువుతున్నారని అడగగా... తనకు ఇద్దరు పిల్లలున్నారని.. అమ్మాయి పదో తరగతి, అబ్బాయి తొమ్మిదో తరగతి చదువుతున్నారని, ఇద్దరినీ ప్రభుత్వ మున్సిపల్ పాఠశాలలో చదివిస్తున్నానని చెప్పాడు. ప్రభుత్వ పాఠశాలలో చదువు బాగుందని, మధ్యాహ్న భోజనం కూడా బాగా పెడుతున్నారని చెప్పాడు. మంత్రి స్పందిస్తూ.. ప్రభుత్వ పాఠశాలలను ఇంకా మెరుగుపర్చాల్సి ఉందని, మధ్యాహ్న భోజన పథకంలో మెనూ కూడా మార్చామని ఈ సందర్భంగా చెప్పారు. పారిశుద్ధ్య నిర్వహణకు అవసరమైన సామాగ్రి ఏవిధంగా ఉందని, చెత్తకుండీలు ఉన్నాయా? అని అడగగా.. చేతికి వేసుకునే గ్లోవ్స్ మరింత మందంగా ఉండాలని సూచించాడు. ఎకో పార్క్‌లో ఇంకా ఏమేంచేస్తే బాగుంటుందని మంత్రి అడగగా.. ప్రతి ఆదివారం పిల్లలు పెద్దఎత్తున పార్క్‌కు వస్తున్నారని, వాకర్స్ ఆనందంగా ఉన్నారని సమాధానమిచ్చాడు. పిల్లలు బాగా చదవాలని, వారు ఎదిగేలోగా మంగళగిరి బాగా అభివృద్ధి చెందాలని మంత్రి ఆకాంక్షించారు.



## స్వచ్ఛతపట్ల ప్రజల్లో మార్పు తీసుకురావాలి

పారిశుద్ధ కార్మికులు ప్రజలంతా నిద్రకు ఉపక్రమించి తర్వాత వారు మేల్కొని పరిసరాలను పరిశుభ్రంగా మారుస్తారని మంత్రి ప్రశంసించారు. మంగళగిని పరిశుభ్రంగా మార్చారని కొనియాడారు. మంగళగిరి ఎకో పార్క్ బాగుందని, మరింతగా అభివృద్ధి చేస్తామని చెప్పారు. పారిశుద్ధ్యం, పరిశుభ్రతపట్ల ప్రజల్లో మార్పు రావాలి. అందుకే కూటమి ప్రభుత్వం ప్రతినెల 3వ శనివారం స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్ర కార్యక్రమం నిర్వహిస్తోంది. స్వచ్ఛతలో మంగళగిరిని ఆదర్శ కార్పోరేషన్‌గా తీర్చిదిద్దుతాం. అందుకు కావాల్సిన చర్యలు చేపడతాం. ప్రజలకు కూడా బాధ్యత పెడితే పారిశుద్ధ్య కార్మికుల కష్టాలు తెలుస్తాయి. అప్పుడు రోడ్లపై ఇష్టానుసారంగా చెత్త వేయరు. ఇతర దేశాలకు వెళ్లినప్పుడు ఎక్కడా చెత్తవేయం. ఇక్కడ మాత్రమే ఇష్టానుసారంగా వ్యవహరిస్తాం. మన ఆరోగ్యాన్ని మనమే కాపాడుకోవాలి. మంగళగిరిలో భూగర్భ డ్రైనేజీ, అండర్‌వాటర్, గ్యాస్, పవర్ అందుబాటులోకి వస్తే చాలావరకు సమస్యలు తీరిపోతాయి. చెరువుల ఆధునీకరణకు దాదాపు రూ.3కోట్లు వెచ్చిస్తున్నాం. పారిశుద్ధ్యం నిర్వహణలో మంగళగిరిని నెం.1గా నిలబెడతామని మంత్రి లోకేష్ అన్నారు.

ముఖాముఖి అనంతరం పారిశుద్ధ్య కార్మికుడు నాగార్జునను మంత్రి శాలువాతో ఘనంగా సత్కరించారు. అంతకుముందు ఎకో పార్క్‌లో వాకింగ్ చేసే మంగళగిరివాసులకు సొంత నిధులు రూ.5 లక్షలు వెచ్చించి ఉచిత ప్రవేశం కల్పించిన మంత్రి నారా లోకేష్‌ను నేచర్ వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులు కలిసి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మంగళగిరి- తాడేపల్లి మున్సిపల్ కార్పోరేషన్ అధికారులు పాల్గొన్నారు.





చైతన్యరథం

# కార్మిక సమస్యలు పరిష్కరిస్తా




మంగళగిరి (చైతన్య రథం): పారిశుద్ధ్య కార్మికుల సమస్యలను పరిష్కరిస్తామని మంత్రి లోకేష్ హామీ ఇచ్చారు. ప్రజలు తనపై బాధ్యత పెట్టారని.. కలిసికట్టుగా మంగళగిరిని అభివృద్ధి చేద్దామని విద్య, ఐటీ మంత్రి లోకేష్ ప్రతిపాదించారు. స్వర్ణాంధ్ర–స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా మంగళగిరి ఆల్ఫా టీ స్టాల్‌వద్ద పారిశుద్ధ కార్మికులతో మంత్రి నారా లోకేష్ ముఖాముఖి నిర్వహించారు. వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రజలంతా నిద్రపోయే సమయానికి పారిశుద్ధ కార్మికులు మేల్కొని పరిసరాలను పరిశుభ్రంగా మారుస్తారు.కార్మికులు అద్భుతంగా పని చేస్తున్నారు. పారిశుద్ధ్యం నిర్వహణలో గడచిన 10 నెలల్లో మంగళగిరిలో మార్పు స్పష్టంగా కనిపిస్తోంది. ప్రజల్లో కూడా చైతన్యం తీసుకువచ్చి రోడ్లపై చెత్త వేయకుండా చూడాలి. పారిశుద్ధ్యం, స్వచ్ఛతలో దేశం లోని అన్ని కార్పొరేషనల్లో మంగళగిరిని నెం.1గా చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం.ఇందుకు పారిశుద్ధ్య కార్మికులతో పాటు ప్రజలు కూడా సహకరించాలి. ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని, వారిని కూడా భాగస్వామ్యం చేయాలనేది ముఖ్యమంత్రి ఆలోచన. పారిశుద్ధ్యం నిర్వహణకు అవసరమైన సామాగ్రిని కూడా రూ.90 లక్షలు వెచ్చించి అందుబాటులో ఉంచామని నారా లోకేష్ పేర్కొన్నారు.

## పారిశుద్ధ్య వాహనాల సంఖ్య పెంచుతాం

ముఖాముఖిలో పారిశుద్ధ్య కార్మికుల సమస్యలను మంత్రి లోకేష్ అడిగి తెలుసుకున్నారు. రాజధాని ప్రాంతం కావడంతో జనాభా పెరిగారని, కార్మికుల

- ప్రజలు నాపై బాధ్యత పెట్టారు
- కలిసికట్టుగా మంగళగిరిని అభివృద్ధి చేద్దాం
- పారిశుద్ధ్యం నిర్వహణలో మార్పు కనిపిస్తోంది
- అందరి సహకారంతోనే పరిశుభ్రత సాధ్యం
- ఆల్ఫా టీ స్టాల్‌వద్ద పారిశుద్ధ్య కార్మికులతో లోకేష్ ముఖాముఖి

సంఖ్యను పెంచాలని కోరారు. వాహనాల సంఖ్యను పెంచాలని విజ్ఞప్తి చేశారు. కార్మికులు, వాహనాల సంఖ్య పెంచుతామని మంత్రి హామీ ఇచ్చారు. ప్రభుత్వ పథకాలు అందడం లేదని పలువురు కార్మికులు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై మంత్రి స్పందిస్తూ.. గతంలో ఆప్కాస్ ద్వారా గందరగోళం సృష్టించారని, ఇప్పుడు కార్పొరేషన్‌లో విలీనంతో సమస్య ఉండదని, ప్రభుత్వ పథకాలు వర్తించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. మహిళా పారిశుద్ధ్య కార్మికులకు మరుగుదొడ్ల సౌకర్యం, కార్మికులకు ఇళ్లు నిర్మించి ఇవ్వాలని, ఈఎస్ఐ ఆసుపత్రి నిర్మించాలని, ఐడీ కార్డులు ఇవ్వాలని కోరారు. మంగళగిరిలో మొదటి విడతలో 6 మరుగుదొడ్లు ఏర్పాటు చేస్తామని, భూగర్భ డ్రైనేజీ, అండర్ వాటర్ పైప్‌లైన్ నిర్మిస్తామని, జూన్‌నాటికి పనులు ప్రారంభించి ఏడాదిన్నరలో పూర్తిచేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. భూగర్భ గ్యాస్, పవర్ కూడా అందిస్తాం. పారిశుద్ధ్యం నిర్వహణను స్ట్రీమ్ లైన్ చేస్తామని లోకేష్ హామీ ఇచ్చారు.

## ఇళ్లు లేనివారికి ఇళ్లు నిర్మించి ఇస్తాం

మంగళగిరిలో త్వరలో పట్టాలు పంపిణీ చేస్తామని మంత్రి లోకేష్ పేర్కొన్నారు. 11వేలమందిని అర్హులుగా గుర్తించామని, ఇళ్ల పట్టాలు అందించిన తర్వాత ఇళ్లు లేనివారికి ఇళ్లు నిర్మించి ఇస్తామన్నారు. టిడ్కో ఇళ్ళ సముదాయాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తాం.కమ్యూనిటీ భవనాలు,పార్కులు, చెరువులు అభివృద్ధి చేస్తాం. ఎన్టీఆర్ సంజీవని ద్వారా పారిశుద్ధ్య కార్మికులకు వైద్యం అందిస్తాం. ఆవులు, శునకాలు, పందుల సమస్యను పరిష్కరిస్తాం.వీధిదీపాలు ఏర్పాటు చేస్తాం. అన్ని రంగాల్లో మంగళగిరిని నెం.1గా తీర్చి దిద్దుతామన్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా భారీ మెజార్టీతో గెలిపించారు. ప్రజలు నాపై బాధ్యత పెట్టారు. అందరూ కలిసికట్టుగా మంగళగిరిని అభివృద్ధి చేసుకుందాం. స్వర్ణకారులకు అండగా ఉంటాం. అమరావతి నిర్మాణ పనులు ఏప్రిల్ నుంచి మొదలుపెడతాం. గంజాయి నియంత్రణకు యుద్ధమే చేస్తున్నామని చెప్పారు. ఆరు నెలలకు ఒకసారి సమావేశమై మన సమస్యలను మనమే పరిష్కరించుకుందామని మంత్రి లోకేష్ భరోసా ఇచ్చారు. అనంతరం పారిశుద్ధ్య కార్మికులను మంత్రి లోకేష్ సత్కరించారు. అందరితో కలిసి ఫోటోలు దిగారు. సామాన్యుల నుంచి అర్జీలు స్వీకరించారు. కార్యక్రమంలో కార్పొరేషన్ అధికారులు పాల్గొన్నారు.

















## స్వచ్ఛ మంగళగిరి ఉద్యమంలో

# ప్రజలు భాగస్వాములు కావాలి

- ఏడాదిలోగా ఎంటీఎంసీని చెత్తరహిత నగరంగా తీర్చిదిద్దుతాం
- ప్రతి ఒక్కరూ పరిశుభ్రత పాటించాలి
- తల్లిదండ్రులు కూడా పిల్లలకు పరిశుభ్రతపై అవగాహన కల్పించాలి
- ఎంటీఎంసీ కార్యాలయం స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్రలో మంత్రి లోకేష్










మంగళగిరి (చైతన్య రథం): స్వచ్ఛ మంగళగిరి ఉద్యమంలో నియోజకవర్గ ప్రజలు భాగస్వాములు కావాలని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పిలుపునిచ్చారు. మంగళగిరి- తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో నిర్వహించిన స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో విద్య, ఐటీ మంత్రి నారా లోకేష్ పాల్గొన్నారు. మంత్రి లోకేష్‌కు అధికారులు, నాయకులు ఘనస్వాగతం పలికారు. మొదట మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్లాస్టిక్‌రహిత స్టాల్స్‌ను పరిశీలించారు. డ్రాయింగ్‌లో ప్రతిభ కనబరచిన విద్యార్థులకు ప్రశంసపత్రాలు అందజేశారు. స్వచ్ఛ మంగళగిరి పోస్టర్‌ను, బ్రౌచర్‌ను ఆవిష్కరించారు. అధికారులు, నాయకులు, విద్యార్థులతో స్వచ్ఛ మంగళగిరి ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ పరిశుభ్రత పాటించాలన్నారు. మన ఇంటినుంచి వెలువడే వ్యర్థాల నిర్వహణబాధ్యత మనమే తీసుకోవాలన్నారు. మన ఇంట్లో వెలువడే చెత్తను బహిరంగ ప్రదేశాలలో, ఖాళీ స్థలాలు, మురుగు కాలువల్లో వేయకుండా ప్రతి రోజు మన ఇంటి ముందుకు వచ్చే నగరపాలక సంస్థ వాహనాలకు అందజేసి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుదామన్నారు. నేను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత నియోజకవర్గాన్ని స్వచ్ఛ మంగళగిరిగా మార్చాలన్న ఉద్దేశ్యంతో స్వచ్ఛ మంగళగిరి కార్యక్రమానికి స్వీకారం చుట్టినట్టు చెప్పారు. నేనుకోరిన వెంటన సీల్, దివిస్ సంస్థలు సీఎస్‌ఆర్ కింద నిధులు ఇవ్వడంతోపాటు స్వచ్ఛ మంగళగిరికి సపోర్ట్ చేస్తున్నట్లు చెప్పారు. సీల్ సంస్థ రూ.కోటి 25లక్షలతో అన్ని సచివాలయాలకు శానిటేషన్‌కిట్స్ అందజేయగా,దివిస్ సంస్థ స్వచ్ఛఅంబాసిడర్స్‌కి జీతాలు చెల్లిస్తున్నారన్నారు.

### ఏడాదిలో చెత్తరహిత నగరంగా ఎంటీఎంసీ

స్వచ్ఛ-మంగళగిరి ప్రత్యేక డ్రైవ్ ద్వారా 365 రోజుల్లో మంగళగిరి-తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్‌ను దేశంలోనే చెత్త రహిత కార్పొరేషన్‌గా తీర్చిదిద్దుతామన్నారు. దీని కోసం అందరిలోను చైతన్యం రావాలన్నారు. పరిసరాలు శుభ్రంగా ఉంటేనే మన ఆలోచనలు కూడా శుభ్రంగా ఉంటాయన్నారు. అందుకోసమే మంగళగిరిలో పార్కులు, చెరువులను అభివృద్ధి చేయడంతోపాటు పారిశుధ్య కార్మికులకు అవసరమైన కిట్స్ అందజేయడం జరుగుతుందన్నారు. కమిషనర్ ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికులు బాగా పనిచేస్తున్నారు. ఇంకా కొన్ని ప్రాంతాల్లో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది. త్వరలో భూగర్భ డ్రైనేజీ, భూగర్భ విద్యుత్ లైన్ ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. అక్కడక్కడ డ్రైనేజీలు పూడుకుపోవడానికి మనం వేసే వ్యర్థాలే కారణమన్నారు. తల్లిదండ్రులు కూడా పిల్లలకు పరిశుభ్రతపై అవగాహన కల్పించాలన్నారు. నెల రోజుల్లో అన్ని సచివాలయాల పరిధిలో ప్రత్యేక డ్రైవ్ ద్వారా పారిశుధ్యంపై ఇంటింటి అవగాహన కల్పించడంతోపాటు పారిశుధ్య పనులు చేపట్టడం జరుగుతుందని చెప్పారు.
















# అమరావతిలోని శ్రీవారి సన్నిధిలో గవర్నర్, ముఖ్యమంత్రి









అమరావతి (చైతన్య రథం): అమరావతిలోని వెంకటపాలెం శ్రీ వేంకటేశ్వరస్వామిని శనివారం గవర్నర్ ఎస్ అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దంపతులు దర్శించుకున్నారు. ముందుగా ఆలయం వద్దకు చేరుకున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు, బోర్డు సభ్యులు, టీటీడీ ఈవో జె శ్యామలరావు, అదనపు ఈవో సీహెచ్ వెంకయ్య చౌదరి సాంప్రదాయ బద్ధంగా స్వాగతం పలికారు. అనంతరం ఆలయం వద్దకు చేరుకున్న గవర్నర్ అబ్దుల్ నజీర్‌కు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, టీటీడీ ఛైర్మన్, బోర్డు సభ్యులు స్వాగతం పలికారు. అనంతరం గవర్నర్, ముఖ్యమంత్రి ధ్వజస్తంభం, గరుడ ఆళ్వార్ వద్ద నమస్కరించి, శ్రీవారి సన్నిధికి చేరారు. స్వామివారి దర్శనం అనంతరం సన్నిధిలో అర్చన, హారతి, తీర్థాలు అందించారు.

ఈ సందర్భంగా మహా మండపంలో రాష్ట్ర గవర్నర్, ముఖ్యమంత్రికి టీటీడీ ఛైర్మన్, ఈవో, అదనపు ఈవో శ్రీవారి తీర్థప్రసాదాలు, శ్రీవారి చిత్రపటాలను అందజేశారు. కార్యక్రమంలో శ్రీశ్రీ పెద్ద జీయర్, శ్రీశ్రీ చిన్న జీయర్, రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, టీటీడీ బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ, వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, పనబాక లక్ష్మీ, నన్నూరి నర్సిరెడ్డి, నన్నపనేని సదాశివరావు, ఎం.శాంతారాం, తమ్మిశెట్టి జానకి దేవి, సుచిత్ర ఎల్లా, ఎస్ నరేష్ కుమార్, జీ.భానుప్రకాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# భక్తులలో భగవంతుణ్ణి దర్శిస్తూ సేవలందించిన శ్రీవారి సేవకులు

## భక్తులకు శ్రీవారి లడ్డూ ప్రసాదం

వెంకటపాలెం, (చైతన్యరథం): అమరావతిలోని వెంకటపాలెంలో శ్రీ వేంకటేశ్వరస్వామివారి ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన శ్రీవారి కల్యాణాన్ని వీక్షించేందుకు విచ్చేసిన వేలాది మంది భక్తులకు శ్రీవారి సేవకులు ఎంతో క్రమశిక్షణతో, భక్తి శ్రద్ధలతో విశేషంగా సేవలందించారు. దాదాపు 1500 మంది శ్రీవారి సేవకులు అన్నప్రసాదం, ఆరోగ్యశాఖ, విజిలెన్స్ విభాగాలకు సంబంధించి కల్యాణ వేదిక ప్రాంతాలలో భక్తులకు సేవలందించారు. శనివారం సాయంత్రం నుండి గ్యాలరీల్లో వేచి ఉన్న భక్తులకు తాగునీరు, మజ్జిగ, అన్నప్రసాదాలు అందించారు. అదేవిధంగా భక్తులకు శ్రీవారి లడ్డూ, పసుపు, కుంకుమ ప్యాకెట్, పసుపు దారం, కంకణాలు, శ్రీవారి పుస్తక ప్రసాదం, కల్యాణోత్సవ అక్షింతలు కలిపి ఉన్న బ్యాగ్‌లను భక్తిశ్రద్ధలతో పంపిణీ చేశారు. భక్తులు గ్యాలరీలలోనికి వచ్చేందుకు మాడ వీధులలో ప్రవేశ, నిష్క్రమణ ద్వారాల వద్ద, గ్యాలరీలలోని ముఖ్యమైన ప్రాంతాలలో భక్తుల రద్దీని క్రమబద్ధీకరించేందుకు టీటీడీ అధికారులకు, సిబ్బందికి సహకరించారు. శ్రీనివాస కల్యాణానికి వచ్చే భక్తులకు 150 మంది శ్రీవారి సేవకులు తిరునామధారణ సేవలందించారు. అమరావతి సరిసర ప్రాంతాల నుండి విచ్చేసిన శ్రీవారి సేవకులు అందించిన సేవల పట్ల భక్తులు సంతోషం వ్యక్తం చేసి అభినందించారు.

భక్తులకు శ్రీవారి చిన్న లడ్డూ ప్రసాదాలు

తిరుమల శ్రీవారి ఆలయం నుండి తీసుకువచ్చిన 50 వేల చిన్న లడ్డూలను కల్యాణానికి విచ్చేసిన భక్తులకు అందించారు.

టీటీడీ అన్నప్రసాద విభాగం ఆధ్వర్యంలో అమరావతి అక్షయ ఫౌండేషన్ వారు 40 వేల పులిహోరా, 40 వేల పెరుగు అన్నం, 40 వేల రవ్వ కేసరి, 40 వేల స్వీటు ప్యాకెట్లు భక్తులకు అందించారు.





# పార్టీ ప్రాధాన్యత కార్యకర్తల గౌరవమే

## తణుకు నియోజకవర్గ సమీక్షలో సీఎం చంద్రబాబు





తణుకు (చైతన్య రథం): పశ్చిమగోదావరి జిల్లా తణుకు నియోజకవర్గం కార్యకర్తలు, ముఖ్య నాయకులతో స్థానిక నూలి గ్రౌండ్స్‌లో సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. "నేను ఎక్కడికి వెళ్లినా కార్యకర్తలతో సమావేశమవుతున్నా. దీనివల్ల అందరికీ మెసేజ్ అందుతుంది. ఎప్పటికప్పుడు ఎమ్మెల్యేలు కూడా కార్యకర్తలతో సమావేశం కావాలి. గడచిన ఐదేళ్లలో నాయకులు, కార్యకర్తలు, నాతో సహా అందరూ ఇబ్బందిపడ్డారు. పార్టీ యంత్రాంగం ఎప్పటికప్పుడు పటిష్ఠంగా ఉండాలి. తెలుగుదేశానికి ఒక పటిష్ఠమైన యంత్రాంగం ఉంది. ఎన్ని ఒడిదొడుకులు, ఇబ్బందులు వచ్చినా తెదేపా ఎప్పుడూ అధైర్య పడలేదు' అని చంద్రబాబు అన్నారు. 'కార్యకర్తలు ఎప్పుడూ నావెంటే ఉన్నారు. 41 సంవత్సరాలుగా అసెంబ్లీకి వెళ్తున్నా ఎప్పటికప్పుడు ప్రజలు నన్ను ఆదరించారు.ఎవరికీ దక్కని గౌరవం పార్టీకి, నాకు దక్కడం నా పూర్వజన్మ పుణ్యం.ముఖ్యమంత్రిగా ఉండి చాలా కష్టాలు చూస్తున్నా. సీఎం పదవి అంటే ఏదో అనుభవించడం కాదు. పార్టీపరంగా కార్యకర్తల గౌరవాన్ని పెంచాలి. సూపర్ సిక్స్‌లో కొన్ని హామీలు అమలు చేశాం. కేంద్రం నుంచి వచ్చే నిధులతో అభివృద్ధితోపాటు సంక్షేమ పథకాలు అమలు చేయాలి. ఎక్కడైనా కార్యకర్తల కాంట్రాక్టు బిల్లులు రాజకీయంగా ఆపి ఉంటే నాయకులు చర్య తీసుకొని ఇప్పించాలి. ఈరోజు ఏ పార్టీకి లేని యంత్రాంగం మన సొంతం. రెండేళ్లకోసారి సభ్యత్వ నమోదు చేస్తున్నాం. ప్రస్తుతం 1.2 కోట్లమంది సభ్యులు పార్టీకి ఉన్నారు" అని చంద్రబాబు శ్రేణులకు వివరించారు.

# మిరుమిట్లు గొలిపిన శ్రీవారి కల్యాణ వేదిక





వెంకటపాలెం, (చైతన్యరథం): అమరావతిలోని వెంకటపాలెంలో శ్రీ వేంకటేశ్వరస్వామివారి ఆలయ ప్రాంగణంలో శనివారం నిర్వహించిన శ్రీనివాస కల్యాణం సందర్భంగా టీటీడీ ఏర్పాటు చేసిన విద్యుత్ దీపాలంకరణలతో శోభాయమానంగా విరాజిల్లుతోంది. ఆలయం చుట్టూ ఏర్పాటుచేసిన దేవతామూర్తుల విద్యుత్ దీపాల కటౌట్లు భక్తులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. శ్రీవారి ఆలయ ప్రాంగణం చుట్టూ మొత్తం 17 విద్యుద్దీపాల కటౌట్లు ఏర్పాటు చేశారు. వీటిలో దశావతారమూర్తి, ఆభరణాల వేంకటేశ్వరుడు,మహావిష్ణువు,లక్ష్మీ వేంకటేశ్వర స్వామి, స్వామివారి పాదాలు, శంఖుచక్ర నామాలు, పద్మావతి వేంకటేశ్వరుడు, లక్ష్మీదేవి, గోపాలకృష్ణుడు, ఆదిశేషుడు, పద్మావతి ఆనందనిలయం ఉన్నాయి. ప్రవేశద్వారాల వద్ద స్వాగత ఆర్చీలు, రోడ్డుకు ఇరువైపులా 60 ఎల్ఈడి తోరణాలతో శోభాయమానంగా అలంకరించారు.నమూనా ఆలయగోపురం, ఆనందనిలయం, ప్రాకార మండపాన్ని 5 వేల ఫ్లడ్ లైట్లు, ఎల్ఈడీ లైట్లతో అద్భుతంగా అలంకరించారు. దీనికోసం 25 జనరేటర్లు ఏర్పాటు చేశారు. ఎస్వీబీసీ ప్రసారాలు, ఆలయంలో జరిగే కార్యక్రమాల ప్రత్యక్ష ప్రసారాలను భక్తులు తిలకించేందుకు వీలుగా 18 పెద్ద ఎల్ఇడి తెరలను ఏర్పాటు చేశారు.

### సప్త ద్వారాలతో వైకుంఠాన్ని తలపించిన శ్రీవారి కల్యాణవేదిక

వెంకటపాలెం శ్రీవేంకటేశ్వరస్వామివారి ఆలయ ప్రాంగణంలో టిటిడి ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటు చేసిన కల్యాణవేదిక సప్త ద్వారాలు, ఆనంద నిలయంతో వైకుంఠాన్ని తలపిస్తోంది. రంగురంగుల పుష్పాలు, ఫలాలతో చూపరులకు ఆహ్లాదాన్ని పంచుతోంది. చల్లటి సాయంత్రం వేళ శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వరస్వామివారి కల్యాణాన్ని వీక్షించేందుకు వచ్చిన భక్తులు ఫలపుష్పాల అలంకరణ చూసి ముగ్ధులయ్యారు. చెరుకులు, టెంకాయపూత,అరటి ఆకులు, మామిడాకులు, మామిడికాయలు, ఆఫ్రికన్ ఆరంజ్, గ్రీన్ ఆపిల్, రెడ్ ఆపిల్, నలుపు, ఆకుపచ్చ ద్రాక్ష, దోస, మొక్కజొన్న తదితర ఫలాలు, నీలం ఆర్కిడ్, రెడ్ ఆంథూరియం తదితర విదేశీ జాతుల పుష్పాలతో కల్యాణవేదికను అలంకరించారు. సంప్రదాయం ఉట్టిపడేలా 4 టన్నుల సంప్రదాయ పుష్పాలు, 30 వేల కట్ ఫ్లవర్స్, వివిధ రకాల ఫలాలు వినియోగించారు. ఇందులో టీటీడీ ఉద్యానవన విభాగం ఆధ్వర్యంలో బెంగళూరు, హైదరాబాద్‌కు చెందిన అలంకరణ నిపుణులు, టీటీడీ సిబ్బంది దీని కోసం పనిచేశారు.

# శ్రీనివాసుడి కరుణతో స్వర్ణాంధ్ర సాధిద్దాం

రాజధాని అమరావతిలోని వెంకటపాలెం శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో తిరుమల తిరుపతి దేవస్థానం నిర్వహించిన శ్రీనివాస కళ్యాణోత్సవంలో పాల్గొనడం ఎంతో సంతోషాన్ని, సంతృప్తినిచ్చింది. అత్యంత వైభవంగా, కన్నుల పండువగా జరిగిన శ్రీవారి కళ్యాణంతో రాజధాని ప్రాంతంలో ఆధ్యాత్మిక శోభ వెల్లివిరిసింది. ఆ ఏడుకొండలవాడి దయతో అమరావతి... ప్రజలు గర్వించే రాజధానిగా ఆవిష్కృతం కావాలని కోరుకుంటున్నాను. ప్రజలకు మంచి జరిగేలా.... స్వర్ణాంధ్ర లక్ష్య సాధనకు మేంచేస్తున్న కృషి ఫలించేలా శ్రీనివాసుడు కరుణించాలని ప్రార్థించాను. ఎక్స్ పోస్టులో సీఎం చంద్రబాబు నాయుడు



# హత్యారాజకీయాలకు చరమగీతం



అమరావతి, (చైతన్యరథం): చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గం కృష్ణాపురంలో తెలుగుదేశం పార్టీ నేత రామకృష్ణను వైసీపీ వర్గీయులు హత్య చేయడాన్ని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ తీవ్రంగా ఖండించారు. శనివారం ఆయనొక ప్రకటన విడుదల చేస్తూ ఈ అమానవీయ ఘటన పుంగనూరులో వైసీపీ అరాచకాలకు నిదర్శనమన్నారు. వైసీపీ ప్రభుత్వాన్ని ప్రజలు తిరస్కరించి ఇంటికి పంపినా ఆ పార్టీ నేతలకు బుద్ధి రాలేదన్నారు. ఇటువంటి సంఘటనలకు ప్రజాస్వామ్యంలో చోటు లేదన్నారు. ప్రజాస్వామ్య విలువలను పక్కన పెట్టి, భయభ్రాంతులు సృష్టించడం ద్వారా తన నైజాన్ని కొనసాగించాలనే ధోరణిలో ఉన్న పెద్దిరెడ్డి ఆగడాలు సాగనివ్వమన్నారు. బాధిత కుటుంబానికి తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందన్నారు. టీడీపీ ప్రభుత్వం ఇలాంటి హత్య రాజకీయాలను కూకటివేళ్లతో పెకళించేస్తుందన్నారు. నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పల్లా వెల్లడించారు.

# మైమరపించిన 'అన్నమయ్య సంకీర్తనలు' పులకించిన అమరావతి



వెంకటపాలెం శ్రీ వేంకటేశ్వరస్వామివారి ఆలయ ప్రాంగణంలోని శ్రీవారి కల్యాణ వేదిక వద్ద శనివారం సాయంత్రం చెన్నైకి చెందిన ప్రముఖ గాయకులు నిత్యశ్రీ మహదేవన్, ప్రియా సిస్టర్స్ ఆలపించిన సంకీర్తనలతో అమరావతి భక్తులు తన్మయత్వం చెందారు.

నిత్యశ్రీ మహదేవన్ "శ్రీమన్నారాయణ..., తిరుపతి వెంకటరమణ......, శ్రీనివాస తిరువెంకట ముడయనే....., కురై ఒంద్రుమ్ ఇల్లై...., నమో నమో రఘుకుల నాయక....." తదితర కీర్తనలను సుమధురంగా ఆలపించారు.

ఆనంతరం ప్రియా సిస్టర్స్ "మేలుకో శృంగార రాయ...., పిడికిట తలంబ్రాల పెండ్లి కూతురు....ఆదరో పాడరో అప్సరోగణము......, తిరుమల గిరి రాయ....., " కీర్తనలను రసరమ్యంగా ఆలపించారు.

# రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పునరంకితం

- గత ఐదేళ్ల వైసీపీ పాలనంతా విధ్వంసమే
- ఆ విధ్వంసం నుంచి నేడు కూటమి పాలనలో అభివృద్ధి వైపు దూసుకెళ్తున్నాం
- మన ఇల్లు, మన వీధి, మన గ్రామం అన్నట్లు పరిసరాలు శుభ్ర పరుచుకోవాలి
- ప్రకాశం జిల్లా కొండపిలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి
- స్వయంగా జేసీబీ నడుపుతూ చెత్తను తొలగించిన మంత్రి



ప్రకాశం/కొండపి, (చైతన్యరథం): రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పునరంకితమైందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. శనివారం ఉదయం ప్రకాశం జిల్లా కొండపి మండల కేంద్రంలో 'స్వర్ణాంధ్ర-స్వచ్ఛ దివస్'లో భాగంగా 'సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం-పునర్వినియోగ వస్తువులను ప్రోత్సహించండి' అనే థీమ్‌తో నిర్వహించిన స్వర్ణాంధ్ర - స్వచ్ఛ దివస్ ర్యాలీ కార్యక్రమంలో మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి పాల్గొని ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా మంత్రి స్వయంగా జేసీబీ నడుపుతూ చెత్తను తొలగించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.... గత ఐదేళ్ల వైసీపీ పాలనంతా విధ్వంసాలేనని, ఆ విధ్వంసం నుంచి కూటమిపాలనలో అభివృద్ధి వైపు దూసుకెళు త్నామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు విజన్ స్వర్ణాంధ్ర-2047 పై దృష్టి పెట్టడం జరిగిందన్నారు. ఉప ముఖ్యమంత్రి, రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖామంత్రి గారు పల్లె సీమను అభివృద్ధి కోసం ప్రత్యేక కార్యక్రమాన్ని తీసుకొని రాష్ట్ర వ్యాప్తంగా ఒకేసారి గ్రామ సభలు నిర్వహించి పల్లె పండుగ కార్యక్రమాన్ని చేపట్టారు. రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పునరంకితమైందన్నారు. నేడు కూటమి పాలనలో అభివృద్ధి వైపు దూసుకెళ్తున్నామన్నారు. గత వైసిపి పాలనలో గ్రామాల్లో చెత్తాచెదారం, వ్యర్థ పదార్థాలు దర్శనమిచ్చేవని, నేడు పంచాయతీల ద్వారా గ్రామాల్లో చెత్తను సేకరించి డంపింగ్ యార్డుకు తరలిస్తున్నామని మంత్రి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఈ పంచాయతీలో సుమారు 60 లక్షల రూపాయలకు పైబడి సిమెంటు రోడ్లు నిర్మాణాలు చేయడం జరిగిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి గారి ఆదేశాలతో నెలలో ప్రతి మూడో శనివారం అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ఉద్యోగులు స్వచ్ఛందంగా పరిసరాలు శుభ్రపరుచుకోవడం జరుగుచున్నదని, అలాగే ప్రజలు మన ఇల్లు, మన వీధి, మన గ్రామం అన్నట్టు పరిసరాలు శుభ్రపరుచుకోవాలని మంత్రి పిలుపునిచ్చారు. సింగిల్ యూసేజ్ ప్లాస్టిక్‌ని నిషేదిద్దాం, పర్యావరణాన్ని కాపాడుకుందాం అనే నినాదాన్ని ప్రజలంతా పాటించాలని, క్లీన్ కొండపి లక్ష్యంతో ప్రజలు స్వర్ణాంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగస్వాములు కావాలన్నారు. రాష్ట్రం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నా ప్రతినెలా ఒకటవ తేదీ పింఛన్లు ఇస్తున్నామని, గత వైసీపీ పాలనలో ఒక్క నెల పింఛన్ తీసుకోకపోతే ఆ తర్వాత నెల నుంచి వారికి పింఛన్ కట్ అయ్యేదన్నారు. నేడు కూటమి పాలనలో రెండు నెలలు పింఛన్ తీసుకోకపోయినా సరే మూడోనెల అన్నీ కలిపి ఇస్తున్నామని మంత్రి తెలిపారు. జిల్లాలో 2029 నాటికి "అందరికీ గృహనిర్మాణం" అనే లక్ష్యాన్ని సాధించేందుకు, అసంపూర్తిగా ఉన్న గృహ నిర్మాణాలను పూర్తి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీలు, బీసీ లబ్దిదారులకు రూ.50 వేలు, ఎస్టీ లబ్దిదారులకు 75 వేలు, పీవీటీజీ లబ్ధిదారులకు లక్ష రూపాయలు అదనపు ఆర్థిక సహాయం అందిస్తోందన్నారు. గృహ నిర్మాణ లబ్దిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. హౌసింగ్ పెండింగ్ బిల్లులు పార్టీలకు అతీతంగా లబ్ధిదారులకు చెల్లిస్తున్నామని మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి వెల్లడించారు.

చైతన్యరథం

# స్వర్ణాంధ్ర, స్వచ్ఛ ధర్మవరం లక్ష్యంగా ముందుకు సాగుదాం

- ప్రజల భాగస్వామ్యంతో అభివృద్ధి సాధ్యం...
- మంత్రి సత్య కుమార్ యాదవ్



ధర్మవరం, (చైతన్యరథం): పరిశుభ్రతతోనే ఆరోగ్యకరమైన సమాజాన్ని స్థాపించవచ్చునని రాష్ట్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమం వైద్య విద్యాశాఖ మంత్రి వై.సత్యకుమార్ యాదవ్ తెలిపారు. ధర్మవరం పురపాలక సంఘం ఆధ్వర్యంలో గాంధీ సర్కిల్ రైల్వేస్టేషన్ రోడ్డు వద్ద శనివారం ఉదయం స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి సత్యకుమార్ యాదవ్ పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా తొలుత స్వచ్ఛతా ప్రతిజ్ఞను చేయించారు. అనంతరం నూతనంగా ఏర్పాటుచేసిన పార్కులో మంత్రి పలు మొక్కలను నాటారు. కార్యక్రమానికి ప్రక్కనే ఉన్న 19వ వార్డులో మంత్రి పరిసరాల పరిశుభ్రత అవగాహనలో భాగంగా చీపురును చేతపట్టి రోడ్డును ఊడ్చారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ప్రజలను ఉద్దేశించి మంత్రి మాట్లాడుతూ ప్రజల భాగస్వామ్యంతోనే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. పరిసరాల పరిశుభ్రత వల్ల ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించుకోవచ్చునని మంత్రి తెలిపారు. ముఖ్యంగా అత్యంత పరిశుభ్రత ప్రాంతంగా రాష్ట్రంలోనే మొదటిస్థానంలో ధర్మవరంను తీర్చిదిద్దేలక్ష్యంగా ప్రతి ఒక్కరూ సహకరించాలని అలాగే కూటమి ప్రభుత్వం కూడా ఆంధ్రప్రదేశ్‌రాష్ట్రంలో దేశంలో అగ్రగామిగా నిలపాలని దృఢ సంకల్పంతో ఉందని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల ఆరోగ్యాన్ని పరిరక్షించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి తెలిపారు. 2014 సంవత్సరంలో భారత ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో అక్టోబర్ 2న స్వచ్ఛభారత్ ఉద్యమాన్ని ప్రారంభించినట్లు మంత్రి గుర్తుచేశారు. అలాగే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం కూడా ఈ కార్యక్రమానికి ఎంతో్ప్రాధాన్యత కల్పిస్తున్నట్లు మంత్రి తెలిపారు.ధర్మవరం ప్రాంతానికి ఎంతో ప్రత్యేకత ఉందని అందువల్ల ఈ ప్రాంత ప్రజలు సామాజిక బాధ్యతతో ధర్మవరంను సుందర వనంగా తీర్చిదిద్దేందుకు అన్ని విధాల సహకరించాలన్నారు. సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలను చేపట్టడమే తనధ్యేయం అని దీనికై రాబోయే రోజుల్లో అనేక అవగాహన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. గత చాలా కాలంగా ఈ పార్క్ ప్రాంతంలో చెత్త పేరుకుపోవడం వల్ల ఈ ప్రాంతాన్ని సుందరీకరణ చేసి నూతన పార్కుగా ఏర్పాటు చేయడం శుభ పరిణామం ఉన్నారు. ప్రస్తుత పార్కులో ప్రస్తుత పార్కులో సెల్ఫీ పాయింట్ ఏర్పాటు, మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహణ,ప్లాస్టిక్ నిషేధం, స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలపై విస్తృతంగా ప్రజల్లో చైతన్య అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. పరిసరాల శుభ్రత అంటే ప్రభుత్వం, పారిశుద్ధ్య కార్మికుల బాధ్యత అనేఆలోచనను పక్కకు పెట్టి పరిసరాలు శుభ్రంగాఉంచుకుంటే అందరూ ఆరోగ్యంగా ఉంటారన్న భావనపెంపొందించుకోవాలని మంత్రి సూచించారు.డయేరియా,మలేరియా,చికెన్ గున్యా తదితర రోగాల బారిన పడకుండా ఆహ్లాదకరమైన వాతావరణాన్ని నిర్మించుకోవాలని మంత్రి తెలిపారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ, నేచర్ తదితర అనేక సర్వే సంస్థలు కూడా ప్రజల ఆరోగ్య పరిరక్షణపై హెచ్చరిస్తున్నట్లు మంత్రి గుర్తుచేశారు. ప్రభుత్వం ప్రతినెల మూడవ శనివారం నిర్వహించే కార్యక్రమంతోపాటు విద్యార్థులు పరీక్షల అనంతరం వేసవి సెలవుల సమయంలో ప్రతి శనివారం స్వచ్ఛ ఆంధ్రా-స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని మంత్రి పిలుపునిచ్చారు. ఈ దేశం, రాష్ట్రం ఆరోగ్యంగా ఉండాలంటే స్వచ్ఛతకు ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. శుభ్రతను స్వచ్ఛ తను మన జీవితంలో ఒక భాగంగా పరిగణించుకోవాలని మంత్రి పేర్కొన్నారు. పరిశుభ్రతతోపాటు ధర్మవరంలో ప్లాస్టిక్ వాడకం నియంత్రణకు దోహదపడాలన్నారు. రాష్ట్రంలో సుమారు 86లక్షల మెట్రిక్‌టన్నుల చెత్తసేకరణ అలాగే సుమారు 57లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను తొలగించే ప్రయత్నం జరిగిందని మంత్రి తెలిపారు. ధర్మవరంలో గత కొంతకాలంగా సుమారు 57వేల పేరుకుపోయిన చెత్తను తొలగించే క్రమంలో ఎంఆర్‌ఎఫ్ ప్రాజెక్టు రూ.2.కోట్ల 50లక్షలతో డంపింగ్ యార్డ్ వర్మికంపోస్టు ఏర్పాటు చేశామని తద్వారా వచ్చే ఎరువులను ఇలాంటి పార్కులకు పురపాలక సంఘం ఉపయోగించడం పట్ల మంత్రి అభినందించారు. రాష్ట్ర వ్యాప్తంగా 11 కోట్ల 75 లక్షల వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం జరిగిందన్నారు. తద్వారా అక్కాచెల్లెళ్ల ఆత్మగౌరవాన్ని పరిరక్షించడంతోపాటు 93% మంత్రి తెలిపారు. గత పాలకులు ధర్మవరం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంలో అలసత్వం ప్రదర్శించారని మంత్రి అసహనం వ్యక్తం చేశారు. ప్రతిఒక్కరు స్వచ్ఛతను ఒక ఉద్యమ స్ఫూర్తిగా తీసుకొని ఆరోగ్యాన్ని పెంపొందించుకునే విధంగా మన పరి సరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అనంత రం చెత్త సేకరణ కోసం ఏర్పాటు చేసిన తోపుడు బండ్లను పురపాలక సంఘం కార్మికులకు అందించే క్రమంలోవాటిని మంత్రి ప్రారంభించారు. స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛఆంధ్రపై అవగాహన ర్యాలీని మంత్రి జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ మహేష్, మున్సిపల్ కమిషనర్ ప్రమోద్‌కుమార్, పలువురు కూటమి నాయకులు, మహిళలు, జూనియర్, డిగ్రీ కళాశాలల విద్యార్థులు, ప్రజలు స్వచ్ఛంద సేవ సంస్థలు, వ్యాపార వాణిజ్య సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమం.. మా ప్రభుత్వానికి రెండు కళ్లు



- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత
- రూ.75 లక్షలతో పెద్దగువ్వలపల్లి-కల్లుకుంట బీటీ రోడ్డు నిర్మాణానికి మంత్రి భూమి పూజ
- రొద్దంలో రూ.5.75 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టాం
- త్వరలో రూ.2.50 కోట్లతో మరో రెండు బీటీ రోడ్ల నిర్మాణం
- గోకుల షెడ్ల నిర్మాణ పనులు కూడా...
- ఎన్నికల హామీలను నెరవేర్చుతున్న సీఎం చంద్రబాబు : మంత్రి సవిత

పెనుకొండ /రొద్దం, (చైతన్యరథం): అభివృద్ధిని, సంక్షేమాన్ని రెండు కళ్లుగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తోందని , రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత తెలిపారు. కేవలం ఎనిమిది నెలల్లో ఎన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామన్నారు. రొద్దం మండలం పెద్దగువ్వలపల్లి గ్రామం నుంచి కల్లుకుంట క్రాస్ వరకు రూ.75లక్షలతో బీటీ రోడ్డు నిర్మాణానికి శనివారం మంత్రి భూమిపూజచేశారు. ఈసందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, ఎన్నికల హామీల్లో భాగంగా ఇచ్చిన వాగ్దానాలను ఒక్కొక్కటి నెరవేస్తున్నామన్నారు. రొద్దం మండల వ్యాప్తంగా ఇప్పటికే 73పనులు 5కోట్ల 75లక్షల రూపాయలతో పనులు పూర్తి చేశామన్నారు. ఎన్నో ఏళ్లుగా ప్రజల పడుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని, రూ.2.80కోట్లతో చేపట్టిన నల్లూరు నుంచి కల్లుకుంట బ్రిడ్జిపనుల త్వరలో పూర్తికానున్నాయని మంత్రి సవిత వెల్లడించారు.

### రూ.2.50 కోట్లతో మరో రెండు బీటీ రోడ్ల నిర్మాణం

మండలంలో రూ.2.50 కోట్లతో మరో రెండు బీటీ రోడ్లు నిర్మించనున్నట్లు మంత్రి సవిత వెల్లడించారు. రూ.కోటీ 20 లక్షలతో నల్లూరు నుంచి దందేపల్లి క్రాస్ వరకు బీటీ రోడ్డు నిర్మించనున్నామన్నారు. రూ.కోటీ 30 లక్షలతో దొడగట్ట నుంచి డీఆర్ కొట్లాల వరకూ మరో బీటీ రోడ్డు నిర్మించనున్నట్లు వెల్లడించారు. ఎన్నికల హామీల్లో భాగంగా ఇచ్చిన మాటకు కట్టుబడుతూ, పెన్షన్లను రూ.3 వేల నుంచి రూ.4వేలకు పెంచామన్నారు. మహిళలకు మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లను అందజేస్తున్నామన్నారు.ఉచిత ఇసుక విధానాన్ని అమలు చేశామన్నారు. అభివృద్ధిని, సంక్షేమాన్ని సీఎం చంద్రబాబు నాయుడు రెండు కళ్ళుగా చేపట్టారన్నారు.

### మరిన్ని గోకుల షెడ్ల నిర్మాణం

రొద్దం మండల వ్యాప్తంగా 44 గోకుల షెడ్లు నిర్మించామని మంత్రి సవిత వెల్లడించారు. త్వరలో మరిన్ని గోకులాలు నిర్మించనున్నామన్నారు. దొడగట్టలో విద్యుత్ సబ్‌స్టేషన్‌ను త్వరలోనే పూర్తి చేయనున్నట్లు తెలిపారు. రైతులకు నాణ్యమైన కరెంట్ ఇవ్వడమే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. రూ.20 కోట్లతో చేపట్టిన ఎంజేపీ స్కూల్ భవన నిర్మాణ పనులు చురుగ్గా సాగుతున్నాయన్నారు. పేదోడి ఆకలి తీర్చే అన్న క్యాంటీన్లు పున:ప్రారంభించామన్నారు. ఈ కార్యక్రమంలో పలు శాఖల అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 'స్వచ్ఛాంధ్ర'లో స్వచ్ఛందంగా పాల్గొందాం

## రాష్ట్ర బీసీ సంక్షేమశాఖ మంత్రి సవిత పిలుపు



పెనుకొండ, (చైతన్యరథం): స్వచ్ఛ ఆంధ్రా-స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో ప్రజలంతా స్వచ్ఛందంగా పాల్గొనాలని పరిసరాలను రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత పిలుపునిచ్చారు. పెనుకొండ మున్సిపాలిటీ పరిధి దర్గా సర్కిల్లో శనివారం నిర్వహించిన స్వచ్ఛ ఆంధ్రా-స్వచ్ఛ దివస్ సందర్భంగా కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సవిత రోడ్లను శుభ్రం చేశారు. అంతకుముందు కార్యక్రమంలో పాల్గొన్న కూటమి నాయకులు, పట్టణ ప్రజలతో మానవహారంగా ఏర్పడగా మంత్రి వారితో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం మంత్రి సవిత మాట్లాడుతూ,ప్రతి నెలా మూడో శనివారం నిర్వహిస్తున్న స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని ప్రజలంతా పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమ నిర్వహణతో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు వ్యాధులను కూడా నివారించ వచ్చన్నారు. మురుగు కాలువల్లో ఎప్పటికప్పుడు మురుగు తొలగించాలన్నారు. వీధులను శుభ్రపరచడంతో పాటు చెత్త కుప్పలు, రోడ్డులకు ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కలను తొలగించాలన్నారు. ప్లాస్టిక్ వ్యర్థాల తొలగింపుతో పాటు దోమల నివారణకు బ్లీచింగ్, సున్నం చల్లడంతో పాటు తరుచూ ఫాగింగ్ నిర్వహించాలన్నారు. స్వచ్ఛాంధ్ర కార్యక్రమం ద్వారా పరిశుభ్రమైన ఏపీని ఆవిష్కరించాలన్నది సీఎం చంద్రబాబునాయుడు లక్ష్యమని, ఆయన ఆశయ సాధనకు అందరమూ కృషి చేద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు కార్యకర్తలు మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

చైతన్యరథం

# నిరంతర శ్రామికుడు.. నిత్య కృషీవలుడు



- బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి
- 47 ఏళ్ల క్రితం ఇదే రోజున శాసనసభలో తొలి అడుగేసిన బహుదూరపు బాటసారి
- అభివృద్ధి, సంక్షేమానికి చిరునామా మారిన నవ్యాంధ్ర నిర్మాత
- సైబరాబాద్ సృష్టికర్త.. హైటెక్ సిటీ నిర్మాణ ప్రధాత
- నదులను అనుసంధానించిన రైతు జన బాంధవుడు
- రాజధాని అమరావతి నిర్మాణం, ఆంధ్రుల జీవనాడి పోలవరం ప్రాజెక్టు సాధకుడు
- మీడియా సమావేశంలో పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య తదితరులు

అమరావతి(చైతన్యరథం): 47 ఏళ్ల క్రితం నారా చంద్రబాబు నాయుడు ఇదే రోజు శాసనసభలో తొలి అడుగుపెట్టిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాటి నుండి నేటి వరకు పేద,బడుగు బలహీన వర్గాలకు ఆశాజ్యోతిగా.. నవ్యాంధ్ర నిర్మాతగా అప్పుడూ, ఇప్పుడూ, ఎప్పుడూ అన్నట్లుగా అహర్నిశలు పని చేసే అలుపెరుగని నిరంతర శ్రామికుడు చంద్రబాబు రాజకీయ ప్రస్థానం ఆంధ్రుల చరిత్రలో ఒక సువర్ణా ధ్యాయం. ఈ సందర్భంగా శనివారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య, ఎమ్మెల్సీ బీటీ నాయుడు, మాజీ ఎమ్మెల్సీ అశోక్‌బాబు, టీడీపీ నాలెడ్జ్ సెంటర్ ఛైర్మన్ గురజాల మాల్యాద్రి, అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ మాట్లాడారు. ముందుగా టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య మాట్లాడుతూ.. 47 ఏళ్ల క్రితం మార్చి 15, 1978న ఎమ్మెల్యేగా తొలిసారి శాసనసభలో చంద్రబాబు అడుగుపెట్టారు. అప్పటి నుండి రాజకీయాల్లో కొనసాగుతున్నారు. ప్రజా నాయకుడు కావడం వల్లే ఇన్నేళ్లు రాజకీయాల్లో మనగలుగుతున్నారు. ప్రజల మనస్సుల్లో చిరస్థాయిగా ఉన్నారని పేర్కొన్నారు. ప్రజల గుండెల్లో స్థిరమైన స్థానాన్ని దక్కించుకున్నారన్నారు. ప్రజా నాయకుడిగా సుస్థిర స్థానం పొందిన చంద్రబాబు నిండు నీరేళ్లు ప్రజల సేవలో ఉండాలని ఆకాంక్షించారు. నాడు ఉద్యోగ కల్పన యువత భవిష్యత్ కోసం మండు టెండల్లో అమెరికా నడివీధుల్లో నడిచారు. దాని ఫలితమే నేడు సైబరాబాద్‌లో 30 లక్షల మందికి పైగా యువత ఉద్యోగాలు చేస్తున్నారు. ఎక్కువగా ఎస్సీ, బీసీ, మైనార్టీ, రైతు బిడ్డలే ఈ ఉద్యో గాలు చేస్తున్నారు.నాడు విజన్ 2020 అంటే అందరూ నవ్వారు.. నేడు సైబరాబాద్‌ను చూసి నోరెళ్లబెడుతున్నా రని రామయ్య పేర్కొన్నారు. విదేశీ విద్యతో దళిత బిడ్డలను చంద్రబాబు ఉన్నత స్థితికి తీసుకెళ్లారన్నారు. నేడు వారంతా చంద్రబాబుపై చెరగని అభిమానంతో ఉన్నారన్నారు. ఐటీ,సాఫ్ట్ వేర్ ఉద్యోగాలు చేస్తూ లక్షల్లో తమ బిడ్డలు సంపాధించడంపై తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. అంతటి విదేశీ విద్యను జగన్ నిర్వీర్యం చేసి దళితులు,పేదల బిడ్డలకు ఉన్నత విద్యను దూరం చేశాడని ధ్వజమెత్తారు. జన్మభూమి పేరుతో గ్రామాల అభివృద్ధికి కృషిచేసిన చంద్రబాబు పిలుపుతో దిగ్గజ నడుడు అక్కినేని నాగేశ్వరావు లాంటి గొప్ప వ్యక్తులు గ్రామాల అభివృద్ధికి చేయూతనిచ్చారన్నారు. 1996లోనే పచ్చదనం పరిశుభ్రతతో ప్రజల ఆరోగ్య పరిరక్షణకు చంద్రబాబు నాంది పలికారన్నారు.ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం అదే స్ఫూర్తితో స్వచ్ఛ భారత్‌ను అమలు చేస్తోందన్నారు. పేదవాడి ఇంటి ముందుకే పరిపాలనను తీసుకు వచ్చిన ఘనత చంద్రబాబుదన్నారు. అధికారులు ప్రజల కోసం పనిచేయాలనే నమ్మకాన్ని కలిగించిన పాలనా దక్షుడు చంద్రబాబు అన్నారు. 300లకు పైగా ఇంజనీరింగ్ కళాలల ఏర్పాటుకు మార్గం సుగమం చేసి పేద విద్యార్థులకు నైపుణ్య విద్యను దరిచేర్చారన్నారు. పట్టిసీమతో గోదావరి, కృష్ణా నదులను అనుసంధానించి 13 లక్షల ఎకరాలను సాగులోకి తెచ్చిన రైతు బాంధవుడు చంద్రబాబు అన్నారు. డ్వాక్రా గ్రూపులతో మహిళా సాధికారతకు కృషి చేసిన మహిళా పక్షపాతి చంద్రబాబు మాత్రమేనన్నారు. ఇటువంటి గొప్ప నాయకులు రాజీకీయల్లో స్థిరంగా ఉంటేనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందన్నారు.





## ఎమ్మెల్సీ బీటీ నాయుడు మాట్లాడుతూ..

ఏకంగా 47 ఏళ్లు ఒక వ్యక్తి రాజకీయాల్లో మనగలగడం సమకాలీన చరిత్రలో అరుదైన విషయమన్నారు. చంద్రబాబు నాయుడు అంటే గుర్తుకు వచ్చేది అభివృద్ధి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సైబరాబాద్, రింగ్ రోడ్ల నిర్మాణ రూప కర్త చంద్రబాబే. ఒక్క రూపాయి లేకుండా రైతుల నుండి 24 వేల ఎకరాలు సేకరించడం అసాధ్యమైన పని. కాని చంద్రబాబు సాధించారు. అస్తవ్యస్థ రాష్ట్ర విభజనతో రాజధాని లేని రాష్ట్రంలో ప్రపంచ స్థాయి రాజధాని నిర్మాణమే లక్ష్యంగా చంద్రబాబు కంటి మీద కునుకులేకుండా పనిచేస్తున్నారు. పోలవరంను పూర్తి చేసి ఏపీని సస్యశ్యామలం చేసేందుకు నిరంతరం కృషి చేస్తున్నారు. అభివృద్ధి, సంక్షేమంతో పాటు సమాజిక న్యాయం అందించడం చంద్రబాబుకే సాధ్యం. దీనికి ఉదాహరణే ఎమ్మెల్సీ సీట్లలో అన్నీ బడుగు బలహీన వర్గాలకు కేటాయించడం గ్రీష్మ ఎస్సీ, నేను వాల్మీకి, బీదా రవిచంద్ర యాదవ్ బీసీ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తులం. నారా చంద్రబాబు వల్లే బడుగు బలహీన వర్గాల నేతలు ఉన్నత పదవుల్లో ఉన్నారు. చంద్రబాబు పాలనలోనే బడుగు బలహీన వర్గాలకు మేలు జరుగుతుందని అన్నారు.



## మాజీ ఎమ్మెల్సీ అశోక్ బాబు మాట్లాడుతూ..

చంద్రబాబు విజన్‌కు నాటి విద్యుత్ సంస్కరణలే నిదర్శనం. నేడు దేశమంతా ఆ విద్యుత్ సంస్కరణలే అమలవుతున్నాయి. ఐదువేల మెగావాట్ల నుండి దాదాపు 20 వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తిని అందించే స్థాయికి వచ్చామంటే అది చంద్రబాబు వల్లే సాధ్యమయింది. దీన్ని ఆదర్శంగా తీసుకొని కేంద్ర ప్రభుత్వం సూర్యఘర్ పథకాన్ని తీసుకొచ్చింది. రాష్ట్రానికి డ్రిప్ ఇరిగేషన్‌ను తీసుకొచ్చి కరువు కోరల్లో చిక్కుకున్న రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా మార్చిన మహనీయుడు మన ముఖ్యమంత్రి. మైక్రో ఇరిగేషన్, యాంత్రీకరణతో వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చిన ఘనత చంద్రబాబుకే దక్కుతుంది. మహిళలకు ఆస్తి హక్కు కల్పించింది టీడీపీనే.. వారికి ఆర్థిక స్వావలంబన కోసం డ్వాక్రా గ్రూపులను ప్రవేశ పెట్టింది నారా చంద్రబాబు నాయుడే. నేడు దేశం అంతా డ్వాక్రా గ్రూపులు విస్తరించాయి. దాదాపు 60 వేల కోట్ల రూపాయలు డ్వాక్రా గ్రూపుల ద్వారా చలామణీ అవుతున్నాయి. గ్రామాల్లో మహిళలు వారి స్వశక్తితో వారి కాళ్లమీద వారు నిలబడుతున్నారంటే అది చంద్రబాబు కృషి వలనే. చంద్రబాబు పాలనలో దాదాపు 1,80,000 పోస్టులు డీఎస్సీ ద్వారా భర్తీ చేశారు. మళ్లీ మరో 16 వేల పోస్టుల బర్తీకి చర్యలు తీసుకున్నారు. చంద్రబాబు చేసినట్లు ఏ నాయకుడు కూడా ఉద్యోగులకు మేలు చేయలేదు. రాష్ట్రం విడిపోయి ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా నాడు 43 శాతం ఫిట్‌మెంట్ ఇచ్చారు. ప్రసూతి సెలవులు, చైల్డ్ కేర్ లీవ్స్ కాక ఉద్యోగుల విషయంలో అన్ని విధాలుగా చంద్రబాబే మేలు చేశారు. చంద్రబాబు గొప్ప మానవతావాది. ఆయన సీఎం ఆర్ఎఫ్‌కు ఇచ్చిన నిధులు భారతదేశంలో ఏ ముఖ్యమంత్రి ఇవ్వలేదు. దాదాపు 18,00 కోట్లు 2014 -2019లో ఇచ్చారు. ఈ రోజుకు ఈరోజే అనుకునే నాయకుడికి భవిష్యత్ ఉండదు.. నాడు 2020 అంటే అందరూ హేళన చేశారు.. నేడు కేంద్రంతో పాటు అన్ని రాష్ట్రాలు కూడా విజన్ 2047 అంటున్నాయి. చంద్రబాబు నాయుడు అంటే టెక్నాలజీ.. ప్రపంచంలో ఉన్న టెక్నాలజీ అంతా ఆయనకు తెలుసు. టెక్నాలజీని అడ్మినిస్ట్రేషన్‌లో పెట్టి పరిపాలనను సులభతరం చేయడం ఆయన వల్లనే సాధ్యమైంది. ఇటువంటి బహుముఖ ప్రజ్ఞాశాలి ఏపీకి ముఖ్యమంత్రిగా ఉండటం మన అదృష్టం. గొప్ప నాయకుడు చంద్రబాబు నిండు నూరేళ్లు ఆరోగ్యంగా ఉండి రాష్ట్రాన్ని పరిపాలించాలని ఆశిస్తున్నా.

## నాలెడ్జ్ సెంటర్ ఛైర్మన్ గురజాల మాల్యాద్రి మాట్లాడుతూ..

ఇంతవరకు రాష్ట్రంలో 18 మంది ముఖ్యమంత్రులుగా పనిచేస్తే 15 ఏళ్లు ముఖ్యమంత్రిగా ఉన్న వ్యక్తి ఎవరూ లేరు. ఒక్క చంద్రబాబు నాయుడు తప్ప. చంద్రబాబు చేసిన అభివృద్ధి, సంక్షేమం, సామాజిక న్యాయం వలనే ఆయన్ను ప్రజలు గుండెల్లో పెట్టుకున్నారు. విపత్తుల సమయంలో దిక్కు తోచని ప్రజలకు ఆపద్బాంధవడయ్యాడు చంద్రబాబు. పెట్టుబడులను ఆకర్షించి లక్షలాది ఉద్యోగాలు కల్పించే కల్పవృక్షం చంద్రబాబు. చట్టానికి లోబడి సుపరిపాలన అందించే గొప్ప నాయకుడు చంద్రబాబు. అందువలనే ఎవరికీ సాద్యం కానిది 41 ఏళ్లు ఎమ్మెల్యేగా 15 సంవత్సరాలకు పైగా ముఖ్యమంత్రిగా ఉన్నారు. పెట్టుబడులను ఆకర్షించి సైబరాబాద్‌ను నిర్మిస్తే.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని 23 జిల్లాల్లో ఉన్న రైతుబిడ్డలు, రైతు కూలీల బిడ్డలు సాఫ్ట్‌వేర్ ఉద్యోగులుగా లక్షల రూపాయల జీతాలు తీసుకుంటున్నారు. 30 లక్షల మందికి పైగా సైబరాబాద్ ఉద్యోగాలను కల్పిస్తోందంటే ఆ ఘనత చంద్రబాబుదే. చంద్రబాబు అరెస్ట్‌కు వ్యతిరేకంగా నాడు 108 దేశాల్లో మన వారు నిరసనలు తెలిపారంటే.. నాడు విదేశీ విద్యను ప్రోత్సహించి ఉద్యోగ కల్పనకు చంద్రబాబు అందించిన సహకారమే. అందుకు వారు ఆయనపై అభిమానంతో సంఘీభావం తెలిపారంటే వారికి చంద్రబాబుపై ఉన్న కృతజ్ఞతా పూర్వక మమకారం. అదే జగన్ రెడ్డిని అరెస్ట్ చేసి 16 నెలలు జైల్లో పెడితే ఒక్కరు కూడా నిరసన తెలపలేదు ఎందుకు ? చంద్రబాబు అందరికీ ఉపయోగపడిన నాయకుడు చంద్రబాబు కావడం. వారు వీరు అని లేకుండా అన్ని వార్గాల మేలు కోసం కృషి చేసిన వ్యక్తి అందుకే ఆయన అరెస్ట్‌ను అందరూ వ్యతిరేకించి నిరసన తెలిపారు. ప్రజా స్వామ్యబద్ధంగా పరిపాలన చేసే వ్యక్తి, చట్టబద్ధంగా నడుచుకునే వ్యక్తి, ఆయనపై టన్నులు టన్నులు అబద్దాలను ప్రచారం చేసినా వాటిని ప్రజలు తిప్పికొట్టారు. చంద్రబాబు ప్రజలకు చేసిన మేలును గుర్తించి నేడు ప్రజలు ఆయనకు అండగా నిలబడ్డారు.

ప్రజా రాజధాని అమరావతి నిర్మాణం, పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణం, నదుల అనుసంధానం మన భవిష్యత్, మన బిడ్డల భవిష్యత్‌కు మూలమై గొప్ప మలుపు తిప్పే రథచక్రాలు అవుతాయి. ఇటువంటి గొప్ప పనులకు చంద్రబాబే సృష్టి కర్త. ఇలాంటివి ఏ నాయకుడు చేయలేదు. అందుకే చంద్రబాబుకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. చంద్రబాబు నాడు విద్యుత్ ప్లాంట్‌లు నిర్మించి విద్యుత్ ఉత్పతిని పెంచడం వలనే నేడు మనకు కరెంట్ కోతలు లేవు. చంద్రబాబు వలనే నేడు రైతులకు ఉచితంగా కరెంట్ ఇవ్వగలుగుతున్నాం. బీసీ, ఎస్సీ, ఎస్టీలకు ఉచితంగా.. ఆక్వా రైతులకు తక్కువ ధరకే విద్యుత్‌ను అందిస్తున్నామంటే అది చంద్రబాబు వలనే సాధ్యమైంది. రాష్ట్రంలో విద్యుత్ వెలుగులకు ఆధ్యుడు చంద్రబాబే. నాడు చంద్రబాబు చేసిన మేలును ప్రజలకు తెలియనీయకుండా.. దుష్ప్రచారం చేశారు. అందుకే రాజకీయ అస్థిరత ఏర్పడింది. నేడు ప్రజలు ఎంతో ఉన్నతంగా ఆలోచిస్తున్నారు. ప్రతి విషయాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. 80 వేల కిలోమీటర్లకు పైగా రోడ్లను చంద్రబాబు 15 ఏళ్ల పరిపాలనలో నిర్మించారు. గోదావరి - కృష్ణాను పట్టిసీమతో, అలాగే పురుషోత్తపట్నంతో వంశధార నాగావళిని అనుసంధానం చేయడమే కాకుండా బనకచర్ల గోదావరి అనుసంధానంతో రాష్ట్రాన్ని సస్యశామలం చేసి.. రాయసీమను రతనాల సీమగా, ఉత్తరాంధ్రను అభివృద్ధికి చిరునామాగా మార్చేందుకు చంద్రబాబు చేస్తున్న కృషి అనిర్వచనీయం.

వెనుకబడిన ప్రాంతాలకు నీరు ఇచ్చిన అపర భగీరథులు ఎన్టీఆర్, చంద్రబాబులే.. నాడు జలయజ్ఞపేరుతో ధనయజ్ఞం చేసి దోచుకున్నార తప్పా చుక్క నీరు ఇచ్చిన పరిస్థితి లేదు. మోటార్లకు ఉచిత కరెంట్, డ్రిప్‌కు ప్రోత్సాహం అందించిన ఘనత చంద్రబాబుదే.. వీటి వలన ఎక్కువ ప్రయోజనం వెనుకబడిన ఉత్తరాంధ్ర, రాయలసీమలకే కలిగింది. చంద్రబాబు నాయుడు వలనే నేడు అక్కడ అభివృద్ధి కనిపిస్తోంది. రాజశేఖర్ రెడ్డి, జగన్‌రెడ్డి రాయలసీమ ఉత్తరాంధ్రలలో ఖనిజాలను తవ్వుకు తిన్నారే తప్ప

- (మిగతా వివరాలు 13లో)

చైతన్యరథం

# స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్రలో ప్రజలు భాగస్వాములు కావాలి



- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్
- ప్లాస్టిక్ రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు సహకరించండి
- కలెక్టర్ రాజకుమారి గణియా

నంద్యాల, (చైతన్యరథం): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములై పరిశుభ్రమైన రాష్ట్ర నిర్మాణానికి కృషి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె విజయానంద్ పిలుపునిచ్చారు. శనివారం నంద్యాల పట్టణంలోని చిన్నచెరువు కట్ట వద్ద స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర ర్యాలీని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జెండా ఊపి ప్రారంభించారు. స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర జిల్లా ఇంచార్జి స్పెషల్ అధికారి జె నివాస్, ఎమ్మెల్సీ ఇస్సాక్ బాషా, కలెక్టర్ జి. రాజకుమారి, జాయింట్ కలెక్టర్ సి విష్ణు చరణ్, మున్సిపల్ చైర్ పర్సన్ మాబున్నీసా తదితరులు పాల్గొన్నారు

ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ప్రభుత్వ కార్యదర్శి కె విజయానంద్ మాట్లాడుతూ ప్రతినెల మూడో శనివారం స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజలందరినీ భాగస్వామ్యం చేయడంతో పాటు ప్రతి ప్రాంతాన్ని పరిశుభ్రంగా ఉంచే విధంగా చర్యలు తీసుకొంటూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని పరిశుభ్ర రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు వివరించారు. స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో చెత్తాచెదారం తొలగింపు, ప్లాస్టిక్ పేపర్లను తొలగించడం తదితర రకరకాల పరిశుభ్రత పనులు చేపట్టి స్వచ్ఛ ప్రదేశాలుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఇందులో భాగంగానే చిన్నచెరువు కట్టపై ఉన్న చెత్తాచెదారాలను తొలగించడంతోపాటు వాకింగ్ ట్రాక్‌ను మెరుగులు దిద్ది అందుబాటులోకి తీసుకొస్తున్నట్లు వివరించారు. మన పరిసరాల పరిశుభ్రతతో పాటు, మనం పని చేస్తున్న ప్రదేశాలు, మన ఆలోచనలు కూడా పరిశుభ్రంగా ఉండాలని ఆయన సూచించారు. ఎప్పుడైతే అన్ని ప్రదేశాలలో పరిశుభ్రతకు స్థానం కల్పిస్తారో తద్వారా వార్డు, పట్టణం, జిల్లా, రాష్ట్రం పరిశుభ్రంగా ఉంటాయని ప్రధాన కార్యదర్శి స్పష్టం చేశారు. వ్యక్తిగతంగా పరిశుభ్రంగా ఉన్నట్లయితే పరిశుద్ధమైన ఆలోచనలు కూడా పెంపొందించుకోవచ్చన్నారు. ప్రతినెల ఒక కార్యక్రమం చొప్పున ఈ నెలలో "సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం – పునర్వినియోగ వస్తువులను ప్రోత్సహించడం" అనే థీమ్‌పై ప్రజల్లో అవగాహన కల్పించి ప్లాస్టిక్ రహిత సమాజంగా తీర్చిదిద్దాలని ప్రజల్లో విశ్వాసాన్ని నెలకొల్పారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని గ్రామాలు, పట్టణాలలో పరిశుభ్రత కార్యక్రమాలు ముమ్మరం చేసి ప్రజలందరూ పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని అధికారులను సూచించారు. ప్రభుత్వం చేపట్టిన పరిశుభ్రత కార్యక్రమంలో ప్రజలందరూ వడివడిగా అడుగులు వేసి రాష్ట్రాన్ని పరిశుభ్రమైన రాష్ట్రంగా తీర్చిదిద్దాలని ఆయన కోరారు. అంతకుముందు చెరువుగట్టుపై మొక్కలు నాటే కార్యక్రమంలో సిఎస్ పాల్గొని మొక్కలను నాటి నీళ్ళు పోశారు.

కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ స్వర్ణ ఆంధ్ర, స్వచ్ఛ–ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రతి నెలా 3వ శనివారం నెలకొక థీమ్ చొప్పున పరిశుభ్రత కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ఈ నెల"సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం – పునర్వినియోగ వస్తువులను ప్రోత్సహించడం" అనే థీమ్‌పై ప్రజల్లో అవగాహన కల్పించి ప్లాస్టిక్ రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు సహకరించాలని పిలుపునిచ్చారు. అనంతరం కలెక్టర్ ప్రజలందరి చేత స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి ఆర్డీఓ విశ్వనాథ్, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# స్వచ్ఛాంధ్ర సాధనే సీఎం చంద్రబాబు ధ్యేయం

## శాప్ చైర్మన్ అనిమిని రవినాయుడు



విజయవాడ, (చైతన్యరథం): అత్యంత పరిశుభ్ర రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్ది దేశంలోనే అగ్రగామిగా నిలపాలనేది సీఎం నారా చంద్రబాబునాయుడు లక్ష్యమని శాప్ చైర్మన్ అనిమిని రవినాయుడు వెల్లడించారు. ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో శనివారం నిర్వహించిన స్వర్ణాంధ్ర–స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాప్ అధికారులు, సిబ్బంది, పారిశుద్ధ్య సిబ్బందితో పరిసరాల పరిశుభ్రతపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా శాప్ చైర్మన్ మాట్లాడుతూ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు ఆదేశానుసారం స్వచ్ఛ ఆంధ్ర డ్రైవ్ కార్యక్రమంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, పురపాలక, పట్టణాభివృద్ధి శాఖలు కీలకంగా వ్యవహరిస్తున్నాయన్నారు. పర్యావరణ పరిరక్షణ అంశంలో సామాజిక దృక్పథాన్ని ప్రోత్సహించడం, పరిశుభ్రమైన వాతావరణం ద్వారా ప్రజారోగ్య పరిరక్షణ, పర్యావరణంపై కాలుష్య ప్రభావాన్ని తగ్గించడం స్వచ్ఛాంధ్రలో భాగమన్నారు. పర్యాటకులు, యాత్రికులను, పెట్టుబడిదారులను ఆహ్వానించే విధంగా ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించడం, ఆర్థిక ప్రయోజనాలను మెరుగుపర్చడం భావితరాలకు పర్యావరణ పరిశుభ్రతపై అవగాహన కల్పించడమే స్వచ్ఛాంధ్ర లక్ష్యమన్నారు. సీఎం ఆశయాలకు అనుగుణంగా ఆంధ్రప్రదేశ్ క్రీడాప్రాధికార సంస్థ కూడా స్వచ్ఛత విషయంలో ముందడుగు వేయాల్సి ఉందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న క్రీడాప్రాంగణాలు, ఆయా జిల్లాల పరిధిలోని డీఎస్‌ఏలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందన్నారు. తద్వారా క్రీడాకారులకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని నెలకొల్పగలమన్నారు. ఆహ్లాదకరమైన వాతావరణం ఎప్పుడైతే ఏర్పడుతుందో అప్పుడే క్రీడాకారులైనా, ప్రజలైనా, మనమైనా మన పనులను ఏకాగ్రతతో నిర్వర్తించి సత్ఫలితాలను సాధించగలమని వివరించారు. మనం కూడా పూర్తి స్థాయిలో సహకరించి స్వచ్ఛ ఆంధ్రను సాధించడంలో భాగస్వాములవుదామని పిలుపు నిచ్చారు. ఈకార్యక్రమంలో శాప్ ఏవో వెంకటరమణ నాయక్, టీఎస్ఓ రమణమ్మ, ఈఈ ఎమ్. సిద్ధయ్య, డీఎస్డీఓలు, సూపరింటెండెంట్లు పాల్గొన్నారు.

# పకడ్బందీగా ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ క్రీడలు

- శాప్ చైర్మన్ అనిమిని రవినాయుడు వెల్లడి
- క్రీడల నిర్వహణపై శాప్, వీఎంసీ సిబ్బందికి దిశానిర్దేశం
- ఐజీఎంసీ, దండమూడి స్టేడియాల్లో విస్తృతంగా ఏర్పాట్లు
- పక్కా ప్రణాళికలతో పటిష్ట చర్యలు



విజయవాడ, (చైతన్యరథం): రాష్ట్ర విభజన తర్వాత ఏపీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన శాసనసభ్యులు, శాసనమండలి సభ్యుల క్రీడలను సమర్థవంతంగా నిర్వహించేందుకు పక్కా ప్రణాళికలతో పటిష్ట ఏర్పాట్లు చేస్తున్నామని శాప్ చైర్మన్ అనిమిని రవినాయుడు పేర్కొన్నారు. ఈనెల 18, 19, 20వ తేదీల్లో విజయవాడలోని ఇందిగాంధీ మున్సిపల్ కార్పొరేషన్ స్టేడియం, డాక్టర్ దండమూడి రాజగోపాల్ ఇండోర్ స్టేడియాల్లో జరిగే క్రీడలకు సంబంధించి చేపడుతున్న ఏర్పాట్లను శాప్, వీఎంసీ అధికారులతో కలిసి శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో నిర్వహించే క్రికెట్, వాలీబాల్, టెన్నికాయిట్, త్రోబాల్, టెన్నిస్, కబడ్డీ, థగ్గవార్, అథ్లెటిక్స్ 100 మీటర్ల కోర్టులను పరిశీలించారు. అలాగే డాక్టర్ దండమూడి ఇండోర్ స్టేడియంలో నిర్వహించే షటిల్ బ్యాడ్మింటన్, టేబుల్ టెన్నిస్ కోర్టులను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం క్రీడల ఏర్పాట్లకు సంబంధించి వీఎంసీ అధికారులకు, శాప్ అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. క్రీడల నిర్వహణపై అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు గారు, క్రీడాశాఖమంత్రి రాంప్రసాద్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారిస్తున్నారని, ఏర్పాట్ల విషయంలో ఎలాంటి తప్పిదాలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా ప్రజాప్రతినిధులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా పకడ్బందీగా, సమర్థవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. శాప్, వీఎంసీ అధికారులు సమన్వయం చేసుకుని ఏర్పాట్లను పూర్తిచేయాలన్నారు. కార్ పార్కింగ్, తాగునీరు, లైటింగ్, టాయిలెట్లు, వేదికలు, గ్యాలరీల ఏర్పాట్ల విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు చేపట్టాలన్నారు. ఏర్పాట్ల విషయంలో ఎలాంటి అలసత్వం వహించకుండా విధులు నిర్వర్తించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శాప్ ఏఓఆర్. వెంకటరమణ నాయక్, శాప్ అధికారులు, వీఎంసీ ఇంజినీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

# నిరంతర శ్రామికుడు.. నిత్య కృషీవలుడు

(12వ పేజీ తరువాయి)

అక్కడ వారు చేసిన అభివృద్ధి శూన్యం. వీరి వల్ల ఆ ప్రాంతాలు మరింత వెనుకబడ్డాయి. నేడు ఐదు లక్షల కోట్ల పెట్టుబడుల ఆకర్షణతో 5 లక్షల13 వేల మందికి ఉద్యోగాలు కల్పించారు. పెట్టుబడుల ఆకర్షణకు చంద్రబాబు కేంద్రబిందువు. పది రూపాయలు ఇచ్చి 100రూపాయలు కొట్టేసిన మోసకారి సంక్షేమాన్ని అమలు చేసిన వ్యక్తులు జగన్‌రెడ్డి ఆయన తండ్రే. మోసకారి సంక్షేమంతో పేదలు వారి సొంతకాళ్లపై నిలబడకుండా చేశారు. చంద్రబాబు నాయుడు ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్‌తో ఇన్నోవా కారుకు వారిని ఓనర్‌ను చేస్తే జగన్‌రెడ్డి దాన్ని రద్దు చేశాడు. ఎస్సీ, ఎస్టీలు బాగు పడితే వారి పెత్తనం చెల్లదని.. వారికి విదేశీ విద్యను దూరం చేశాడు జగన్‌రెడ్డి. భూమి కొనుగోలు పథకం, ఆదరణ పథకంతో పాటు ఎన్నో సంక్షేమ పథకాలు ఇచ్చి బీసీ, ఎస్సీ, ఎస్టీలు వారి కాళ్లమీద వాళ్లు నిలబడేలా చంద్రబాబు చేస్తే.. వాటిని రద్దు చేసి వారి సబ్ ప్లాన్ నిధులను దారి మళ్లించిన మోసగాడు. జగన్‌రెడ్డి. నేడు వాటిని దారిమళ్లించకుండా సబ్ ప్లాన్ నిధులు పేదలకే అందిస్తున్న నిజమైన సంక్షేమ సారథి చంద్రబాబు. పంచాయతీలు దేశ ప్రగతికి పట్టుకొమ్మలు.. పంచాయతీలు, మున్సిపాలిటీలు, స్థానిక సంస్థలకు నిధులు విధులు ఇస్తే అదే నిజమైన వికేంద్రీకరణ. కేంద్ర ప్రభుత్వం పంచాయతీలకు మున్సిపాలిటీలకు రూ.15వేల కోట్లు ఇస్తే దాన్ని దారి మళ్లించి తినేశారు. వికేంద్రీకరణ పేరుతో మూడు ముక్కలాట ఆడి రెచ్చగొట్టే పనిచేశాడు. నిజమైన వికేంద్రీకరణకు జగన్ రెడ్డి శత్రువు. నిజంగా వికేంద్రీకరణ కోరుకుంటే పంచాయతీలు, మున్సిపాలిటీలు స్థానిక సంస్థలకు తాను నిధులు ఇవ్వకపోగా.. కేంద్రం ఇచ్చిన నిధులు ఎందుకు దారిమళ్లిస్తాడు? చంద్రబాబు పాలనలో నేడు రోడ్లు అద్దంలా మెరుస్తున్నాయి. వీధుల్లో లైట్లు మిరుమిట్లు గొల్పుతున్నాయి. పేదల కాలనీల్లో అన్ని మౌలిక సదుపాయాలు అందుబాటులోకి వస్తున్నాయయి. నాడు ల్యాండ్, శ్యాండ్, వైన్, మైన్ అంటూ దేన్నీ వదలకుండా చివరకు రేషన్‌ను కూడా దోచుకున్నారు. అందుకే అభివృద్ధి ప్రదాత చంద్రబాబుకు ప్రజలు పట్టం కట్టారు. ప్రజలు వైసీపీ మోసాన్ని పసిగట్టి.. రాజకీయ అస్థిరత లేకుండా చంద్రబాబు పాలనను స్థిరంగా కొనసాగించి రాష్ట్రాభివృద్ధికి మన పిల్లల భవిష్యత్తుకు సహకరించాలని కోరుకుంటున్నా.

**పాతర్ల రమేష్ మాట్లాడుతూ..**

జగన్‌రెడ్డి పాలన అంతా అరాచకమే..నాడు రాష్ట్రంలో అభివృద్ధి అట్టడుగుకు చేరింది. సాగునీటి ప్రాజెక్టులను పాతాళానికి నెట్టారు. రైతుల శ్రేయస్సును దెబ్బదీశారు.ప్రజాసంక్షేమాన్ని విస్మరించారు. ప్రజలను పన్నుల పేరుతో బాధపెట్టారు. నేడు చంద్రబాబు పాలనలో ప్రజలు సంతోషంగా ఉన్నారు. అభివృద్ధి పరుగులు పెడుతోంది.నదుల అనుసంధానానికి చంద్రబాబు కృషి ఆదర్శనీయం. చంద్రబాబు పాలనలో ప్రాజెక్టులు పూర్తై రాష్ట్రం సుభిక్షంగా మారుతుంది. పరిశ్రమలు నెలకొని యువతకు ఉద్యోగ ఉపాధిఅవకాశాలు దక్కుతాయి. రాష్ట్రం ఆర్థికంగా పుంజుకుంటుంది. ప్రజలు మంచి ప్రభుత్వం వైపు ఉండాలి. ప్రజా శ్రేయస్సుకు ఏవరు మేలో ప్రజలే ఆలోచించుకోవాలి. మోసాలు అబద్ధాలను నమ్మితే ఊబిలో పడతారు. వైసీపీ మోసాలకు ఎంత వీలైతే అంత దూరంగా ఉండాలి. ప్రజా క్షేమాన్ని కాంక్షించే చంద్రబాబుకు అండగా ఉండాలి.

## ప్రజా సమస్యల పరిష్కరమే మా లక్ష్యం : ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు

విజయనగరం (చైతన్యరథం): ప్రజా సమస్యల పరిష్కరమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని టీడీపీ ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు వ్యాఖ్యానించారు. శనివారం విజయనగరం పార్లమెంట్ పరిధిలోని ఉన్న ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. సమస్యలపై గ్రీవెన్స్ నిర్వహించి, అనంతరం నాయకులు, కార్యకర్తలు నుండి పలు రకాల అంశాలపై వినతిపత్రాలు స్వీకరించి, సత్వర పరిష్కార దిశగా సంబంధిత అధికారులతో మాట్లాడి, అనంతరం పార్టీ కార్యాలయంలో పార్టీ కార్యకలాపాలపై నాయకులతో, కార్యకర్తలతో సమావేశమైయారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిందని, రాష్ట్రాన్ని తిరిగి పున: నిర్మించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజా సమస్యలు పరిష్కరించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటానని అప్పలనాయుడు అన్నారు.



## బహిరంగ మలవిసర్జనను నియంత్రించి గ్రామాభివృద్ధికి సహకరించండి



పార్వతీపురం (చైతన్యరథం): సమాజంలోని ప్రజలంతా బహిరంగ మలవిసర్జనను నియంత్రించి గ్రామాల అభివృద్ధికి బాటలు వేయాలని నియోజకవర్గ ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర పిలుపునిచ్చారు. పార్వతీపురం మండలంలోని బాలగొడబ గ్రామంలో ఆయన స్వర్ణాంధ్ర -స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్నారు. అక్కడి ప్రజలతో ఆయన మాట్లాడుతూ... ప్రజలంతా బహిరంగ మలవిసర్జనకు వెళ్ళకుండా ఉండాలని, వారితో పాటు వారి పిల్లలను సైతం ఇంట్లో టాయిలెట్లను ఉపయోగించుకునేలా ప్రోత్సాహించాలన్నారు. నేటి విద్యార్థులే రేపటి పౌరులుగా కొనసాగే అవకాశం ఉందని, అందువల్ల అందరూ ఆరోగ్యంగా ఉండేందుకు విద్యార్థులే గృహ పరిసరాలను శుభ్రంగా ఉంచాలన్నారు. ఇలా చేస్తే ప్రజలకు డయారియా గానీ, మలేరియా గానీ సోకకుండా ఆరోగ్యవంతంగా ఉంటారన్నారు. గృహాల్లోని తడి, పొడి చెత్తను వేరు చేసి ఇంటికి వస్తున్న పారిశుద్ధ కార్మికులకు అందజేసి చెత్త నుంచి సంపదను పొందేందుకు కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంపై ఆయన ప్రజలతో కలిసి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పలాస కిడ్నీ సెంటర్‌లో మెరుగైన వైద్య సేవలు

### •నూతన డయాలసిస్, ఎక్స్‌రే యూనిట్లను ప్రారంభించిన కేంద్ర, రాష్ట్ర మంత్రులు



పలాస (చైతన్యరథం): పలాస-కాశీబుగ్గలోని కిడ్నీ రీసెర్చ్ సెంటర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన ఎనిమిది డయాలసిస్ యూనిట్లు, ఒక ఎక్స్-రే యూనిట్‌ను కేంద్ర పౌర విమానయానశాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు, వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, స్థానిక ఎమ్మెల్యే గౌతు శిరీష హాజరయ్యారు. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఐఓసిఎల్) సిఎస్ఆర్ నిధులతో రూ.67.50 లక్షల విలువైన ఎనిమిది డయాలసిస్ యూనిట్లు, ఆంధ్ర వైద్య కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం ఉత్తర అమెరికా, గౌతు లచ్చన్న బలహీన వర్గాల సంస్థ 'గ్లో' వారి ఆర్థిక సహకారంతో రూ. 15.00 లక్షల విలువైన మరో రెండు డయాలసిస్ యూనిట్లు ఒకే రోజు ప్రారంభించబడ్డాయి. వీటితో పాటు ఒక నూతన ఎక్స్-రే యూనిట్ కూడా అందుబాటులోకి వచ్చింది. ఈ నూతన సౌకర్యాల వల్ల పలాస-కాశీబుగ్గ ప్రాంతంలోని కిడ్నీ వ్యాధిగ్రస్తులకు మరింత మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని రామ్మోహన్ నాయుడు ఈ సందర్భంగా పేర్కొన్నారు. డయాలసిస్ కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం తప్పుతుందని, ఎక్స్-రే యూనిట్ అందుబాటులోకి రావడం వల్ల రోగ నిర్ధారణ ప్రక్రియ వేగవంతం అవుతుందని, ఈ సౌకర్యాల ఏర్పాటుకు సహకరించిన ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్, ఆంధ్ర వైద్య కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం ఉత్తర అమెరికా మరియు గౌతు లచ్చన్న బలహీన వర్గాల సంస్థ 'గ్లో' ప్రధాన కార్యదర్శి వెంకన్న చౌదరిలకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆసుపత్రి ఆవరణలోనే కిడ్నీ రీసెర్చ్ సెంటర్‌కు సంబంధించిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ను ఆయన ఆసక్తిగా తిలకించారు. పలు కీలక అంశాలపై సూచనలు చేశారు.

## ఘోర రోడ్డు ప్రమాదం... ఒకే కుటుంబానికి చెందిన నలుగురు మృతి




శ్రీకాకుళం (చైతన్యరథం): లావేరు మండలం బుడుమూరు జాతీయ రహదారిపై ఘోర రోడ్డుప్రమాదం సంభవించింది. కారు, ద్విచక్రవాహనం ఢీకొన్న ప్రమాదంలో నలుగురు ప్రాణాలు కోల్పోయారు. మృతులంతా శ్రీకాకుళం జిల్లాకే చెందిన వారిగా పోలీసులు గుర్తించారు. శ్రీకాకుళం జిల్లా పాతపట్నం మండలం లోగిడి గ్రామానికి చెందిన ఓ కుటుంబం పని నిమిత్తం విశాఖపట్నానికి కారులో బయలుదేరింది. అయితే బుడుమూరు వద్దకు రాగానే ప్రమాదవశాత్తూ కారు, బైక్ ఢీకొన్నాయి. దీంతో ఒక్కసారిగా కారు అదుపుతప్పి పల్టీలు కొట్టింది. ఈ ప్రమాదంలో ద్విచక్ర వాహనదారుడు, కారులో ప్రయాణిస్తున్న మహిళ, ఆమె ఇద్దరి కుమారులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ద్విచక్రవాహనాన్ని ఓవర్ టేక్ చేసే సమయంలోనే ప్రమాదం జరిగి ఉండవచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. కాగా, మృతివార్త విన్న లోగిడి గ్రామస్థులు, బాధిత కుటుంబసభ్యులు, బంధువులు తీవ్ర శోకసంద్రంలో మునిగిపోయారు.

## అక్రమ కాంక్రీట్ నిర్మాణల తొలగింపు

విశాఖ జిల్లా భీమిలి బీచ్ లో విజయసాయిరెడ్డి కుమార్తె నేహా రెడ్డి అక్రమ కాంక్రీట్ నిర్మాణాలను కూల్చివేయాలని ఏపీ హైకోర్టు ఆదేశించిన విషయం తెలిసిందే. అప్పట్లో టౌన్ప్లానింగ్ అధికారులు పైపైన నిర్మాణాలను తొలగించి మమ అనిపించారు. పాక్షికంగా తొలగిచడంపై జనసేన కార్పొరేటర్ పీతల మూర్తియాదవ్ మరో మారు హైకోర్టును ఆశ్రయించారు.

అక్రమ నిర్మాణాలు పూర్తిగా తొలగించాలని అధికారులను ఆదేశించింది. నిర్మాణాల తొలగింపునకు అయ్యే ఖర్చును నేహారెడ్డి నుంచి వసూలు చేయాలని ఉన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో స్పందించిన టౌన్ ప్లానింగ్ అధికారులు.. బీచ్ సందర్శకులకు ఇబ్బంది లేకుండా కట్టడాలు తొలగిస్తున్నారు.

## ప్లాస్టిక్ రహిత పలాస లక్ష్యం



పలాస (చైతన్యరథం): వాతావరణంలో చోటుచేసుకుంటున్న తీవ్రమైన మార్పులకు ప్రధాన కారణం మనమేనని, మనం విచ్చలవిడిగా వాడి పారేసే ప్లాస్టిక్ భూతంలా మారి పర్యావరణాన్ని నాశనం చేస్తోందని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు అన్నారు. ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా తగ్గించి, ప్లాస్టిక్ భూతాన్ని తరిమికొట్టాలని ఆయన ప్రతి ఒక్కరికీ విజ్ఞప్తి చేశారు. స్వచ్ఛ ఆంధ్ర, స్వర్ణ ఆంధ్ర జిల్లా కార్యక్రమంలో భాగంగా పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ జీడిపిక్క బొమ్మ సెంటర్లో జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ, పలాసను వ్యాపార, విద్యా కేంద్రంగా అభివృద్ధి చేస్తామని, రూ.120 కోట్లతో పూండి-డోల రోడ్డు, పలాసలో కేంద్రీయ విద్యాలయం, విమానాశ్రయం, రూ.48 కోట్లతో రైల్వే ఓవర్ బ్రిడ్జి వంటి అభివృద్ధి పనులు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. పలాస చాలా చైతన్యవంతమైన ప్రాంతమని, ఇక్కడి ప్రజలకు ఏ కష్టం వచ్చినా తమ కుటుంబం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు మాట్లాడుతూ, స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రూపకల్పన చేశారని, అన్ని గ్రామాలు, పట్టణాలు, నగరాలు పరిశుభ్రత పట్ల చిత్తశుద్ధిని నిరూపించుకుంటున్నాయని అన్నారు. పలాస-కాశీబుగ్గ మంచి నీటి కష్టాలు తీర్చేందుకు ఆఫ్షోర్ నిర్మాణం త్వరితగతిన పూర్తి చేస్తామని, రూ.90 కోట్లు ప్రస్తుత బడ్జెట్లో కేటాయించామని చెప్పారు. పలాస రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి 100 శాతం నిధులు కేంద్రం నుంచే తీసుకురావడంలో కృషి చేసిన కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడును అభినందించారు. జిల్లా ప్రత్యేక అధికారి శశి భూషణ్ కుమార్ మాట్లాడుతూ, జిల్లా సమగ్ర అభివృద్ధికి ప్రజాప్రతినిధులతో కలిసి రోడ్ మ్యాప్ రూపొందిస్తున్నామని తెలిపారు. జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ మాట్లాడుతూ, ప్రతి ఇల్లు, ప్రతి వీధి శుభ్రంగా ఉన్నప్పుడే ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించడం సాధ్యమవుతుందని చెప్పారు. పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష మాట్లాడుతూ, వేసవిలో మున్సిపాలిటీకి నీటి కష్టాలు తీర్చిన మంత్రులకు, జిల్లా యంత్రాంగానికి కృతజ్ఞతలు తెలిపారు. పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతామని అన్నారు.

కార్యక్రమంలో భాగంగా, మంత్రులు ఇంటింటికి చెత్త సేకరణ కార్యక్రమాన్ని పరిశీలించారు. పలాస సిహెచ్సి ఎదుట రోడ్డును స్వయంగా శుభ్రం చేశారు. చెత్త నుంచి ఎరువు తయారీ విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. అనంతరం స్టాళ్లను సందర్శించారు. మహిళలకు జ్యూట్ సంచులను ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో అందరూ స్వచ్ఛత ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, ఎస్పీ కెవి మహేశ్వర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు, ఆర్డీవో గ్రంథి వెంకటేష్, డిఆర్డిఏ పిడి కిరణ్ కుమార్, జిల్లా పంచాయతీ అధికారి భారతి సౌజన్య, మున్సిపల్ కమిషనర్ ఎన్ రామారావు తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ నిర్మూలన కోసం విశాఖపట్నంలో స్వచ్ఛ ఆంధ్ర




విశాఖపట్నం (చైతన్యరథం): స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా, ప్లాస్టిక్ నిర్మూలనను ప్రోత్సహిస్తూ శనివారం విశాఖపట్నం 75వ వార్డులో, అలాగే 66వ వార్డులో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు, గాజువాక శాసనసభ సభ్యులు పల్లా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో, ఇన్‌ఛార్జ్ గోమాడ వాసు, కార్పొరేటర్, జోన్-6 కమీషనర్, ఇతర ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, మరియు స్థానిక ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు. పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇచ్చి విశాఖపట్నంను సుందర నగరంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్లాస్టిక్ వ్యర్థాలను తగ్గించేందుకు ఈ కార్యక్రమం చేపట్టారు. పర్యావరణ పరిరక్షణలో ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరం. స్వచ్ఛతపై అవగాహన పెంచుతూ, నిత్యం ఉపయోగించే ప్లాస్టిక్‌ను తగ్గించే దిశగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని నేతలు పిలుపునిచ్చారు. "పరిశుభ్ర విశాఖ - సుందర విశాఖ" లక్ష్యంగా ముందుకు సాగుతూ, ప్లాస్టిక్ నిర్మూలనలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యమవ్వాలని పల్లా శ్రీనివాసరావు కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు ఎన్డీయే కూటమి నేతలు పాల్గొన్నారు.

## మీ ఆరోగ్యమే ముఖ్యం... జీవన శైలిని మార్చుకుందాం

● స్వచ్ఛత మన బాధ్యత, ఆరోగ్యకర సమాజం మన లక్ష్యం : బొడ్డు




రాజనగరం (చైతన్యరథం): స్వర్ణ ఆంధ్రా, స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా శనివారం కోరుకొండ మండలం బూరుగుపూడి గ్రామంలో రుడా చైర్మన్, రాజనగరం నియోజకవర్గ ఇన్‌ఛార్జ్, రాష్ట్ర కార్యదర్శి బొడ్డు వెంకటరమణ చౌదరి పాల్గొని ప్రజలకు పరిశుభ్రత ప్రాముఖ్యతను వివరిస్తూ, ప్రతిఒక్కరూ తమ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని పిలుపునిచ్చారు. పర్యావరణ పరిరక్షణతోనే మెరుగైనన ఆరోగ్యవంతమైన సమాజం నిర్మాణమౌతుందని దానికి మనం అందరం కట్టుబడి ఉండాలని కోరారు. ప్రజలు అందరూ కూడా గ్రామంలో ప్లాస్టిక్ వాడకం వల్ల క్యాన్సర్ బారిన పడే ప్రమాదం ఉందని అందుకే ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని ప్రతి ఒక్కరు దీనికి తగిన అవగాహన తెచ్చుకుని... ప్రజల్లో చైతన్యం రావాలని ఆయన కోరారు. డ్రైనేజీలు ప్లాస్టిక్ వ్యర్థాలతో ఉంటున్నాయని దానికి మన ఆరోగ్యం పాడవుతుందని, మన పరిసర పరిసరాలు శుభ్రతగా ఉంచుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ కూడా భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని మానవ మనుగడ అంతరించిపోకుండా ఆలోచించి ప్లాస్టిక్ నిర్మూలన వైపుకు అడుగు వేద్దాం! "పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేద్దాం!" పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్‌ను నిర్మూలిద్దాం... పర్యావరణాన్ని కాపాడుదాం

● "స్వచ్ఛ్ దివాస్... స్వచ్ఛ్ఆంధ్ర" కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్



రాజమహేంద్రవరం (చైతన్యరథం): ప్లాస్టిక్‌ను నిర్మూలించి పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన మనపై ఉందని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. స్థానిక పుష్కరాల రేవు వద్ద జరిగిన "స్వచ్ఛ్ దివాస్... స్వచ్ఛ్ఆంధ్ర" కార్యక్రమానికి ఆయన ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ, కలెక్టర్ పి ప్రశాంతి, ప్రత్యేక అధికారి ప్రవీణ కుమార్, కమిషనర్ కేతన్ గర్గ్, ఎస్పీ నరసింహా కిషోర్ తదితరులతో కలిసి హాజరై సంతకాలు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ "స్వచ్ఛ ఆంధ్ర" కోసం అందరూ కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్లాస్టిక్ వినియోగానికి మనమంతా దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. "మన దేశం పరిశుభ్రంగా ఉండాలని గాంధీజీ తపించారని, ప్రధాని మోదీ సారథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు స్వచ్ఛ భారత్ కార్యక్రమం చేపట్టారన్నారు. పరిశుద్ధ్య సాధన దిశగా మనమంతా చేతులు కలపాలన్నారు. మన ఇంటిని ఎంత పరిశుభ్రంగా ఉంచుకుంటామో సమాజాన్ని కూడా అదే రీతిలో చూడాలన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే మనం ఆరోగ్యంగా ఉంటామన్నారు. స్వచ్ఛ ఆంధ్ర కోసం మనమంతా సేవకులుగా పనిచేసి.. సమాజహితం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన వివిధ స్టాల్స్‌ను సందర్శించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## రోడ్లు ఊడ్చిన ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు



గోపాలపురం (చైతన్యరథం): ప్రతి నెలా మూడో శనివారం విధిగా నిర్వహిస్తున్న స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు వ్యాఖ్యానించారు. శనివారం ద్వారకా తిరుమలలో నిర్వహించిన స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొని రోడ్లను శుభ్రం చేశారు. వ్యాధులను అరికట్టడానికి, ఆరోగ్యాన్ని రూపొందించుటకు పరిశుభ్రమైన వాతావరణాన్ని కల్పించడానికి, మురుగునీరు పోవడానికి సైడ్ కాలువలు శుభ్రపరుచుట, వీధులను శుభ్రపరుచుట, చెత్త కుప్పలు తొలగించుట, గ్రామాలలోని రోడ్లులకు ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కలను తొలగించుట, అంటువ్యాధులు ప్రబలకుండా నివారణ చర్యలు చేపట్టడం, ప్లాస్టిక్ వ్యర్ధాల నిర్వహణ, బ్లీచింగ్, సున్నం నిల్వ చేసుకొనుట దోమల నివారణకు చర్యలు చేపట్టాలన్నారు.

# మన్యం జిల్లాలో విజృంభిస్తున్న విషజ్వరాలు



పార్వతీపురం(చైతన్యరథం): మన్యం జిల్లాలో విషజ్వరాలు విజృంభిస్తున్నాయి. వైరల్ ఫీవర్స్‌తో గిరిజనులు అవస్థలు పడుతున్నారు. ప్రతి గ్రామంలో వైరల్ విష జ్వరాలతో ఇబ్బందులు పడుతున్నారు. చికిత్స కోసం ఆసుపత్రికి వెళ్తే అక్కడ కూడా బెడ్స్ ఖాళీ లేక ఇక్కట్లు తప్పడం లేదు. జిల్లాలో ప్రబలిన విష జ్వరాలతో గిరిజనులు హడలెత్తుతున్నారు. సహజంగా వర్షాకాలంలో విజృంభించే విష జ్వరాలు ఇప్పుడు మండుటెండల్లో తాండవిస్తున్నాయి. గ్రామాల్లో వైరల్ ఫీవర్స్‌తో మలేరియా వంటి జ్వరాలు అధికంగా ఉన్నాయి. రోగుల సంఖ్య పెరగడంతో ప్రభుత్వ ఆసుపత్రులు కిటకిటలాడుతున్నాయి. సిబ్బందికి వైద్య సేవలు అందించడం కూడా కష్టతరంగా మారుతుంది. గుమ్మ లక్ష్మీ పురం మండలం తాటికొండతో పాటు పలు గ్రామాల్లో జ్వరాల బారిన పడ్డారు గిరిజనులు. పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు అధికారులు ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేసినా ప్రయోజనం ఉండటం లేదు. ప్రభుత్వ ఆసుపత్రిలో జాయిన్ అయితే అక్కడ కూడా బెడ్స్ ఖాళీ లేక అవస్థలు తప్పడం లేదు. ఒకే బెడ్‌పై ఇద్దరు ముగ్గురు రోగులు చికిత్స పొందుతున్నారు. కొందరికి బెడ్స్ ఖాళీ లేక టేబుల్స్ పై ఉంటూ ఇబ్బందులు పడుతున్నారు. జిల్లాలో వైరల్ ఫివర్స్‌తో మలేరియా కూడా ప్రబలుతుంది. మలేరియా నివారణ కోసం కావల్సిన మెడిసిన్ కానీ, మలేరియా కిట్స్ అందుబాటులో ఉన్నప్పటికీ కొత్తగా మలేరియా కేసులు రాకుండా అదుపు చేసే పరిస్థితి లేదు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో సరైన వైద్యం అందక చేసేదిలేక గ్రామాల నుండి పట్టణాల్లో ఆసుపత్రుల బాట పడుతున్నారు రోగులు. మెరుగైన వైద్యం కోసం కార్పోరేట్ హాస్పిటల్స్‌కి వెళితే అక్కడ వేల రూపాయలు ఖర్చు చేయక తప్పని పరిస్థితి నెలకొంది. అక్కడ కూడా రోగుల తాకిడి పెరగడంతో మౌలిక సదుపాయాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు రోగులు. ఇప్పటికీ గ్రామాల్లో పారిశుద్ధ్య సమస్య నరకం చూపిస్తుంది. అపరిశుభ్ర వాతావరణంతో దోమలు స్వైర విహారం చేస్తున్నాయి. అంతేకాకుండా వేసవికాలం నీటి ఎద్దడితో ఊటలు, చలముల బాట పడుతున్నారు గిరిజనులు. అలా వెళ్లడంతో ఊటలు వద్ద తిష్ట వేసి ఉండే దోమలు మలేరియాకు కారణమవుతున్నట్లు భావిస్తున్నారు వైద్యులు. దోమలు ఏజెన్సీవాసులని నరకం చూపిస్తుంది. దోమకాటుతో మలేరియా, వైరల్ ఫివర్స్ ప్రబలుతున్నాయి. ప్రధానంగా ఈ సమస్య కురుపాం, గుమ్మలక్ష్మీపురం మండలాల్లో ఎక్కువగా కనిపిస్తుంది. దీంతో సమీపంలో ఉన్న భద్రగిరి ప్రభుత్వ ఆసుపత్రికి రోగులు పోటెత్తుతున్నారు. ఈ హాస్పటల్ యాభై పడకల ఆసుపత్రిగా అప్ గ్రెడ్ అయినా బెడ్స్ మాత్రం రాలేదు. దీంతో రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అయితే అధికారులు త్వరితగతిన గ్రామాల్లో పారిశుద్ధ్య సమస్యతో పాటు నీటి ఎద్దడి లేకుండా చేస్తే కొంతమేర జ్వరాలు అదుపులోకి వచ్చే అవకాశాలు ఉన్నాయి. ఓ వైపు విద్యార్థులకు పరీక్షల సమయం కావడంతో వారు కూడా టెన్షన్‌లో ఉన్నారు. జిల్లాలో మలేరియా కేసులు రోజురోజుకు పెరుగుతుండగా, డెంగ్యూ సోకే అవకాశం కూడా ఉందని ఆందోళన చెందుతున్నారు జిల్లావాసులు. పారిశుధ్య సమస్య కారణంగా ఏజెన్సీవాసులు అనారోగ్యబారిన పడుతున్న అధికారులు మాత్రం అటు వైపు కన్నెత్తి చూడటం లేదన్న విమర్శలు ఉన్నాయి. ఇప్పటికైనా అధికారులు పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించి తమను ఆదుకోవాలని కోరుతున్నారు.

## సాధారణం కంటే మరింత ఎండ తీవ్రత

రాబోయే రోజుల్లో ఉష్ణోగ్రతలు సాధారణం కంటే రెండు మూడు డిగ్రీలు ఎక్కువేనని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. ఏప్రిల్ రెండవ వారానికి ఎండ తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఉత్తరాంధ్రలోని అనకాపల్లి, పార్వతీపురం మన్యం, పొట్టి శ్రీరాములు నెల్లూరు, ప్రకాశం, నంద్యాల, పల్నాడు జిల్లాలలో ఎండ తీవ్రత విపరీతంగా పెరిగింది. ప్రస్తుతం ఎండలు మండిపోతున్న తరుణంలో రాష్ట్ర ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. అవసరం అయితే తప్ప మధ్యాహ్నం సయమంలో బయటికి రాకుండా ఉండాలని కోరుతున్నారు. ఉదయం, సాయంత్రం సమయాల్లోనే బయటి పనులు చక్కబెట్టుకోవాలని సూచిస్తున్నారు. అలాగే శరీరానికి చలువు చేసే పానీయాలు తీసుకోవాలని అన్నారు.

## అగ్నిప్రమాదంలో ఇల్లు దగ్ధం... టీడీపీ నేతల పరామర్శ



కొయ్యలగూడెం (చైతన్యరథం): : బయ్యనగూడెంలో శుక్రవారం అర్ధరాత్రి విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల అగ్నిప్రమాదంలో ఇల్లు దగ్ధం అయ్యింది. కాలిపోయిన ఇల్లు మిద్దె శ్రీనుకి చెందినదిగా తెలుస్తుంది. కుటుంబ సభ్యులు నిద్రిస్తున్న సమయంలో ఈ ఘటన చోటు చేసుకుంది. జంగారెడ్డిగూడెం అగ్నిమాపక కేంద్రం సిబ్బంది ఘటనాస్థలికి చేరుకుని మంటలను అదుపు చేశారు. బాధితులను మండల టీడీపీ అధ్యక్షుడు పారేపల్లి నరేష్ పరామర్శించారు. కూటమి ప్రభుత్వం తరపున న్యాయం చేస్తామని, కొత్త ఇల్లు మంజూరుకు కృషి చేస్తామని భరోసా ఇచ్చారు. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణహాని జరగలేదు.

## నేషనల్ తైక్వాండో విన్నర్స్‌ను అభినందించిన ఎంపీ కేశినేని శివనాథ్



విజయవాడ (చైతన్యరథం): ఇటీవల హైదరాబాద్‌లో నిర్వహించిన జాతీయ స్థాయి క్యాడెట్ (అండర్ 14), సీనియర్ తైక్వాండో పోటీల్లో 46 పతకాలు సాధించిన క్రీడాకారులు, కోచ్ మలిశెట్టి అంకమ్మరావు, టీమ్ మేనేజర్‌ను ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని)అభినందించారు. ఎన్టీఆర్ జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ కరీముల్లా ఆధ్వర్యంలో గురునానక్ కాలనీలోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్ శనివారం ఎంపి కేశినేని శివనాథ్ ను తైక్వాండో క్రీడాకారులు మర్యాద పూర్వకంగా కలిశారు. జిల్లాకు చెందిన కోచ్ అంకమ్మరావు తైక్వాండో అకాడమీలో శిక్షణ పొందిన 25 మంది క్రీడాకారులు వివిధ విభాగాల్లో పాల్గొన్నారు. ఈ పోటీల్లో 16 రాష్ట్రాల నుండి మొత్తం 600 మంది క్రీడాకారులు పాల్గొనగా ఇందులో ఎన్టీఆర్ జిల్లా క్రీడాకారులు 19 బంగారు పతకాలు, 16 వెండి, 11 కాంశ్య పతకాలు గెల్చుకున్నట్లు కోచ్ అంకమ్మరావు ఎంపి కేశినేని శివనాథ్‌కి వివరించారు. పతకాలు సాధించిన క్రీడాకారులతో మాట్లాడి వారిని అభినందించటంతో పాటు అంతర్జాతీయ స్థాయి పోటీల్లో కూడా పతకాలు సాధించాలని ఆకాంక్షించారు. జాతీయ స్థాయిలో 46 పతకాలు సాధించేలా శిక్షణ ఇచ్చిన కోచ్ అంకమ్మరావును ప్రత్యేకంగా ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో తైక్వాండో క్రీడాకారులు కలతోటి దామిని, రిట్విక, అక్షిత, అఖిలేష్, ధరణి, పూజిత, వంశీ, దినేష్, సాత్విక , బాలచందర్, శిరీషలతోపాటు తదితరులు పాల్గొన్నారు.

జోన్ - 3
(మచిలీపట్నం, విజయవాడ, గుంటూరు, బాపట్ల, నరసరావుపేట)
చైతన్యరథం

## అవినీతికి తావులేదు : ఎమ్మెల్యే వెనిగండ్ల రాము




గుడివాడ (చైతన్యరథం): నియోజకవర్గంలో అవినీతికి తావులేదని, ఆధారాలతో నిరూపిస్తే ఎంతటి వారిపై అయినా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము వ్యాఖ్యానించారు. మంచి ఉంటే మైక్‌లో చెప్పండి... చెడు ఉంటే నాతో చెప్పండని పిలుపునిచ్చారు. శనివారం స్థానిక టీడీపీ కార్యాలయంలో ప్రజావేదికను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. అనంతరం వెనిగండ్ల రాము మీడియాతో మాట్లాడుతూ... నాతో సహా పార్టీలోని అందరూ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలేనని, అంతర్గత విషయాలను స్వయంగా తన దృష్టికి తీసుకురావాలని శ్రేణులకు సూచించారు. సోషల్ మీడియాలో అనుచిత పోస్టులు పెడితే వారిపై చర్యలు తీసుకుంటామని, గుడివాడ పేరును చెడగొట్టేలా అసత్య వదంతులు వ్యాప్తి చేస్తే సహించే ప్రసక్తి లేదని హెచ్చరించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ తొమ్మిది నెలల్లో ఏ ఒక్కరికైనా అన్యాయం జరిగిందా? జరిగితే నిరూపించాలని ఛాలెంజ్ చేశారు. కావాలనే కొందరు అసత్య వదంతులు వ్యాప్తి చేస్తున్నారని, "ఇప్పటివరకు నా ఖర్చులకు... నేను సంపాదించిన డబ్బులనే వినియోగిస్తున్నాను. నేను ప్రజలకు మంచి చేయడానికి వచ్చాను. సంపాదించుకోవడానికి కాదని గుండెలపై చేయి వేసుకుని చెప్పగలను. నిజాయితీగా ఉంటూనే పార్టీ శ్రేణులను బలోపేతం చేసేందుకు ప్రాధాన్యత ఇస్తున్నాను. రోడ్ల అభివృద్ధికి మంజూరైన పదికోట్లతో గుడివాడలో త్వరలో పనులు ప్రారంభిస్తాం." అని రాము వ్యాఖ్యానించారు. గత ప్రభుత్వంలో నియోజకవర్గాన్ని పూర్తిగా గాలికొదిలేశారని, ఎన్నో ఏళ్లుగా తాగునీటి సమస్యను పట్టించుకోలేదన్నారు. చెరువు మరమ్మత్తులు పూర్తి చేయడం జరిగిందని, త్వరలోనే వాటిని అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. ఈ సమావేశంలో ఎన్టీఆర్ స్టేడియం కమిటీ వైస్‌చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, సీనియర్ టీడీపీ నాయకులు లింగం ప్రసాద్, గుడివాడ టీడీపీ అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, రూరల్ మండల అధ్యక్షుడు వాసే మురళి, ఏపీ కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ మజ్జాడి నాగరాజు, పార్టీ నాయకులు పంద్రాజు సాంబయ్య, గుడివాడ టౌన్ మరియు రూరల్ మండల పరిధిలోని టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## ప్రతి ఇంటా సోలార్ వెలుగులే లక్ష్యం



విజయవాడ (చైతన్యరథం): రాష్ట్రంలోని ప్రతి ఇంటా సోలార్ వెలుగులే ప్రభుత్వ లక్ష్యమని, సౌర విద్యుత్ వినియోగించుకోవడం ద్వారా కాలుష్య రహిత, పర్యావరణ హిత సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులు కావాలని రాష్ట్ర గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకటగురుమూర్తి పిలుపునిచ్చారు. శనివారం ఆయన విజయవాడలో మీడియాతో మాట్లాడారు. రాష్ట్రాన్ని సోలార్ పవర్ హబ్ గా మార్చేందుకు తెలుగుదేశం పార్టీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి చేస్తున్నారని, విద్యుత్ బిల్లుల చెల్లింపుల బారాన్ని తగ్గించేందుకు ప్రభుత్వం సోలార్ పవర్ పథకాన్ని అమలు చేస్తుందన్నారు. అతి తక్కువ ఖర్చుతో లబ్ధిదారులు ఇంటి పై సోలార్ ప్యానెల్ను ఏర్పాటు చేసుకోవడం ద్వారా తయారైన విద్యుత్ను ఉచితంగా గృహ అవసరాలకు వినియోగించుకోవడం ద్వారా విద్యుత్ బిల్లులు చెల్లింపులు చెల్లించాల్సిన అవసరం ఉండదన్నారు. మన అవసరాలకు సరిపడా మిగిలిన సౌర విద్యుత్ను గ్రిడ్కు ఇవ్వడం ద్వారా ఆదాయం పొందవచ్చునని తెలిపారు. ఇంటి కప్పుపై ప్రభుత్వ రాయితీతో పాటు అతి తక్కువ ఖర్చుతో సోలార్ సిస్టమ్ను ఏర్పాటు చేసుకొని ఉచితంగా విద్యుత్ను వినియోగించుకుని కరెంట్ బిల్లుల భారాన్ని తగ్గించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. సౌర విద్యుత్ను వినియోగించుకోవడం ద్వారా కాలుష్య రహితపర్యావరణ హిత సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులు కావాలని గురుమూర్తి పిలుపునిచ్చారు.

**బీసీలకు రూ. 80వేల సబ్సిడీతో సోలార్ ప్యానెళ్లు**

ఇందులోను బీసీలకు పెద్ద పీట చేసిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందని, 'బీసీల ఇంటిపై సోలార్ ప్యానెళ్లను ఏర్పాటు చేసుకునేందుకు రూ. 80 వేల సబ్సిడీ కల్పించడం శుభసూచకమన్నారు. ఇది బీసీ కుటుంబాలకు విద్యుత్ ఖర్చు తగ్గించడంతో పాటు ఆదాయ వనరుగా మారేలా చేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుదేనన్నారు. మాటలతో కాకుండా, చేతలతో బీసీల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ.. బీసీల ఆత్మగౌరవాన్ని పెంపొందించేందుకు కూటమి ప్రభుత్వం ముందుకు వెళ్తుందని, బీసీ సముదాయాల సంక్షేమం, శుభ్రమైన శక్తి వినియోగానికి కూటమి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందన్నారు. గత ప్రభుత్వం బీసీలను చీకట్లో వదిలేసిందని, కానీ చంద్రబాబు బీసీల జీవితాల్లో వెలుగులు నింపుతున్నారని రాష్ట్ర గౌడ కార్పొరేషన్ చైర్మన్ గురుమూర్తి కొనియాడారు.

## ప్లాస్టిక్ తొలగిద్దాం... పర్యావరణాన్ని కాపాడుకుందాం



గుంటూరు (చైతన్యరథం): ప్లాస్టిక్ తొలగిద్దాం... పర్యావరణాన్ని కాపాడుకుందామని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే గళ్ళా మాధవి పిలుపునిచ్చారు. శనివారం స్థానిక 2వ డివిజన్ జేకేసీ కళాశాల నుంచి గుజ్జనగుండ్ల వరకు "స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛ గుంటూరు" కార్యక్రమంలో ఎమ్మెల్సీ రాజేంద్రప్రసాద్‌తో కలిసి ఎమ్మెల్యే గళ్ళా మాధవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ప్రజలతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ప్లాస్టిక్ తొలగిద్దాం – పర్యావరణాన్ని కాపాడుకుందా అంటూ నినదించారు. అనంతరం విద్యార్థులు, ప్రజలతో ఎమ్మెల్యే గళ్ళా మాధవి ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం 38వ డివిజన్ స్తంభాలగరువు రిజర్వాయర్ నందు స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఖాళీ స్థలంలోని పిచ్చి మొక్కలు తొలగించే కార్యక్రమం, గుజ్జనగుండ్ల పాలిటెక్నిక్ ఉమెన్స్ కాలేజ్ వద్ద వెండింగ్ జోన్‌ను కమిషనర్ పులి శ్రీనివాసులు, కార్పొరేటర్ మానం పద్మశ్రీతో కలిసి ప్రారంభించి... చిరు వ్యాపారులకు గుర్తింపు కార్డులు అందజేశారు. 33వ డివిజన్ సీతారామయ్య హైస్కూల్ పక్కన గల పీకలవాగు నందు డివిజన్ అధ్యక్షులు పోపురి నరేంద్ర, ఉప్పుటూరి పేరయ్య, స్థానిక నేతలతో కలిసి డిసిల్టేషన్ కార్యక్రమం చేపట్టారు. ప్లాస్టిక్ రహిత ప్రాంతంగా గుంటూరు పశ్చిమ నియోజకవర్గాన్ని తీర్చిదిద్దుదామని, నారా చంద్రబాబునాయుడు పిలుపు మేరకు "స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛ గుంటూరు" వైపు అడుగులు ముందుకు వేస్తున్నామని గళ్ళా మాధవి అన్నారు. ఏప్రిల్ ఒకటి నుండి "సింగల్ యూస్ ప్లాస్టిక్"పై నిషేధం విధించడం జరిగిందని, అందుకు వ్యాపారవర్గాలు సహకరించాలని కోరారు. గుంటూరు నగరంలో రోజురోజుకి పెరిగిపోతున్న ట్రాఫిక్ రద్దీకి అనుగుణంగా కొన్ని చర్యలను తీసుకుంటున్న క్రమంలో రోడ్డు పక్కన చిరు వ్యాపారాలు చేసుకునే ప్రజలకు ఇబ్బంది కలగకుండా వారికి స్థలం కేటాయించామని ఎమ్మెల్యే మాధవి తెలిపారు.

## ప్లాస్టిక్‌ను నిషేదిద్దాం ... పర్యావరణం కాపాడుదాం : యార్లగడ్డ



గన్నవరం (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతి నెల 3వ శనివారం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం శనివారం సాయంత్రం గన్నవరం నియోజకవర్గ కేంద్రమైన గన్నవరం పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ప్రభుత్వ విప్, గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు ఆసుపత్రి సిబ్బందితో కలిసి ఆసుపత్రి పరిసరాలను పరిశీలించారు. ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న మౌలిక సదుపాయాలను గూర్చి అడిగి తెలుసుకుంటూ, ఆసుపత్రి అభివృద్ధికి అనుసరించాల్సిన విధి విధానాలను సిబ్బందికి తెలియజేశారు. స్వల్పకాల వ్యవధిలో ఆసుపత్రిలో చేయవలసిన అభివృద్ధి కార్యక్రమాలను కాల పరిమితులో పూర్తి చేయవలసిందిగా ఆదేశించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో యార్లగడ్డ వెంకట్రావు ప్రసంగిస్తూ గన్నవరం ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రజలకు అవసరమైన అన్ని సదుపాయాలను సమకూర్చి అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. ఆసుపత్రి కాంపౌండ్ వాల్ నిర్మాణం ఆసుపత్రి ఆవరణలో గ్రీనరీ వ్యవస్థ ఏర్పాటులు గడువులోగా పూర్తి చేయాలని ఆసుపత్రి సిబ్బందికి సూచించారు. స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా పారిశుద్ధ కార్మికుల సేవలను గుర్తు చేసుకుంటూ వారికి ఉన్న సమస్యల పట్ల స్పందించారు పారిశుద్ధ్య కార్మికుల వేతనాలను పెంచవలసిన అవసరం ఉందని అన్నారు. క్లీన్ అండ్ గ్రీన్, డ్రైనేజీ వ్యవస్థ నిర్వహణ, పర్యావరణ పరిశుభ్రత తదితర అంశాల్లో ప్రగతి సాధించాలంటే పారిశుధ్య కార్మికుల వలనే సాధ్యం కాబట్టి ఏమాత్రం అవకాశం ఉన్న వారి వేతనాలను పెంచవలసిందిగా ప్రభుత్వం దృష్టికి తెలియజేస్తానని తెలిపారు. గన్నవరం నియోజకవర్గ కేంద్రమైన గన్నవరం టౌన్‌లో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని, అసెంబ్లీ సమావేశాల అనంతరం రిటైర్డ్ ఇంజనీర్ అక్కినేని రంగారావుతో కమిటీ వేసి అధ్యయనం చేసి శాశ్వత పరిష్కారం కనుగొనే దిశగా పనిచేస్తానని ప్రజలకు తెలిపారు. గన్నవరం టౌన్ లోని మేధావులు, రిటైర్డ్ టీచర్లు, రిటైర్డ్ ఇంజనీర్లు, రిటైర్డ్ డాక్టర్లు ప్రతి ఒక్కరూ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ప్రభుత్వం అనుసరిస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు తమ మద్దతు తెలియజేయడంతో పాటు తగిన సూచనలు సలహాలు అందించాలని ఈ సందర్భంగా స్థానిక విద్యాధికులను ఉద్దేశించి యార్లగడ్డ పిలుపునిచ్చారు.

## ఆర్‌వోబీల నిర్మాణంతో ట్రాఫిక్ సమస్యలు దూరం : పెమ్మసాని

గుంటూరు (చైతన్యరథం): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో గుంటూరులో నాలుగు వంతెనలను కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ మంజూరు చేయించిన విషయం తెలిసిందే. శంకర్ విలాస్ ఆర్‌వోబీ, ఇన్నర్ రింగ్‌రోడ్ అర్‌వోబీ పనులు మరికొద్ది రోజుల్లో ప్రారంభం కానున్నాయి. ఈ క్రమంలో ట్రాఫిక్ ప్రత్యామ్నాయ మార్గాల కోసం శనివారం కేంద్రమంత్రి పెమ్మసాని స్థానిక ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ అహ్మద్‌తో కలిసి క్షేత్రస్థాయిలో పర్యటించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా పెమ్మసాని మాట్లాడుతూ... ఆటోనగర్ ఫస్ట్ ఫేజ్ నుంచి గుంటూరు ఇన్నర్‌రింగ్ రోడ్డుకు కలిపే విధంగా రహదారి నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నామని, నిర్మాణ పనులు ప్రస్తుతం టెండర్ దశలో ఉన్నాయని, శంకర్ విలాస్ బ్రిడ్జి, ఇన్నర్‌రింగ్ రోడ్డు ఆర్‌ఓబి రెండు వంతెనల పనులు ఒకే సమయంలో ప్రారంభమయ్యే అవకాశం ఉన్నందు వల్ల గుంటూరు నగరవాసులకు ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించే దిశగా ప్రత్యామ్నాయ రహదారి తక్షణ ప్రాతిపదికన రోడ్డు నిర్మాణం చేపట్టాలని మున్సిపల్ కమిషనర్ పులి శ్రీనివాసులు, ఇంజనీరింగ్ అధికారులు నాగ మల్లేశ్వరరావుని ఆదేశించారు. ప్రతిపాదిత రహదారి ఆటోనగర్ తొలి దశ నుంచి రైల్వే లెవెల్ క్రాసింగ్ మీదుగా అగతవరప్పాడు నుంచి ఇన్నర్ రింగ్ రోడ్డు వరకు అనుసంధానం కానుంది. కేవలం ఒక కి.మీ. మేర రహదారి పనులను పూర్తిచేస్తే ట్రాఫిక్ మళ్లింపులో భాగంగా ప్రజలకు ఈ రోడ్డు అందుబాటులోకి రానుందని పెమ్మసాని తెలిపారు.



## గుంటూరులో బీసీ విభాగం ఆధ్వర్యంలో స్వచ్ఛ ఏపీ కార్యక్రమం



గుంటూరు (చైతన్యరథం): స్వచ్ఛ ఏపీలో భాగంగా శనివారం గుంటూరు జిల్లా బీసీ విభాగం అధ్యక్షులు వేములకొండ శ్రీనివాస్ ఆధ్వర్యంలో 55వ డివిజన్ పరిధిలో మున్సిపల్, సచివాలయ సిబ్బంది, విద్యార్థులు మరియు టీడీపీ, జనసేన కూటమి నాయకులతో కలిసి మానవహారం నిర్వహించి స్వచ్ఛ ఆంధ్రకు అనుకూలంగా నినాధాలు చేస్తూ స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజలలో పరిశుభ్రతపై బాధ్యత కలిగి ఉండాలని, పరిశుభ్రంగా ఉంచుకోవాలని తద్వారా రోగాల భారిన పడకుండా ఆరోగ్యంగా ఉండొచ్చని తెలిపారు.

# జాతీయ కామధేను ప్రాజెక్టు అభివృద్ధికి కృషి : కాకర్ల సురేష్



ఉదయగిరి, (చైతన్యరథం): దక్షిణ భారతదేశంలో జాతీయ కామధేను పునరుత్పత్తి కేంద్రంగా వెలుగొందుతున్న జాతీయ కామధేను ప్రాజెక్టును అభివృద్ధి చేస్తానని ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ పేర్కొన్నారు. శనివారం కొండాపురం మండలం చింతల దేవి గ్రామంలో ఉన్న జాతీయ కామధేను పునరుత్పత్తి కేంద్రాన్ని ఎమ్మెల్యే సందర్శించారు. కేంద్రంలోని అన్ని ప్రాంతాలకు వెళ్లి క్షుణ్ణంగా పరిశీలించారు. ఒంగోలు జాతి గిత్తలు, ఆవులు, జీవాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పునరుత్పత్తి కేంద్రం లోపలికి వెళ్లి ల్యాబ్‌ను పరిశీలించారు. ప్రాజెక్ట్ అభివృద్ధికి కావలసిన అవసరాలను తెలుసుకున్నారు. ముఖ్యంగా తాగునీటి కొరత ఉందని తెలియజేయగా 15 లక్షల రూపాయలతో ఉప్పుటేరు నుండి పైపులు ద్వారా నీటిని అందించే విధంగా ప్రతిపాదనలు సిద్ధం చేసి, ఇవ్వాలని సూచించారు. కామధేను ప్రాజెక్టును పశు వైద్యశాఖ శిక్షణ కేంద్రంగా కూడా ఏర్పాటు చేసేందుకు అసెంబ్లీలో మాట్లాడానని వెల్లడించారు. అవసరమైతే అభివృద్ధి కోసం అసెంబ్లీలో గళమెత్తి అభివృద్ధి కోసం శ్రమిస్తానని తెలిపారు. దక్షిణ భారతదేశంలో రెండవదిగా అభివృద్ధి చెందుతన్న ఈ ప్రాజెక్ట్ ఉదయగిరి ప్రాంతానికి మణిహారం అని పేర్కొన్నారు. ఇక్కడ ఎంతోమంది జీవనోపాధి పొందుతున్నారని, మరి కొంతమందికి అవకాశం కల్పించేందుకు కృషి చేస్తానని తెలిపారు. అనంతరం కొండాపురం మండల, గ్రామ నాయకులతో సమీక్ష నిర్వహించారు. వారి వ్యక్తిగత సమస్యలతో పాటు గ్రామ మండల సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కార మార్గాలను చూపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సతీమణి ప్రవీణ, పశువర్ధక శాఖ జేడీలు దేవరాజ్, రామన్ వెంకటేశ్వర్లు మండల నాయకులు దామా మహేష్, యారవ కృష్ణయ్య అల్లిక మధు చంద్రబాబు కూటమి నేతలు గ్రామ నాయకులు తదితరులు ఉన్నారు.

# అభివృద్ధికి చిరునామాగా దర్శి నియోజకవర్గం : గొట్టిపాటి లక్ష్మి

దర్శి, (చైతన్యరథం): దేవుని ఆశీస్సులు, మన నేతల చిత్తశుద్ధితో తొమ్మిది నెలల కాలంలో ప్రజలు ఆనందంగా ఉన్నారని దర్శి తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్ గొట్టిపాటి లక్ష్మి పేర్కొన్నారు. మునగపాడులో చౌడేశ్వరి అమ్మవారి తిరునాళ్ల సందర్భంగా ఆమె ప్రసంగించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీశాఖ మంత్రి నారా లోకేష్ సారధ్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సంపూర్ణ సహకారంతో ఆంధ్ర రాష్ట్రం అభివృద్ధి వైపు పరుగులు తీస్తుంది. 9 నెలల కాలంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు సంక్షేమ కార్యక్రమాలతో ఆంధ్ర రాష్ట్రం అభివృద్ధి వైపు చెకచెక అడుగులు తీస్తుంది. గత ఐదేళ్లలో ఆంధ్ర రాష్ట్రం విధ్వంసం చర్యలతో అభివృద్ధి లేని రాష్ట్రంగా మారింది. అయితే విజన్ ఉన్న మన నేతలు ప్రజల కోసం ప్రజల సంక్షేమం కోసం ప్రజల అభివృద్ధి కోసం అటు అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ కార్యక్రమాలను రెండు కళ్ళుగా సంక్షోభం నుండి అభివృద్ధి వైపు నడిపిస్తున్నారన్నారు. దొనకొండ ప్రాంతంలో వెనుకబడిన ప్రాంతాన్ని అభివృద్ధి ప్రాంతంగా మార్చేందుకు ఉపాధి అవకాశాలు పెంచేందుకు త్వరలో సోలార్ పార్కును ఈ ప్రాంతంలో ఏర్పాటు చేసుకోబోతున్నామన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ఈ ప్రాంతాన్ని అభివృద్ధి ప్రాంతంగా మారుస్తామని గొట్టిపాటి వారసురాలుగా ఇచ్చిన మాట నిలబెట్టుకుంటున్నానన్నారు. ఈ



కార్యక్రమంలో దొనకొండ మండల టీడీపీ అధ్యక్షులు నాగులపాటి శివకోటేశ్వర రావు, బండారు శ్రీను తెల్లబాడు గ్రామ టీడీపీ నాయకులు, మహిళలు తదితర నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ప్రపంచ మానవాళి హితం కోరేదే రంజాన్ : అబ్దుల్ అజీజ్

నెల్లూరు, (చైతన్యరథం): యావత్ ప్రపంచంలోని మానవాళి హితం కోరేదే రంజాన్ పండుగ అని ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్, నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ పేర్కొన్నారు. నెల్లూరు నగరంలోని శిఖరం వారి వీధి జామియా మస్జిద్‌లో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఆయన పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ, విశ్వశాంతి కోసం ప్రార్థనలు చేశామని తెలిపారు. కూటమి ప్రభుత్వం అన్ని సామాజికవర్గాలను అండగా ఉందని, ఇచ్చిన మాట ప్రకారం ఇమామ్, మౌజన్‌ల జీతాలను విడుదల చేశామని అన్నారు. మసీదులు, దర్గాల వద్ద కావాల్సిన ప్రాథమిక సౌకర్యాలను త్వరితగతిన కల్పిస్తామని అన్నారు. వక్ఫ్ బోర్డ్ ద్వారా ఉచిత విద్య అందజేస్తామని, వృత్తి నైపుణ్య శిక్షణ అందజేస్తామని



తదనుగుణంగా ప్రణాళిక ఏర్పాటు చేస్తున్నామని ఆయన తెలిపారు.

# పోలీసుల నిర్లక్ష్యం కారణంగానే టీడీపీ కార్యకర్త దారుణ హత్య

చిత్తూరు (చైతన్యరథం): ఏపీలో వరుసగా టీడీపీ నేతల హత్యలు తీవ్ర కలకలం రేపుతున్నాయి. కర్నూలులో టీడీపీ నేత సంజన్న హత్య జరిగి 24 గంటలు గడవక ముందే మరో టీడీపీ కార్యకర్త దారుణ హత్యకు గురయ్యారు. చిత్తూరు జిల్లాలో ఈ ఘటన చోటు చేసుకుంది. జిల్లాలోని పుంగనూరు మండలం కృష్ణాపురంలో టీడీపీ కార్యకర్త రామకృష్ణను ప్రత్యర్థులు కిరాతకంగా హత్య చేశారు. పాత కక్షలతో మాజీ వాలంటీర్, వైసీపీ కార్యకర్త వెంకటరమణ కొడవలితో రామకృష్ణని నరికాడు. తీవ్రంగా గాయపడిన రామకృష్ణను మదనపల్లి ప్రభుత్వ ఆసుపత్రి తరలించారు. రామకృష్ణ పరిస్థితి విషమించడంతో తిరుపతికి తరలిస్తుండగా మార్గమధ్యలోనే అతడు కన్నుమూశారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పుంగనూరు పోలీసులు దర్యాప్తు చేపట్టారు. హత్యకు గురైన రామకృష్ణ.. నాలుగైదు రోజుల క్రితం ఓ వీడియోను రిలీజ్ చేశారు. వైసీపీ వ్యక్తుల నుంచి తనకు ప్రాణహాని ఉందంటూ అందులో తెలిపారు. ఎన్నిసార్లు పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోకుండా వన్ సైడ్‌గా వ్యవహరిస్తున్నారంటూ ఆవేదన వ్యక్తం చేశాడు టీడీపీ కార్యకర్త. వీడియో రిలీజ్ చేసిన నాలుగు రోజుల్లోనే రామకృష్ణ దారుణ హత్యకు గురవడం సంచలనం రేపింది. పుంగనూరులో జరిగిన టీడీపీ నేత రామకృష్ణ హత్యను తీవ్రంగా ఖండిస్తున్నామని టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు అన్నారు. ఈ అమానవీయ ఘటన పుంగనూరులో వైసీపీ అరాచకాలకు నిదర్శనమన్నారు. వైసీపీ ప్రభుత్వాన్ని ప్రజలు తిరస్కరించి ఇంటికి పంపినా ఆ పార్టీ నేతలకు బుద్ధి రాలేదని మండిపడ్డారు.



# ప్లాస్టిక్ రహిత జిల్లాగా నెల్లూరను తీర్చిదిద్దాం

**●టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ధర్మవరం సుబ్బారావు పిలుపు**



నెల్లూరు (చైతన్యరథం): స్వర్ణాంధ్ర–స్వచ్ఛఆంధ్ర కార్యక్రమంలో భాగంగా నెల్లూరును ప్లాస్టిక్ రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని రాష్ట్ర టీడీపీ నేత ధర్మవరం పిలుపునిచ్చారు. శనివారం నెల్లూరు సిటీ 47 డివిజన్ గుప్తా పార్క్ సెంటర్ నందు టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సుబ్బారావు, డివిజన్ క్లస్టర్ ఇన్‌ఛార్జ్ గణేష్ కుమార్, కార్పొరేటర్ పొట్లూరి రామకృష్ణ, సిటీ స్కూల్ అధినేత మల్లికార్జున్ తదితరులు స్వచ్ఛఆంధ్ర కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వీధుల్లో పేరుకుపోయిన వ్యర్థాలను తొలగించారు. అనంతరం ధర్మవరం సుబ్బారావు మాట్లాడుతూ... సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగించకుండా ఆ స్థానంలో గుడ్డ సంచులు, జ్యూట్ బ్యాగ్‌లను ఉపయోగించుకునేలా అలవాటు చేసుకోవాలన్నారు. దుకాణదారులు సైతం ప్లాస్టిక్ కవర్లు అమ్మకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని, ప్లాస్టిక్ వాడకం ద్వారా అనేకమంది రోగాల బారిన పడుతున్నారని అన్నారు. ప్లాస్టిక్ కారణంగా మనం తాగే నీరు, గాలి, భూమి కలుషితమౌతున్నాయని, భావితరాల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించుకోవాలని కోరారు. వేడివేడి పధార్థాలను ప్లాస్టిక్ కవర్‌లో కాకుండా స్టీల్ బాక్స్‌లు తెచ్చుకునేలా చొరవ చూపించాలన్నారు. ఆరోగ్యమే మహాభాగ్యమని ప్రతిఒక్కరూ వీలైనంత వరకు ప్లాస్టిక్ కవర్ల వాడకాన్ని తగ్గించాలన్నారు. ప్లాస్టిక్ రహిత జిల్లాగా నెల్లురుని నిలుపుదామని ధర్మవరపు సుబ్బారావు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నేతలు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ రహిత పట్టణంగా గిద్దలూరు

**● స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్రలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి**

**: గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల**




గిద్దలూరు, (చైతన్యరథం): స్వర్ణాంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా గిద్దలూరు పట్టణాన్ని ప్లాస్టిక్ రహిత పట్టణంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం స్వర్ణాంధ్ర–స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా గిద్దలూరు పట్టణంలోని నగర పంచాయతీ కార్యాలయం నుండి మెయిన్ బజారు మీదుగా పొట్టి శ్రీరాములు విగ్రహం వరకు నిర్వహించిన ర్యాలీలో ఎమ్మెల్యే పాల్గొని పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం "స్వచ్ఛ ఆంధ్ర " ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..స్వర్ణాంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో గిద్దలూరును ముందంజలో ఉంచడంతో పాటు ప్లాస్టిక్ రహిత నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ప్రతి నెల మూడవ శనివారం జరిగే స్వర్ణాంధ్ర–స్వచ్ఛఆంధ్ర కార్యక్రమంలో అధికారులు ప్రజాప్రతినిధులు ప్రతి ఒక్కరూ పాల్గొని గిద్దలూరు పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు చర్యలు చేపట్టాలన్నారు. నియోజకవర్గంలో ప్లాస్టిక్‌ను పూర్తిగా నిర్మూలించడానికి ప్రతి ఒక్కరు సమన్వయంతో పని చేయాలన్నారు. స్వర్ణాంధ్ర–స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై పట్టణాన్ని, వార్డులను పరిశుభ్రంగా తీర్చిదిద్దాలన్నారు. కాలుష్య కారకాలైన ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నివారించి ప్లాస్టిక్ రహిత పట్టణంగా గుర్తింపు తీసుకురావాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వర్ణాంధ్ర స్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సీరియస్‌గా తీసుకొని ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాలను ఎప్పటికప్పుడు పరిశు భ్రంగా ఉంచుకోవాలన్నారు.

# ఎమ్మెల్సీ బీద రవిచంద్రకు ఘన స్వాగతం

నెల్లూరు, (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర రెండవసారి ఎమ్మెల్సీగా ఎన్నికై, నెల్లూరులోని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయానికి శనివారం విచ్చేసిన సందర్భంగా, తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంట్ అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్ ,ప్రధాన కార్యదర్శి చేజర్ల వేంకటేశ్వరరెడ్డి, నుడా ఛైర్మెన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు.



# స్వచ్ఛ ఆంధ్రా-స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి సవిత




పెనుకొండ (చైతన్యరథం): మున్సిపాలిటీ పరిధిలో దర్గా సర్కిల్లో చేపట్టిన స్వచ్ఛ ఆంధ్రా-స్వచ్ఛ దివస్ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొని పరిసరాలను మంత్రి సవిత శుభ్రం చేశారు. అనంతరం మంత్రి సవిత మాట్లాడుతూ... ప్రతినెల మూడో శనివారం విధిగా నిర్వహిస్తున్న స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలన్నారు. వ్యాధులను అరికట్టడానికి, ఆరోగ్యాన్ని రూపొందించుటకు పరిశుభ్రమైన వాతావరణాన్ని కల్పించడానికి, మురుగునీరు పోవడానికి సైడ్ కాలువలు శుభ్రపరుచుట, వీధులను శుభ్రపరుచుట, చెత్త కుప్పలు తొలగించుట, గ్రామాలలోని రోడ్డులకు ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కలను తొలగించుట, అంటువ్యాధులు ప్రబలకుండా నివారణ చర్యలు చేపట్టుట, ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ, బ్లీచింగ్, సున్నం నిల్వ చేసుకొనుట దోమల నివారణకు ప్యాకింగ్ లాంటి కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు కార్యకర్తలు మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు

# టీడీపీ నాయకులు క్షేత్రస్థాయిలో ప్రజలకు దగ్గరగా ఉండాలి : శ్రీరామ్



ధర్మవరం (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ శ్రేణులు తమ ప్రాంతంలో ప్రజలకు అందుబాటులో ఉండాలని వారి సమస్యలను ఎప్పటికప్పుడు అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ పరిటాల శ్రీరామ్ సూచించారు. ధర్మవరం టీడీపీ కార్యాలయంలో 27, 29, 39 వార్డుల ప్రజలు, కార్యకర్తలతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కాలనీలో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా హౌసింగ్, డ్రైనేజీ, రోడ్లు, తాగునీరు వంటి సమస్యలను పరిటాల శ్రీరామ్ దృష్టికి తీసుకొచ్చారు. వార్డుల వారీగా పరిస్థితి ఏంటన్నది శ్రీరామ్ ఆరా తీశారు. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ... ఈ ప్రభుత్వంలో ఇల్లు లేని ప్రతి ఒక్కరికి ఇల్లు అందుతాయని స్పష్టం చేశారు. తాను పాదయాత్ర చేసిన సమయంలో ఇందిరమ్మ కాలనీలో రోడ్లు, డ్రైనేజీ సమస్యలను గమనించానని అవి పరిష్కారమయ్యే విధంగా అధికారులతో మాట్లాడతానని హామీ ఇచ్చారు. టిడిపి శ్రేణులు వారంలో రెండు రోజులు ప్రజా సమస్యల పరిష్కారం కోసం కేటాయించాలన్నారు. సమస్యలను తెలుసుకొని సచివాలయ సిబ్బందితో మాట్లాడి వాటిని పరిష్కారమయ్యేలా చూడాలన్నారు. సచివాలయ ఉద్యోగులతో స్నేహపూర్వక వాతావరణంలో ఉండాలని సూచించారు. టీడీపీ నాయకులు ఐక్యంగా ఉంటూ... సమస్యలు ఏమైనా ఉంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు. ఐదేళ్ల దుర్మార్గం పరిపాలన తర్వాత ఇప్పుడు ప్రజాప్రభుత్వం వచ్చిందని.. ఈ ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చే విధంగా ప్రతి ఒక్కరు పనిచేయాలని శ్రీరామ్ సూచించారు.

# ప్లాస్టిక్ రహిత సమాజాన్ని భావితరాలకు అందిద్దాం



మంత్రాలయం (చైతన్యరథం): భవిష్యత్తు తరాలకు ప్లాస్టిక్ రహిత సమాజాన్ని అందించేందుకు ప్రతిఒక్కరూ ముందుకు రావాలని నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ ఎస్. రాఘవేంద్రరెడ్డి వ్యాఖ్యానించారు. స్వర్ణ ఆంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా మంత్రాలయంలో ప్లాస్టిక్ కవర్లను నిషేధించి ప్లాస్టిక్ రహిత బ్యాగ్స్‌ను మనందరం ఉపయోగిద్దాం అంటూ సర్పంచ్ ఆధ్వర్యంలో ప్రజలకు పంపిణీ చేశారు. ప్రతి మూడవ శనివారం రాష్ట్రంలో జరిగే స్వర్ణ ఆంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించాలని అధికారులకు సూచించారు. అనంతరం అధికారులతో కలిసి చీపురు పట్టి పరుశుభ్రతలో పాల్గొన్నారు. ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మించి భావితరాలకు బంగారు భవిష్యత్తు ఇవ్వడం మనందరి బాధ్యత అని అన్నారు.

# పాణ్యంలో స్వచ్ఛఆంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న గౌరు చరితరెడ్డి



పాణ్యం (చైతన్యరథం): స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా పాణ్యం మండలం కౌలూరు గ్రామంలో ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం పారిశుద్ధ్య కార్మికులతో సంబధిత అధికారులతో కలిసి చెత్త ఊడ్చారు. ఘన వ్యర్థాల సంపద తయారీ కేంద్రాన్ని సందర్శించి, గ్రామంలో నూతన రైతు భరోసా కేంద్రం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రత్యేక అధికారి నివాస్, జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్, మండల తహశీల్దార్ నరేంద్రనాథ్‌రెడ్డి, ఎంపిడిఓ ప్రవీణ్ కుమార్, సీఐ కిరణ్ కుమార్‌రెడ్డి, ఎస్సై నరేంద్రకుమార్‌రెడ్డి, మండల అధ్యక్షుడు గుణపం జయరామిరెడ్డి, కౌలురు ఎంపీటీసీ భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మెరుగైన వైద్యం కోసం పేదరికం అడ్డుకాకూడదు : మీనాక్షినాయుడు



ఆదోని (చైతన్యరథం): మెరుగైన వైద్యం కోసం పేదరికం అడ్డుకాకుడదన్న ఆశయంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సీఎంఆర్ఎఫ్ ద్వారా ప్రత్యేక నిధులు విడుదల చేయడం అభినందనీయమని నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ మీనాక్షినాయుడు వ్యాఖ్యానించారు. శనివారం సీఎంఆర్ఎఫ్ నుంచి వచ్చిన చెక్‌లను బాధితులకు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... ప్రజల ఆరోగ్య పరిరక్షణే కూటమి ప్రభుత్వ తొలి ప్రాధాన్యత అని, అనారోగ్య బారినపడి ఆర్థికంగా చితికిపోయి కష్టాలలో ఉన్న కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ సహాయం కొండంత అండ నిలుస్తుందన్నారు. నియోజకవర్గ పరిధిలోని 25 మందికి 17లక్షల 67 వేల106 రూపాయలు విలువైన చెక్‌లను అందజేయడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నేతలు పాల్గొన్నారు.

# స్వచ్ఛతలో పుట్టపర్తిని అగ్రస్థానంలో నిలుపుదాం

**●అందరం కలసి కట్టుగా పరిశుభ్ర పుట్టపర్తిగా మారుద్దాం**

**●పుట్టపర్తిఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి**



పుట్టపర్తి (చైతన్యరథం): పుట్టపర్తిని పరిశుభ్ర పుట్టపర్తి పట్టణంగా తీర్చిదిద్దుదామని నియోజవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా నెలలో మూడవ శనివారాన్ని స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని చేపట్టింది అందులో భాగంగా శనివారం పుట్టపర్తి పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం నుంచి కర్ణాటక నాగేపల్లిబ్రిడ్జి వరకు స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర కార్యక్రమానికి ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డితో పాటు పుట్టపర్తి నియోజవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ మాజీ మంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ప్రహ్లాద, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరయ్యారు. ముందుగా స్వచ్ఛతపై ప్రతిజ్ఞ చేశారు. పట్టణంలో స్వర్ణాంధ్ర.. స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా పట్టణంలో పరక పట్టి చెత్త చెదారాన్ని ఊడ్చారు. పుట్టపర్తి పట్టణంలో పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి పిలుపునిచ్చారు. చెత్త నుంచి సంపద సృష్టించి, స్వచ్ఛాంధ్ర కల సాకారం చేసుకోవడానికి ప్రజలంతా సహకరించాలని వారు కోరారు. ప్రపంచ ఆధ్యాత్మిక కేంద్రమైన పుట్టపర్తిని అత్యంత పరిశుభ్ర పట్టణంగా తీర్చిదిద్దాలని పట్టణ ప్రజలకు పిలుపునిచ్చారు. పట్టణంలో ఎక్కడపడితే అక్కడ చెత్త చెదారం వంటి వాటిని పడేయ వద్దని, మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో ఇంటింటికి చెత్త సేకరణ కార్యక్రమం అమలు చేస్తోందని వాటిని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పట్టణంలో ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలని అందుకు ప్రజలు సహకరించాలని కోరారు. ప్రజల భాగస్వామ్యంతో పుట్టపర్తి నగరాన్ని అత్యంత సుందర పట్టణంగా తీర్చిదిద్దడమే ధ్యేయంగా పనిచేస్తామని తెలిపారు. ఈ కార్ర్యమంలో పుట్టపర్తి పట్టణ ప్రజా ప్రతినిధులు, మున్సిపల్, వైద్య ఆరోగ్యశాఖ, పట్టణ ఆరోగ్యశాఖ, స్థానిక కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# పరిశుభ్రత పాటించడం అలవాటు చేసుకోవాలి




కమలాపురం (చైతన్యరథం): నగర పంచాయతీలో 'స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర' కార్యక్రమాన్ని ఎమ్మెల్యే పుత్తా క్రిష్ణ చైతన్యరెడ్డి ప్రారంభించారు. ప్రతి నెలా మూడో శనివారం ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తోంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ప్రతి పౌరుడు ఈ కార్యక్రమంలో భాగస్వామి అయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వ కార్యాలయాలను అందంగా, పరిశుభ్రంగా తీర్చిదిద్దడంతో పాటు ఫైళ్లను, ఫర్నీచర్‌ను క్రమ పద్ధతిలో ఉంచుకోవాలని సూచించారు. కాలుష్యం లేని పర్యావరణం, ఘన వ్యర్థాల సక్రమ నిర్వహణ, స్వచ్ఛమైన నీటి వనరులు, ఇళ్ల, అపార్టుమెంట్లు, కాలనీ, గ్రామాలు అన్నీ పరిశుభ్రంగా ఉండేలా అక్కడి వారిని భాగస్వాముల్ని చేయాలన్నారు. పాఠశాలలు, కాలేజీలు, యూనివర్సిటీలు, గుడులు, గోపురాలు, చర్చిలు, మసీదులు, పరిశ్రమల్లోను దీనిని అమలు చేయాలనే ప్రభుత్వ ఆదేశాలను అమలు చేయాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్‌లు పంపిణీ చేసిన కే.ఈ శ్యామ్



పత్తికొండ (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను నియోజకవర్గ ఎమ్మెల్యే శ్యామ్‌కుమార్ పంపిణీ చేశారు. 20 మంది బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి రూ.29.44 లక్షల మంజూరు కావడంతో సంబంధిత చెక్కులను శనివారం పత్తికొండ ఎమ్మెల్యే కే.ఈ శ్యామ్‌కుమార్ స్థానిక టీడీపీ కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కే.ఈ. శ్యామ్‌కుమార్ మాట్లాడుతూ కష్టకాలంలో కుటుంబానికి పెద్దకొడుకుగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అండగా ఉంటున్నారని అన్నారు. సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులను అందుకున్న లబ్ధిదారులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి, ఎమ్మెల్యే కేఈ శ్యామ్‌కుమార్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు.

## కాంగ్రెస్ హయాంలోనే అస్సాంలో అరాచకం

# నేనూ బాధితుడినే: అమిత్ షా



గువాహటి: ఆస్సాంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు తాను కూడా నిర్బంధాలను ఎదుర్కొన్నానని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. విద్యార్థిగా ఉన్నప్పుడు నిర్వహించిన ఆందోళన కారణంగా తనని జైల్లో పెట్టారని తనపట్ల కఠినంగా వ్యవహరించారని పేర్కొన్నారు. డెర్గావ్లోని లచిత్ బర్ఫుకాన్ పోలీసు అకాడమీ ప్రారంభోత్సవం సందర్భంగా శనివారం తన విద్యార్థి జీవితాన్ని ఆమిత్ షా గుర్తు చేసుకున్నారు. "అస్సాంలో హితేశ్వర్ సైకియా ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ప్రధాని ఇందిరా గాంధీకి వ్యతిరేకంగా విద్యార్థులంతా కలిసి ఆందోళన నిర్వహించాం. అప్పట్లో నన్ను 7 రోజుల పాటు జైల్లో పెట్టారు. నా పట్ల చాలా కఠినంగా వ్యవహరించారు. నాపై భౌతికంగా దాడి చేశారు కూడా" అని అమిత్ షా అన్నారు. సైకియా అస్సాంకు కాంగ్రెస్ తరపున రెండు పర్యాయాలు ముఖ్యమంత్రిగా వ్యవహరించారన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉండగా అస్సాంలో శాంతికి ఏమాత్రం కృషి చేయలేదని ఆమిత్ షా దుయ్యబట్టారు. తాము అధికారంలోకి వచ్చిన పదేళ్లలో రాష్ట్రంలో శాంతిభద్రతలు మెరుగయ్యాయని వెల్లడించారు. పది వేల మంది యువత ఆయుధాలను వీడి జనజీవన ప్రవంతిలో కలిశారని పేర్కొన్నారు. ఈ పోలీస్ అకాడమీకి లచిత్ బర్ఫుకన్ పేరు పెట్టినందుకు ముఖ్యమంత్రి హిమంత విశ్వశర్మకు కృతజ్ఞతలు తెలిపారు. మొఘలుల సామ్రాజ్యకాంక్షను, వారి దాష్టీకాలను ఎదుర్కొన్న వారిలో లచిత్ బర్ఫుకన్ ఒకరు. ఆయన చరిత్ర కేవలం అస్సాంకు మాత్రమే పరిమితం కాకుండా దేశవ్యాప్తంగా తెలియాల్సిన అవసరం ఉందని అమిత్ షా పేర్కొన్నారు.

# మధురం.. మధురం.. మన తమిళం!

### త్రిభాషా సూత్రంపై కేంద్రమంత్రి సన్నాయి నొక్కులు

### అన్ని భాషలనూ ఆస్వాదిద్దామని తమిళనాట పిలుపు

కేంద్రం, తమిళనాడు రాష్ట్రాల మధ్య జాతీయ విద్యావిధానం అమలు విషయంలో వివాదం నెలకొన్న సంగతి తెలిసిందే. ఈ తరుణంలో కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తమిళం మధురమైన భాషని అన్నారు. శనివారం ఆయన తమిళనాడులోని శ్రీపెరుంబుదూరులో జరిగిన కార్యక్రమంలో మాట్లాడారు రూ.1112 కోట్లతో ఎలక్ట్రానిక్ మానుఫ్యాక్చరింగ్ క్లస్టర్లను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. "తమిళం చాలా మధురమైన భాష మనమంతా తమిళ సంస్కృతిని గౌరవిస్తున్నాం. దేశానికి ఈ ప్రపంచానికి అందిన భాషల్లో అదొకటి. ఈ విషయంలో మనమంతా గర్వపడాలి. అలాగే అన్ని భారతీయ భాషలను అస్వాదిద్దాం. మన ప్రధాని అదే స్ఫూర్తితో పనిచేస్తున్నారు. ప్రతిభాషకు ప్రత్యేకస్థానం గుర్తింపు ఉండేలా చూసుకోవాలి అదే సమయంలో మన మధ్య స్నేహాలు, సంబంధాలకు దెబ్బతినకుండా ఉండేలా జాగ్రత్త పడాలి. మొత్తంగా మనదేశాన్ని ఐక్యంగా, మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మార్చుకోవడం. ప్రపంచం మన శక్తిని గుర్తించేలా చూసుకోవడం వంటి లక్ష్యాలను కలిగి ఉండాలి' అని మంత్రి అన్నారు. జాతీయ విద్యా విధానంలోని (304(1) త్రిభాషా సూత్రంపై రాజకీయ దుమారం రేగుతోంది. కొత్త విధానంలో భాగంగా మూడు భాషలను విద్యార్థులు నేర్చుకోవాల్సిందేనని, అందులో రెండు భారతీయ బాషలుండాలని, కేంద్ర ప్రభుత్వం నిర్బంధంగా హిందీని అందరిపై రుద్దడానికి దీనిని తెరపైకి తెచ్చిందని కొన్ని రాష్ట్రాలు ఆరోపిస్తున్నాయి. మరీ ముఖ్యంగా ఈ విషయంలో తమిళనాడు అగ్గిమీద



గుగ్గిలమవుతోంది. ఈ నేపథ్యంలో త్రిభాషా సూత్రంపై దేశ వ్యాప్తంగా పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది.




## పాక్ అలవాటు అందరికీ తెలుసు

### మొట్టినా మారని దాయాది

అంతర్జాతీయ వేదికగా భారత్‌పై నిందలేసేందుకు ప్రయత్నించిన పాకిస్థాన్‌కు మరోసారి భంగపాటు తప్పలేదు. సంబంధం లేని అంశాల్లోకి జమ్మూకశ్మీర్ ప్రస్తావనను తీసుకొచ్చిన దాయాదికి న్యూఢిల్లీ గట్టిగా బదులిచ్చింది. ఆ దేశానిది మతోన్మాద మనస్తత్వం అని దుయ్యబట్టింది. ఇలాంటి వ్యాఖ్యలతో అబద్ధాలను నిజం చేయలేరని, సీమాంతర ఉగ్రవాదాన్ని సమర్థించుకోలేరని చురకలంటించింది. అంతర్జాతీయ ఇస్లామోఫోబియా నిర్మూలన దినం సందర్భంగా ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీలో ఓ సమావేశం నిర్వహించారు. ఇందులో పాకిస్థాన్ ప్రతినిధి, ఆ దేశ విదేశాంగశాఖ మాజీ కార్యదర్శి తమ్మినా జంజువా మాట్లాడుతూ కశ్మీర్ అంశాన్ని ప్రస్తావించారు. దీన్ని భారత్ తీవ్రంగా ఖండించింది. ఐరాసకు భారత శాశ్వత ప్రతినిధి పర్వతనేని హరీశ్ మాట్లాడుతూ పాక్ తీరును ఎండగట్టారు. "అలవాటు మాదిరిగానే భారత కేంద్రపాలిత ప్రాంతమైన జమ్మూకశ్మీర్‌పై పాక్ ప్రతినిధి అసంబద్ధ వ్యాఖ్యలు చేశారన్నారు. ఇలా పదే పదే అవాస్తవాలు చెప్పినంత మాత్రాన వారి వాదన నిజమైపోదన్నారు. ఈ వ్యాఖ్యలతో వారు చేస్తున్న సీమాంతర ఉగ్రవాదాన్ని సమర్థించుకోలేరన్నారు. ఆ దేశ మతోన్మాద మనస్తత్వం ఏంటో అందరికీ తెలుసన్నారు. ఇలాంటి కుటిల ప్రయత్నాలు జమ్మూకశ్మీర్ వాస్తవ అంశాలను ఎన్నటికీ మార్చలేవని పేర్కొన్నారు.అది ఎప్పటికీ భారత్‌లో అంతర్భాగమే" అని హరీశ్ స్పష్టంచేశారు. భారత్ వైవిధ్యత, బహుళత్వాన్ని గౌరవిస్తుందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ప్రపంచంలో మత వివక్ష ఎక్కడున్నా న్యూఢిల్లీ తన వాదనను వినిపిస్తుందని వ్యాఖ్యానించారు. ఇటీవల కూడా భారత్‌పై పాక్ నోరుపారేసుకున్న సంగతి తెలిసిందే. బలూచిస్థాన్లో జరిగిన రైలు హైజాక్ ఘటనపై ఆ దేశ విదేశాంగ అధికార ప్రతినిధి షౌఖత్ అలీఖాన్ మాట్లాడుతూ న్యూఢిల్లీపై నిందలు వేశారు. దీనిపై భారత విదేశాంగ శాఖ ఘాటుగా స్పందించింది. ఉగ్రవాదానికి మూలం ఎక్కడుందో యావత్ ప్రపంచానికి తెలుసని దాయాదిని దుయ్యబట్టింది. అంతర్గత సమస్యలు, వైఫల్యాలకు ఇతరులను నిందించేబదులు పాకిస్థాన్ ఆత్మపరిశీలన చేసుకోవాలని హితవు పలికింది.

# కలియుగ కామధేనువు

### ఆసియాలోనే అత్యధిక పాలిచ్చిన ఆవుగా రికార్డు

సాధారణంగా ఒక ఆవు రోజుకు 5 లీటర్లు, లేదంటే 10 లీటర్ల పాలు ఇస్తుంది. ఇక కొన్ని ప్రత్యేకమైన జాతులకు చెందిన ఆవులు అయితే నిత్యం 20 లీటర్లకు పైనే ఇస్తుంటాయి. అయితే హరియాణాకు చెందిన ఓ ఆవు 24 గంటల వ్యవధిలో 87.7 లీటర్ల పాలు ఇచ్చి రికార్డు సృష్టించింది. ఒక రోజు వ్యవధిలో ఆసియాలోనే ఎక్కువ పాలు ఇచ్చిన ఆవుగా రికార్డు సాధించింది. కర్నాల్ జిల్లాలోని ఝిర్ఝూరీకి చెందిన సునీల్, శాంకీ అనే ఇద్దరు సోదరులు ఈ ఆవును పెంచుతున్నారు. కర్నాల్లోని నేషనల్ డైరీ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్లో నిర్వహించిన మేళాకు ఈ గోవును తీసుకొచ్చారు. ఈ పోటీలకు దేశవ్యాప్తంగా ఉన్న పలువురు రైతులు హాజరయ్యారు. ఈ మేళాలో సునీల్, శాంకీకి చెందిన ఆవు 24 గంటల్లో 87.7లీటర్ల పాలు ఇచ్చి కొత్త రికార్డు సృష్టించింది. ఆసియాలోనే అత్యధిక పాలు ఇచ్చిన ఆవుగా రికార్డ్ లిఖించుకుంది. "నా ఆవు పేరు సోనీ. అది హెూల్‌స్టెయిన్ ఫ్రైసియన్ జాతికి చెందినది. 87 లీటర్లకు పైగా పాలు ఇచ్చి ఆసియాలో అత్యధికంగా పాలు ఇచ్చిన గోవుగా రికార్డు సృష్టించింది. మా కుటుంబం చాలా కాలంగా పశుపోషణ చేస్తోంది. 2014 నుంచి రెండు పాడి పరిశ్రమలను నిర్వహిస్తున్నాం. అందులో దాదాపు 195 గోమాతలు ఉన్నాయి. ఆవులకు పాలను బట్టి ప్రత్యేక ఆహారం ఇస్తాం. సోనీకి 24 కిలోల సైలేజ్, 1.5కేజీల గడ్డి, 10 కిలోల పచ్చి మేత, 20కిలోల ప్రత్యేక దాణా అందిస్తాం" అని సునీల్ తెలిపారు.



వేసవిలో తన గోశాలలో ఉన్న ఆవుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తామని శాంకీ తెలిపారు. రోజుకు 30 క్వింటాళ్ల పాలను ఉత్పత్తి చేస్తామని వెల్లడించారు. అందులో కొన్ని పాలను నెస్లే కంపెనీకి, మిగతా వాటిని నగరంలోని వినియోగదారులకు సరఫరా చేస్తున్నామని చెప్పారు. "దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి వందలాది మంది పశువుల పెంపకందారులు ఈ మేళాలో పాల్గొన్నారు. సునీల్, శాంకీకి చెందిన హెూల్‌స్టెయిన్ ఫ్రైసియన్ జాతి ఆవు రికార్డు సృష్టించింది.

24 గంటల్లో 87.7 లీటర్ల పాలు ఇచ్చి ఆసియాలోనే ఎక్కువ పాలు ఇచ్చిన గోమాతగా రికార్డుకెక్కింది. భారతదేశంలో పాడి పరిశ్రమకు మంచి భవిష్యత్ ఉంది. కర్షక సోదరులందరూ గ్రామంలో రైతులతో కలిసి ఒక బృందాన్ని ఏర్పాటు చేసుకుని పాల ఉత్పత్తిపై చర్చలు జరపాలి. ఇది నగరానికి వలస వెళ్లకుండా గ్రామాల్లోనే మెరుగైన ఉపాధిని పొందడానికి, వారు మంచి ఆదాయాన్ని పొందడానికి ఉపయోగపడుతుంది" అని నేషనల్ డైరీ రీసెర్చ్ ఇన్ స్టిట్యూట్ డైరెక్టర్ ధీర్ సింగ్ తెలిపారు.

# పాక్ సేనను చంపేశాం!

## 214మంది రాజకీయ ఖైదీలు హతమన్న బలూచ్ మిలిటెంట్లు

పాకిస్థాన్‌లోని వేర్పాటువాద బలూచ్ మిలిటెంట్లు మంగళవారం ప్రయాణికుల రైలును హైజాక్ చేసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో బలూచ్ లిబరేషన్ ఆర్మీ కీలక ప్రకటన చేసింది. తమ రాజకీయ ఖైదీలను విడుదల చేసేందుకు పాకిస్థాన్ ప్రభుత్వానికి ఇచ్చిన సమయం ముగియడంతో తమ చెరలోవున్న 214 మంది పాక్ సైన్యాన్ని చంపేసామని పేర్కొంది. ఆపరేషన్ ముగిసిందంటూ ఇస్లామాబాద్ ప్రభుత్వం చేసిన ప్రకటనను కూడా ఖండించింది. మా రాజకీయ ఖైదీల విడుదలకు పాకిస్థాన్ సైన్యానికి 48 గంటల సమయం ఇచ్చాం. మా చెరలో బందీలుగా ఉన్న వారిని రక్షించుకునేందుకు సైన్యానికి మేము ఇచ్చిన చివరి అవకాశం. కానీ, పాక్ తన మొండితనాన్ని, సైనిక దురహంకారాన్ని ప్రదర్శించింది.



ఫలితంగా శత్రు సైన్యానికి చెందిన 214 మందిని మేం హతమార్చాం. బీఎల్ఏ ఎప్పుడూ అంతర్జాతీయ చట్టాలకు అనుగుణంగానే వ్యవహరిస్తుంది. అయితే ఇస్లామాబాద్ సైన్యం తమ సిబ్బందిని కాపాడుకునేందుకు బదులుగా మాతో పోరాడాలని ప్రయత్నించింది. ఫలితంగా బందీలను కోల్పోయింది. జాఫర్ ఎక్స్‌ప్రెస్ బోగీల్లోని బందీలను రక్షించేందుకు పాకిస్థాన్‌లోని ఎస్ఎసీ కమాండోలు రాగానే మా యోధులు వారిని చుట్టిముట్టి భీకర దాడి చేశారు. గంటల పాటు సాగిన దాడుల్లో పలువురు బందీలను ఉరితీయగా.. ఎస్ఎస్ఓ కమాండోలు భారీ ప్రాణనష్టాన్ని చవిచూశారు.

మా వాళ్లు చివరి బుల్లెట్ వరకు పోరాడారు. చనిపోయిన తిరుగుబాటుదారుల మృతదేహాలను చూపించి విజయం సాధించామని ఇస్లామాబాద్ ప్రభుత్వం వాస్తవాలను కూడా కప్పిపుచ్చుతోంది. సైన్యం, ఇంటెలిజెన్స్ బృందం ఉన్నప్పటికీ బందీలను రక్షించుకోవడంలో శత్రు సైన్యం విఫలమైంది. యుద్ధ సూత్రాలకు కట్టుబడి మేం విడుదల చేసిన వారిని కాపాడినట్లు ప్రకటించుకుంటుంది. ఈ యుద్ధం ఇంకా ముగియలేదు. బలూచ్ యోధులు వివిధ ప్రాంతాల్లో మెరుపుదాడులతో ఆక్రమిత సైన్యాన్ని లక్ష్యంగా చేసుకుంటున్నారు. ఈ ఆపరేషన్లో బలూచ్ విజయం సాధించింది' అని మిలిటెంట్ సంస్థ పేర్కొంది. ఇక, హైజాక్ సమయంలో మరణించిన బీఎల్ఎలకు మిలిటెంట్ సంస్థ నివాళులర్పించింది.

పాక్‌లోని క్వెట్టా నుంచి పెషావర్‌కు 440మంది ప్రయాణికులతో వెళ్తున్న జాఫర్ ఎక్స్ప్రెస్‌ను బలూచ్ వేర్పాటువాదులు హైజాక్ చేసిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో 26మంది బందీలు మరణించగా.. దాదాపు 33మంది వేర్పాటువాదులను మట్టుబెట్టి మిగతా ప్రయాణికులు అందరినీ సురక్షితంగా విడిపించామని పాకిస్థాన్ సైన్యం ప్రకటించింది. బలూచ్ మిలిటెంట్లు చంపిన 26 మంది బందీల్లో 18 మంది సైనికులని పాక్ ఆర్మీ కూడా పేర్కొంది. ఇక, ఈ ఆపరేషన్ ముగిసినట్లు ప్రకటన విడుదల చేసింది. అయితే, బలూచ్ మిలిటెంట్లు ఇందుకు విరుద్ధంగా పేర్కొనడం గమనార్హం.



### 'అమెరికాలో మోదీకి గుంతలు కనిపించకూడదనుకున్నా'

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అధికారంలోకి వచ్చిన దగ్గరినుంచి అనూహ్యంగా వ్యవహరిస్తున్నారు. ఈ క్రమంలో మరోసారి కీలక వ్యాఖ్యలు చేస్తున్నారు. తనతో భేటీ అయ్యేందుకు అమెరికాకు వచ్చిన భారత ప్రధాని మోదీ, ఇతర ప్రపంచ నేతలకు టెంట్లు, గ్రాఫిటీ (రాతలు), గుంతలు కనిపించకూడదనుకొన్నామన్నారు. ఇందులో భాగంగా రాజధాని వాషింగ్టన్ డీసీని సుంద రంగా తీర్చిదిద్దుతున్నామని పేర్కొన్నారు. "మేం మా నగ రాన్ని శుభ్రం చేస్తున్నాం. నేరాలు లేకుండా చూసుకుం టాం. ఇక్కడ రాసే రాతలను చెరిపేస్తాం. ఇప్పటికే గుడా రాలను తొలగిస్తున్నాం. దీనిపై అధికారులతో కలిసి పని చేస్తున్నాం. ఈ విషయంలో వాషింగ్టన్ డీసీ మేయర్ మెరుగైన పనితీరు చూపించారు. స్టేట్ డిపార్ట్‌మెంట్ ఎదు రుగా చాలా టెట్లు ఉన్నాయని మేం చెప్పగానే వాటిని తొలగించారు. ప్రపంచం మొత్తం చర్చించుకునేలాంటి రాజధానిని మేం కోరుకుంటున్నాం" అని ట్రంప్ వెల్లడించారు.

"భారత ప్రధాని, ఫ్రాన్స్ అధ్యక్షుడు, యూకే ప్రధాని వీరంతా ఇటీవల అమెరికాకు వచ్చారు. వారు వచ్చినప్పు డు టెంట్లు, గ్రాఫిటీ, విరిగిన బారికేడ్లు, రోడ్లపై గుంతలు ఉండకూడదనుకున్నాను. అలాగే అవిలేకుండా సుందరం గా మార్చగలిగాం. వాషింగ్టన్ డీసీని నేరరహిత రాజ ధానిగా మార్చనున్నాం. ప్రజలు ఎవరైనా ఇక్కడికి వచ్చిన పుడువారు ఎలాంటి నేరాల బారినపడకుండా చూసు కుంటాం. ఎప్పుడూ లేనంత శుభ్రంగా, మెరుగ్గా, సురక్షి తంగా తీర్చిదిద్దుతాం. పూర్తిస్థాయిలో అలా మార్చేందుకు మాకు ఎక్కువ సమయమేమీ పట్టదు" అని అన్నారు.

ఫిబ్రవరిలో ప్రధాని మోదీ అమెరికాలో పర్యటించిన సంగతి తెలిసిందే. ట్రంప్– మోదీ ద్వైపాక్షిక చర్చల్లో పాల్గొన్నారు. ఆయన రెండోసారి అధ్యక్ష పదవి చేపట్టిన వారాల వ్యవధిలోనే పలు దేశాల నాయకులతో సమావేశ మయ్యారు. ఇజ్రాయెల్,జపాన్ ప్రధానులు, జోర్డాన్ రాజు తో భేటీ అయ్యారు. ఉక్రెయిన్–రష్యా యుద్ధం ముగింపు దిశగా ప్రయత్నాలు జరుగుతోన్న తరుణంలో పలువురు అధినేతలు రానున్నారు. ఈ నేపథ్యంలో ట్రంప్ స్పందన వచ్చింది.

## క్షిపణిని ప్రయోగించి
# ఐసిస్ అగ్రనేతను లేపేశారు!

ఉగ్రవాద కట్టడిలో అమెరికాకు భారీ విజయం లభించింది. ఇస్లామిక్ స్టేట్ గ్లోబల్ ఆపరేషన్స్ చీఫ్ అబ్దుల్లా మక్కీ ముస్లిహ్ అల్ రిఫాయ్ అలియాస్ అబు ఖదీజాను అగ్రరాజ్యం మట్టు బెట్టింది. ఇరాకీ ఇంటెలిజెన్స్, భద్రతా దళాల సంయుక్త సహకారంతో ఇరాక్‌లో జరిపిన ఆప రేషన్‌లో అతడిని క్షిపణి ప్రయోగించి హత మార్చింది. ఇందుకు సంబంధించిన వీడియో దృశ్యాలను అమెరికా సెంట్రల్ కమాండ్ విడుదల చేసింది.మార్చి 13న జరిగిన ఈ సీక్రెట్ ఆపరేషన్ వివరాలు తాజాగా బయటికొచ్చాయి.అబు ఖదీజా కారులో వెళ్తుండగా అమెరికా దళాలు క్షిపణి ప్రయోగించింది. దీంతో ఘటనాస్థలంలోనే అతడు మరణించాడు. అతడితోపాటు మరో ఐసిస్ ఉగ్ర వాది కూడా చనిపోయినట్లు యూఎస్ సెంట్రల్ కమాండ్ వెల్లడించింది. దాడి అనంతరం మృత దేహాలను స్వాధీనం చేసుకున్నారు. వీరిద్దరి శరీరా



లకు సూసైడ్ బాంబులు అమర్చి ఉన్నాయని, మరిన్ని ఆయుధాలు కూడా వెంటఉన్నట్లు భద్రతా దళాలు తెలిపాయి. గతంలో ఓ ఆపరేషన్‌నుంచి అబు ఖదీజా త్రుటిలో తప్పించుకోగా.. అప్పట్లో అతడి డీఎన్ఏ నమూనాను సేకరించారు. దాని ఆధారంగా తాజాగా డీఎన్ఏ పరీక్షలు నిర్వహించి ఖదీజా మృతిని ధ్రువీకరించారు.

### అతడి దుర్భర జీవితం ముగిసింది: ట్రంప్

తొలుత ఇరాక్ ప్రధాని అతడి మృతి వార్తను ప్రకటించారు. అనంతరం అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కూడా స్పందించారు. "ఇరాక్‌లో ఐసిస్ అగ్రనేతను హతమార్చాం. అతడి కోసం మా ధైర్య వంతమైన యుద్ధ యోధులు నిర్విరామంగా వేటా డారు. ఇప్పుడు అతడి దుర్భరజీవితం ముగిసింది. బలంతోనే శాంతిని సాధించాం" అని తన ట్రూత్ సోషల్ మీడియాలో రాసుకొచ్చారు.

అబు ఖదీజా ఐసిస్ ముఠాలో రెండో అత్యంత శక్తిమంతమైన నాయకుడిగా ఉన్నాడు. ఈ సంస్థ గ్లోబల్‌ఆపరేషన్స్‌ను పర్యవేక్షిస్తున్న అతడు ప్రపంచ వ్యాప్తంగా అత్యంత ప్రమాదకర ఉగ్రవాదుల్లో ఒకడు. 2023లో అతడిపై అగ్రరాజ్యం ఆంక్షలు విధించింది. ఐసిస్‌కు వ్యతిరేకంగా అమెరికా నేతృ త్వంలోని సంకీర్ణ భద్రతా దళం కొన్నేళ్లుగా కీలక మిలిటరీ ఆపరేషన్లు చేపట్టింది. ఫలితంగా 2017 నాటికి ఇరాక్,2019నాటికి సిరియాలో ఈ సంస్థ ను చాలావరకు నిర్వీర్యం చేశారు. అయినప్పటికీ ఈ రెండు దేశాల్లో మారుమూల ప్రాంతాల్లో ఇప్పటికీ ఈ గ్రూప్ నాయకులు నక్కి తమ కార్యకలాపాలు సాగిస్తున్నారు.

# వాటర్ బెడ్‌పై 10రోజులు రెస్ట్
## వేతనం రూ.4.7లక్షలు

ఏపనీ చేయకుండా ఒక పది రోజులపాటు బెడ్‌మీద విశ్రాంతి తీసుకున్న వ్యక్తులు రూ.4.7లక్షలు సంపాదించేస్తున్నారు. ఫుడ్ కూడా నోటి దగ్గరకే వస్తుంది. ఫోన్ వాడుకో వచ్చు.. ఇష్టమైన వాళ్లతో మాట్లాడుకోవచ్చు. ఇన్ని సౌకర్యాలు కల్పిస్తోన్న వేతనంతో కూడిన బెడ్ రెస్ట్ వెనక అసలు ఉద్దేశం ఏంటంటే.?

ఇదంతా ఒక ప్రయోగం. ఫ్రాన్స్‌లోని మెడెస్ స్పేస్ క్లినిక్‌లో యూరోపియన్ స్పేస్ ఏజెన్సీ దీనిని నిర్వహిస్తోంది. అంతరిక్షయా నంలో మానవ శరీరంపై ఉండే ప్రభావాలను అంచనా వేయడానికి దీనిని చేస్తున్నారు. ఈ వాటర్ బెడ్‌కు సంబంధించిన చివరి ప్రయో గం ప్రారంభమైందని ఈఎస్ఏ ఇటీవల వెల్ల డించింది. దానిలో భాగంగా కొందరు వాలం



టీర్లను ఎంపికచేశారు. ఎటువంటి అలర్జీలు, ఆహారం విషయంలో పరిమితులులేని మగవా రిని మాత్రమే ఎంచుకున్నారు."ఈ ప్రయోగం నిమిత్తం బాత్‌టబ్ మాదిరిగా ఉన్న కంటైనర్ల లో పదిమంది వాలంటీర్లను పడుకోబెట్టారు. ఆ బాత్‌టబ్‌ను వాటర్‌ప్రూఫ్ ఫ్యాబ్రిక్‌తో కవర్ చేశారు. దాంతో వారు నీటిలో తేలియాడుతు న్నట్టుగానే ఉంటారు.కానీ వారికిఎలాంటి తడి అంటదు.వారితల,చేతులు మాత్రమేపైకి ఉం టాయి. అంతరిక్ష కేంద్రంలో వ్యోమగాములు తేలియాడినట్టుగానే దాదాపువీరికి కూడా అదే అనుభూతి కలుగుతుంది"అని ఈఎస్ఏ వెల్ల డించింది.బాత్రూంకు వెళ్లాలంటే..కంటైనర్లలో ఉన్న మాదిరిగానేవారి పొజిషన్ మార్చకుండా ట్రాలీల్లో తరలిస్తారు. తినేటప్పుడు మాత్రం మెడ దగ్గర ఒక దిండు, ఒక తేలియాడే బోర్డు పై ఆహారాన్నివారి ముందు ఉంచుతారు.వారు ఎక్కడికీవెళ్లే పరిస్థితి ఉండదు కాబట్టి ఫోన్లో తమవారితో మాట్లాడు కోవడానికి మాత్రం అనుమతి ఉంటుంది. ఇక ఈ పది రోజుల ప్రక్రియ తర్వాత.. మరో ఐదు రోజుల పాటు వారినుంచి ప్రయోగవివరాలు తీసుకుంటారు. వారి శారీరక పరిస్థితి ఎలా ఉందో తెలుసు కుంటారు.ఈమొత్తం ప్రక్రియ కోసం ఐదువేల యూరోలు(రూ.4.72లక్షలు) చెల్లిస్తున్నారు.

## అమెరికాలో పెనుతుపాను ఐదుగురి మృతి

అమెరికాను పెను తుపాను వణికిస్తోంది! పెద్దఎత్తున టోర్న డోలు విరుచుకుపడుతున్నాయి. దుమ్ముధూళితో కూడిన బలమైన గాలులు ప్రమాదాలకు కారణమవుతున్నాయి. ఆయా రాష్ట్రాల్లో 100కుపైగా కార్చిచ్చులు చెలరేగాయి. ప్రతికూల వాతావరణ పరిస్థితుల కారణంగా ఇప్పటివరకు ఐదుగురు మృతిచెందారు.మిసోరీలోని బేకర్స్‌ఫీల్డ్ ప్రాంతం లో టోర్నడో ధాటికి ఇద్దరు మృతి చెందగా.. పలువురికి గాయాలైనట్టు అధికారులు వెల్లడించారు. టెక్సాస్ పాన్ హ్యాండిల్‌లోని అమరిల్లో కౌంటీలో మరో ముగ్గురు ప్రాణా లు కోల్పోయారు.మిస్సోరీలో టోర్నడోలు బెంబేలెత్తిస్తున్నా యి.దీంతో స్థానికంగా పలుభవనాలు దెబ్బతిన్నాయి.. అల బామా,కెంటకీ,మిసిసిపీ, టెనసీ, ఇల్లినోయీ, ఇండియానా, టెక్సాస్, టెన్నెసీ రాష్ట్రాలకూ టోర్నడోల ముప్పు పొంచి ఉందని జాతీయ వాతావరణ సేవల విభాగం ఇప్పటికే హెచ్చరికలు జారీచేసింది. కెనడా సరిహద్దు నుంచి టెక్సాస్ వరకు గంటకు 130 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉందని అంచనా. ఓక్లహోమా, మిస్సోరీ, న్యూ మెక్సికో, టెక్సాస్, కాన్సస్‌లలో కార్చిచ్చులు చెలరేగడంతో ఆయా ప్రాంతాలనుంచి ఖాళీ చేయాలని నివాసితులను ఆదేశించింది. మరోవైపు.. మిన్నెసోటా, సౌత్ డకోటాలోని కొన్ని ప్రాంతాలకు మంచుతుపాను ముప్పు పొంచి ఉందని వాతావరణ అధికారులు హెచ్చరించారు. మార్చిలో ఇలాం టి ప్రతికూల వాతావరణ పరిస్థితులు అసాధారణమేమీ కాదని,అయితే..ఈసారి విస్తృతి, తీవ్రత అధికంగా ఉందని జాతీయ వాతావరణ సేవలవిభాగం నిపుణుడు బిల్ బంటింగ్ చెప్పారు.

## పోరాడి ఓడిన ఢిల్లీ

# డబ్ల్యూపీఎల్-3 విజేతగా ముంబయి

డబ్ల్యూపీఎల్ విజేతగా ముంబయి నిలిచింది. ఢిల్లీతో జరిగిన ఉత్కంఠభరితమైన ఫైనల్ మ్యాచ్‌లో 8 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. రెండోసారి టైటిల్‌ను సొంతం చేసుకుంది. 150 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఢిల్లీ జట్టు 9 వికెట్ల నష్టానికి 141 పరుగులకు పరిమితమైంది. రోడ్రిగ్స్ (30), మరిజేన్ కాప్ (40) మినహా పెద్దగా ఎవరూ రాణించలేదు. ముంబయి బౌలర్లలో బ్రంట్ 3 వికెట్లు పడగొట్టగా.. అమీలియా కెర్ 2, ఇస్మాయిల్, మ్యాథ్యూస్, ఇషాక్యూ తలో వికెట్ తీశారు. దీంతో డబ్ల్యూపీఎల్ చరిత్రలో వరుసగా మూడోసారి ఫైనల్‌కు వెళ్లి ఒక్కసారి కూడా విజయం సాధించని జట్టుగా ఢిల్లీ నిలిచింది.

లక్ష్య ఛేదనకు దిగిన ఢిల్లీకి ఆదిలోనే ఎదురుదెబ్బ తగిలింది. మూడు ఓవర్లలోపే ఓపెనర్లు మెగ్ లాన్నింగ్ (13), షెఫాలీ వర్మ (4) పెవిలియన్‌కు చేరారు. బ్రంట్ బౌలింగ్‌లో లాన్నింగ్ బౌల్డ్ కాగా.. ఇస్మాయిల్ వేసిన మూడో ఓవర్ చివరి బంతికి వర్మ వికెట్ల ముందు దొరికిపోయింది. జోనాసేన్ (13) ఇన్నింగ్స్ నిర్మించే ప్రయత్నం చేసినప్పటికీ.. అమీలియా కెర్ బౌలింగ్‌లో భాటియాకు క్యాచ్ ఇచ్చి వెనుదిరిగింది. క్రీజులో నిలదొక్కుకొని ఆడుతున్న రోడ్రిగ్స్ కూడా జట్టు స్కోరు 66 పరుగుల వద్ద కెర్ బౌలింగ్‌లోనే కాట్ అండ్ బౌల్డ్‌గా పెవిలియన్‌కు చేరింది. దీంతో జట్టు ఒక్కసారిగా కష్టాల్లో పడింది. చివర్లో మరిజేన్ కాప్ (40), నికీ ప్రసాద్ (25) జట్టును విజయతీరాలకు చేర్చేందుకు ప్రయత్నించినప్పటికీ ఫలితం లేకపోయింది.

అంతకుముందు టాస్ ఓడి బ్యాటింగుకు దిగిన ముంబయి నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 149 పరుగులు చేసింది. హర్మన్ ప్రీత్ కౌర్ (44 బంతుల్లో 66) కెప్టెన్ ఇన్నింగ్స్‌తో ఆకట్టుకుంది. నాట్ సీవర్ (30) ఫర్వాలేదనిపించింది. కమలిని (10), అమన్ జోత్ కౌర్ (14), సంస్కృతి గుప్తా (8) పరుగులు చేశారు. అమేలియా కెర్ (2), సజీవన్ సజన (0) నిరాశపర్చారు. ఢిల్లీ బౌలర్లలో మరిజేన్ కాప్ 2, జెస్ జోనాస్సెన్ 2, చరణి 2, అన్నాబెల్ సదర్లాండ్ ఒక వికెట్ పడగొట్టారు.



## ఏమో.. ఆ ఒక్క మ్యాచ్‌కోసం
## రిటైర్మెంట్ వెనక్కి తీసుకుంటానేమో
### 2028 ఒలింపిక్స్ ఫైనల్‌పై విరాట్ కోహ్లి కామెంట్



టీమ్ ఇండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లి టీ20 ఫార్మాట్‌కు రిటైర్మెంట్‌ను ప్రకటించిన సంగతి తెలిసిందే. 128 ఏళ్ల తర్వాత 2028లో లాస్‌ఏంజిల్స్‌లో జరగనున్న ఒలింపిక్స్‌లో క్రికెట్‌ను చేర్చనున్నారు. ఒకవేళ టీమిండియా అప్పుడు ఫైనల్‌కు చేరుకుంటే టీ20ల్లో తన రిటైర్మెంట్‌ను వెనక్కు తీసుకుంటానేమో అని కోహ్లి వ్యాఖ్యానించాడు. '2028 ఒలింపిక్స్‌లో టీమిండియా ఫైనల్‌కు చేరుకుంటే... నేను ఆ ఒక్క మ్యాచ్ ఆడేందుకైనా టీ20ల్లో నా రిటైర్మెంట్‌ను వెనక్కి తీసుకుంటాను. ఒలింపిక్స్‌లో పతకం గెలవడం అద్భుతమే కదా' అని ఇన్నోవేషన్ ల్యాబ్ ఇండియన్ స్పోర్ట్స్ సమ్మిట్‌లో విరాట్ కోహ్లి మాట్లాడాడు.

కోహ్లి వయసు ప్రస్తుతం 36 సంవత్సరాలు. ప్రపంచంలోకెల్లా ఫిట్టెస్ట్ క్రికెటర్. అయితే విరాట్ కెరీర్ ఆరంభంలో కాస్త బొద్దుగా ఉండేవాడు. ఫిట్నెస్ సాధించడానికి తనను ప్రేరేపించిన అంశాల గురించి విరాట్ వివరించాడు. 'క్రికెట్‌లో కొన్ని కఠినమైన టూర్ల తర్వాత నాకు ఫిట్‌గా మారాలనే ఆలోచన వచ్చింది. కానీ ఈ విషయంలో మా అమ్మను ఒప్పించడానికి చాలా కష్టపడాల్సి వచ్చింది. ఆమె నేను అనారోగ్యంగా కనిపిస్తున్నా అనుకుంది. కానీ ఈ ప్రపంచం నాకు ఫిట్‌నెస్ మీద ఉన్న శ్రద్ధ గురించి మాట్లాడుకుంటోందని వివరించా. నేనేం అనారోగ్యంగా లేనని మా అమ్మకు నచ్చజెప్పా' అన్నాడు.

ఐపీఎల్ 2025 సీజన్ నేపథ్యంలో విరాట్ కోహ్లి ఆర్సీబీ జట్టుతో శనివారం కలిశాడు. 'కింగ్ ఇక్కడ ఉన్నాడు. అందరికన్నా రెండు అడుగులు (కొన్నిసార్లు ఇంకా ఎక్కువ) ముందున్నాడు' అని ఆర్సీబీ ఫ్రాంచైజీ తమ సోషల్ మీడియా ఖాతాలో పోస్ట్ చేసింది. ఇటీవల జరిగిన ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీలో భారత్ విజేతగా నిలిచింది. ఈ టోర్నీలో కోహ్లి మంచి టచ్‌లో కనిపించాడు. రోహిత్ శర్మ కెప్టెన్సీలో ఫైనల్లో న్యూజిలాండ్‌ను ఓడించిన టీమిండియా మూడోసారి ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీని కైవసం చేసుకుంది. కోహ్లి ఈ టోర్నీలో అయిదు మ్యాచుల్లో 54.50 యావరేజ్‌తో 218 పరుగులు చేశాడు. చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో శతకంతో అజేయంగా నిలిచాడు. సెమీఫైనల్లో ఆస్ట్రేలియా మీద కీలకమైన 84 పరుగులు సాధించాడు. ఐపీఎల్ 2025 సీజన్ కోసం ఆర్సీబీ యాజమాన్యం రజిత్ పటీదార్‌ను కెప్టెన్గా నియమించింది. మార్చి 22న ఆర్సీబీ తన తొలి మ్యాచ్‌ను ఈడెన్ గార్డెన్స్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్‌తో ఆడనుంది.

## ఘోరమా..! గౌరవమా!!
### కింగ్ కోహ్లి స్థానంలోకి రజత్ పటీదార్



మరి కొన్ని రోజుల్లో ఐపీఎల్ 2025 సీజన్ ప్రారంభం కానుంది. గత 17ఏళ్లుగా ఐపీఎల్ టైటిల్ రాయల్ చాలెంజర్స్ బెంగ ళూరునుఅందని ద్రాక్షలా ఊరిస్తూనే ఉంది. కనీసం ఈసారైనా విజేతగా నిలవాలని అభిమానులు కోరుకుంటున్నారు. 2008లో మొదటి సీజన్ ప్రారంభమైన నాటినుంచి 2024 వరకు ఆర్సీబీ మూడుసార్లు ఫైనల్ కు చేరుకుంది. 2009,2011,2016 సీజన్ల లో విజయం ముంగిట బోల్తాపడి, రన్న రప్‌తో సరిపెట్టుకుంది.

**కీలక దశలో చేతులెత్తేస్తూ..**

స్టార్ ఆటగాళ్లతో కళకళలాడే ఆర్సీబీ జట్టుకు భారీ సంఖ్యలో అభిమానులున్నారు. తనదైన రోజు ఎంతటి బలమైన టీమునైనా తేలికగా ఓడించగలదు. కానీ చాలా సీజన్లు గా లీగ్ దశలో బాగా ఆడి కీలకమైన ప్లేఆఫ్స్‌లో చేతులెత్తేస్తూ వస్తోంది. గత 2024 సీజన్‌లో అయితే ప్రథమార్థంలో ఆర్సీబీ ఘోరంగా విఫలమైంది. మొదటి 8 మ్యాచుల్లో ఏకంగా 7 మ్యాచుల్లో ఓడి పోయింది. కానీ తర్వాత అనూహ్యంగా పుంజుకొని వరుసగా ఆరు మ్యాచులు గెలి చి ప్లేఆఫ్స్‌కు చేరుకుంది. అభిమానుల్లో మరోసారి ఆశను, ఆసక్తిని రేకెత్తించింది. కానీ ఎలిమినేటర్ మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్ చేతిలో ఓడి తిరిగి ఎప్పటిలానే ఇంటిముఖం పట్టింది. ఈసారి మాత్రం పరాజయాలు పునరావృతం కావొద్దని ఆట గాళ్లతోపాటు, అభిమానులూ బలంగా కోరు కుంటున్నారు. ఆర్సీబీ యాజమాన్యం కూడా దాదాపు టీం మొత్తాన్ని ప్రక్షాళన చేసింది.

**పడిలేచిన కెరటమే కెప్టెన్‌గా..**

ఈసారి జరిగిన ఐపీఎల్ మెగా వేలానికి ముందు ఆర్సీబీ విరాట్ కోహ్లి, రజత్ పటీదార్, యశ్ దయాళ్‌ను రిటైన్ చేసుకుంది. గతంలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు కెప్టెన్‌గా వ్యవహరించిన కింగ్ కోహ్లీనే మరోసారి జట్టు పగ్గా లు చేపడతారని అభిమానులు ఆశపడ్డారు. కానీ ఆర్సీబీ యాజమాన్యం సారథ్య బాధ్య తలను రజత్ పటీదార్‌కు అప్పగించింది. ఈ నిర్ణయానికి కోహ్లి కూడా మద్దతు తెలిపా డు. మూడేళ్ల ముందు రూ.20 లక్షల కనీస ధరకూ అన్ సోల్డ్‌గా మిగిలిపోయిన రజత్ ను నేడు ఆర్సీబీ ఏకంగా రూ. 11కోట్లు వెచ్చించి రిటైన్ చేసుకుంది. అతడి ఆట తీరులో వచ్చిన మార్పే దానికి కారణం. ఇప్పటి వరకు తాను ఆడింది కేవలం 27 ఐపీఎల్ మ్యాచులే... కానీ అందులో ఒక సెంచరీ, 7 హాఫ్ సెంచరీలున్నాయి. 2021 తన మొదటి సీజన్లో 4 మ్యాచుల్లో కేవలం 71 పరుగులు చేశాడు. దీంతో అతడిని ఆర్సీబీ తరువాతి సీజనకు విడిచిపెట్టింది. ఏ జట్టూ కొనుక్కోవడానికి ఆసక్తి చూప లేదు. 2022 సీజన్‌కు ముందు ఓ యువ ఆటగాడు గాయపడితే అతడి స్థానంలో తిరి గి రజత్ పటీదార్‌ను ఆర్సీబీ తీసుకుంది. అదే సీజన్‌లో ఎలిమినేటర్ మ్యాచ్ లఖ్నవూ పై 54 బంతుల్లోనే 112 పరుగులతో అజే యంగా నిలిచి ఆర్సీబీకి అద్భుత విజయాన్ని అందించాడు. అప్పటినుంచి జట్టులో కీలక ఆటగాడిగా ఎదిగాడు. ప్రస్తుతం ఏకంగా కెప్టెన్‌గా మారాడు. లేచిన కెరటంలా... రజత్ పటీదార్ తన కెరీర్‌లో నిలదొక్కుకున్నాడు. అలాగే ఆర్సీబీ ని ఐపీఎల్‌లో విజేతగా నిలిపి ఎడతెగని నిరీక్షణకు తెరదించాల్సిన బాధ్యత అతడి భుజస్కంధాలపై ఉంది.

**దండయాత్ర చేసే దళం!**

ఎప్పటిలానే ఈసారి కూడా ఆర్సీబీ జట్టు చక్కటి సమతూకంతో ఉంది. ప్రత్యర్థి జట్లపై నిర్దయగా దండయాత్ర చేసే దళంగానే కనిపిస్తోంది! కింగ్ కోహ్లి టాలెంట్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఐపీఎల్లో పరుగుల వరద పారిస్తాడు. ఫీల్డింగ్‌లోనూ చిరుతను తలపిస్తాడు. రజత్ పటీదార్ బ్యాటింగ్‌లో సునామీనే సృష్టించగలడు. దేవత్ పడికల్ వీరబాదుడికి, ఫిల్ సాల్ట్ నిలకడకు పెట్టింది పేరు. మిడిల్ ఆర్డర్ కూడా బలంగానే కనిపిస్తోంది. లివింగ్ స్టోన్, కృనాల్ పాండ్య, స్వప్నిల్ సింగ్, టిమ్ డేవిడ్‌లాంటి మెరికలైన ఆల్‌రౌండర్లు న్నారు. యశ్‌దయాల్, భువనేశ్వర్ కుమార్, జోష్ హేజిల్ వుడ్, లుంగీ ఎంగిడి, నువాన్ తుషారలాంటి సీమ్ బౌలర్లకు కొదవ లేదు. సూయాష్ శర్మ, మోహిత్ రాథీలాంటి మిస్టరీ స్పిన్నర్లున్నారు. ఇలా మొత్తంగా ఈసారి కూడా ఆర్సీబీ జట్టు నైపుణ్యంగల ఆటగాళ్లతో నిండి ఉంది.

జట్టు: రజత్ పటీదార్, విరాట్ కోహ్లి, టిమ్ డేవిడ్, దేవత్ పడికల్, ఫిల్ సాల్ట్, జితేష్ శర్మ, స్వస్తిక్ చికారా, జాకబ్ బెత్వెల్, లివింగ్ స్టోన్, కృనాల్ పాండ్య, మనోజ్ భాండగే,మోహిత్ రాథీ,రొమారియో షెపర్డ్, యశ్ దయాళ్, భువనేశ్వర్ కుమార్, లుంగి ఎంగిడి, జోష్ హేజిల్ వుడ్, అభినందన్ సింగ్, రసిక్ సలామ్, స్వప్నిల్ సింగ్, సూయాష్ శర్మ, నువాన్ తుషారా.






## హీరోయిన్లు.. నో చెప్పారు!

హాస్యనటుడు సప్తగిరి ప్రధాన పాత్రలో నటించిన చిత్రం 'పెళ్లికాని ప్రసాద్'. అభిలాష్‌రెడ్డి దర్శకుడు. ప్రియాంక శర్మ హీరోయిన్. మార్చి 21న సినిమా విడుదలైంది. ఈ నేపథ్యంలోనే శనివారం చిత్రబృందం ప్రెస్‌మీట్ నిర్వహించింది. ఇందులో పాల్గొన్న సప్తగిరి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. చాలామంది హీరోయిన్లు కథను రిజెక్ట్ చేశారని, తాను కమెడియన్ కనుక.. తన పక్కన నటించలేమని చాలామంది రిజెక్ట్ చేశారని చెప్పారు. "పెళ్ళి కాని ప్రసాద్" సినిమా కోసం పెద్ద పరీక్ష రాశాం. ఇందులో నా నటనకు నేనే 100 మార్కులు వేసుకున్నా. మీనుంచీ మంచి మార్కులు వస్తాయని ఆశిస్తున్నా.

మార్చి 21న సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇప్పటికే సినిమా చూశాను. బాగా వచ్చింది. అందుకే కాస్త కంగారుగా ఉంది. మా సినిమాకు ఎలాంటి రివ్యూలు ఇచ్చినా తీసుకోవడానికి సిద్ధంగా ఉన్నా. కమెడియన్ల పక్కన నటించడానికి హీరోయిన్లు దొరకడం కష్టం. ఇందులో నాకు జోడీగా యాక్ట్ చేసినందుకు ప్రియాంకశర్మకు ధన్యవాదాలు. మా సినిమా టీజర్, ట్రైలర్ విడుదల చేసిన ప్రభాస్, వెంకటేశ్‌కు ధన్యవాదాలు" అని సప్తగిరి అన్నారు.





## వీర ధీర శూర.. విక్రమ్

విక్రమ్ హీరోగా తెరకెక్కుతున్న యాక్షన్ చిత్రం 'వీర ధీర శూర. దుషారా విజయన్, ఎస్.జె. సూర్య కీలక పాత్రలు పోషించారు. ఎస్‌యు అరుణ్‌కుమార్ దర్శకత్వం వహించిన మూవీ టీజర్ శనివారం విడుదలైంది. యాక్షన్ సీన్స్, బ్యాగ్రౌండ్ స్కోర్ ఆకట్టుకునేలా ఉన్నాయి. మార్చి 27న చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. రెండు భాగాలుగా రానున్న మూవీని ముందుగా పార్ట్-2 విడుదల చేయనున్నారు. తరువాత ప్రీక్వెల్‌గా 'పార్ట్-1'ను తీసుకొస్తున్నారు.

## శ్రద్ధాతో పోలిక.. నాకో ప్రశంస

'లాపతా లేడీస్'తో ప్రేక్షకుల మన్ననలు అందుకున్నారు యువ నటి నితాన్షీ గోయల్. ఇందులో ఆమె ఫూల్ కుమారీ పాత్ర పోషించారు. తాజాగా ఇంటర్వ్యూలో పాల్గొన్న నితాని కొంత మంది నెటిజన్లు తనని శ్రద్ధాకపూర్‌తో పోల్చి చూస్తున్నారన్నారు. అందుకు తాను ఏమాత్రం బాధ పడటం లేదన్నారు. నిజం చెప్పాలంటే అదొక ప్రశంసని తెలిపారు. "లాపతా లేడీస్" నా జీవితాన్ని ఎంతో మార్చేసింది. ఆ సినిమా విడుదలయ్యాక నేను ఎక్కడికి వెళ్లినా అందరూ నన్ను ఫూల్ అనే పిలుస్తున్నారు. అందుకు నాకెంతో సంతోషంగా అనిపిస్తుంది. సోషల్ మీడియాలోనూ నన్ను ఫాలో అయ్యేవారి సంఖ్య పెరిగింది. ఇటీవల నేను షేర్ చేసిన ఫొటోలు కొన్నింటికి పలువురు నెటిజన్ల నుంచి విభిన్నమైన రియాక్షన్స్ వచ్చాయి. ముఖ్యంగా కొన్ని ఫొటోల్లో నేను శ్రద్ధాకపూర్‌లా ఉన్నానని పలువురు అన్నారు. అది నన్ను ఏమాత్రం బాధ పెట్టలేదు. అలాంటి కామెంట్స్ చూసి నేనెంతో మురిసిపోయాను. అది నాకొక ప్రశంస, ఆమెకు నేనొక వీరాభిమానిని. ఆమె మాదిరిగా నేను కూడా కెరీర్లో రాణించాలి. ఆమె డ్యాన్స్ నాకెంతో నచ్చుతుంది. ఆమె డ్యాన్స్ చేసిన 'ఏబీసీడీ 2'లో సన్ సాథియా పాట మా ఇంట్లో ఎప్పుడూ ప్లే అవుతూనే ఉంటుంది. ఆమె వేసిన స్టెప్పులను నేను కూడా నేర్చుకుం టున్నా" అని తెలిపారు.



యూకే టాప్ 50 ఏషియన్ సెలబ్రిటీల జాబితాలో చోటు దక్కించుకోవడంపై స్పందిస్తూ.."అమితాబ్ బచ్చన్,ప్రియాంకా చోప్రావంటి ఎంతోమంది అగ్ర తారలతో పాటు ఆ జాబితాలో చోటు దక్కించుకోవడం నిజంగా అదృష్టం. నా ఆనం దాన్ని మాటల్లో వర్ణించలేను. ఇది గర్వంగా ఉంది. నాలో స్ఫూర్తి నింపింది. కెరీర్ విషయంలో జాగ్రత్తగా ఉండాలని తెలియజేసింది" అని అన్నారు. 17 ఏళ్లకే ఇండస్ట్రీలోకి వచ్చినందుకు ఏమీ ఇబ్బంది పడటం లేదన్నారు. సినిమాకు సంబంధించిన ఎన్నో విషయాలను ఇప్పటినుంచే తెలుసుకునే వెసులుబాటు కలిగిందన్నారు. భవిష్యత్తులో మరెన్నో విభిన్నమైన చిత్రాల్లో యాక్ట్ చేయాలని ఉందని చెప్పారు.

## అనగనగా.. ఆస్ట్రేలియాలో

సహన ఆర్ట్స్ క్రియేషన్స్ బ్యానర్‌పై బిటిఆర్ శ్రీనివాస్ నిర్మాణ సారథ్యంలో తారక రామ దర్శకత్వంలో తెరకెక్కిన తాజా చిత్రం అనగనగా ఆస్ట్రేలియాలో. తాజాగా ట్రయిలర్ విడుదల చేశారు. వినుత్నంగా నిర్వహించిన కార్యక్రమంలో రచయిత, దర్శకుడు తారక రామ సినిమా గురించి ఆసక్తికరమైన విషయాలు పంచుకున్నారు. 'షూటింగ్ మొత్తం ఆస్ట్రేలియాలోనే చేశాం. అయితే నటీనటులు, సాంకేతిక నిపుణులు మాత్రం తెలుగు వారే. తెలుగు వాడినైన నేను ఆస్ట్రేలియాలో ఐటీ జాబ్ చేసుకుంటూ.. అక్కడే సెటిలయ్యాను అన్నారు. చిన్నతనం నుంచి సినిమాలపై ఇష్టంతో జాబ్ చేసుకుంటూనే ఫిల్మ్ కోర్స్‌లో మాస్టర్స్ చేశానన్నారు. సినిమాపై ఉన్న ఇష్టమే తనను సినిమా తీసేలా చేసిందని చెప్పారు. ఆస్ట్రేలియాలోని మెల్‌బోర్న్ వాతావరణం వింతగా ఉంటుందని, అలాంటి పరిస్థితుల్లో సినిమా చేయడం కష్టమైనప్పటికీ చిత్రాన్ని అక్కడే పూర్తి చేయడం సంతోషంగా ఉందన్నారు. ప్రస్తుతం తెలుగులోనే మార్చి 21న సినిమాను ప్రేక్షకుల ముందుకు తెస్తున్నట్టు చెప్పారు.






## శ్రీలీల కామెడీ టైమింగ్ చూస్తారు

నితిన్, శ్రీలీల జంటగా నటించిన చిత్రం -రాబిన్‌హుడ్. వెంకీ కుడుముల దర్శకుడు. సినిమా మార్చి 28న విడుదలవుతుంది. తాజాగా చిత్రబృందం రాజమహేంద్రవరంలో సందడి చేసింది. పలు కాలేజీలను సందర్శించి.. సినిమా గురించి విద్యార్థులతో మాట్లాడింది. అనంతరం స్థానిక మీడియాతో సినిమా విశేషాలు పంచుకుంది. సినిమా తప్పకుండా విజయం సాధిస్తుందని నమ్ముతున్నట్లు తెలిపింది. ఈ కంటెంట్ ప్రేక్షకులకు నచ్చుతుందని ఆశాభావం వ్యక్తం చేసింది.

రాబిన్‌హుడ్ సినిమా విషయంలో నమ్మకంతో ఉన్నాం. వెంకీ కుడుములతో నేను గతంలో 'భీష్మ' వర్క్ చేశాను. ఆ సినిమాను మించి రాబిన్‌హుడ్‌ను తెరకెక్కించాడు. ట్విస్టులు, సర్‌ప్రైజ్‌లు, పాటలు వినోదాత్మకంగా సిద్ధమైంది. శ్రీలీలకు మంచి పేరు వస్తుంది. మా జోడీని ప్రేక్షకులు ఆదరిస్తారు. సాధారణం గా శ్రీలీల అంటే ఎక్కువగా డ్యాన్స్ అంటుంటాం. కానీ, ఈ సినిమాలో ఆమె యాక్టింగ్, కామెడీ టైమింగ్‌ను చూస్తాం" అన్నారు నితిన్. జ్వరంతో ఇబ్బంది పడుతున్నా.. శ్రీలీల కార్యక్రమానికి హాజరయ్యారు. ఇప్పటివరకూ తాను పోషిం చిన పాత్రల్లో ఇది తనకెంతో నచ్చిన పాత్ర అంటూ.. ప్రతి సీన్‌ను ఎంజాయ్ చేస్తూ యాక్ట్ చేశానని శ్రీలీల చెప్పారు. మైత్రి మూవీస్ పతాకంపై సినిమా నిర్మితమైంది. ప్రముఖ క్రికెటర్ డేవిడ్ వార్నర్ ఇందులో అతిథి పాత్ర పోషించారు.